నమస్తే తెలంగాణ

ఖమ్మం

వాతావరణం
గరిష్ఠం 31^{0}
కనిష్ఠం 11^{0}

శుక్రవారం 5, జనవరి 2018 ntnews.com ntkhammam.com పేజీలు : 20

సారూ.. ఇదేం తీరు..!

నగరపాలకంలో విస్తుగొలుపుతున్న 'బాస్' వైఖరి..

సొంత శాఖ వారిపైనే విజిలెన్స్‌తో నిఘా..?

- సెల్‌ఫోన్ ట్యాపింగ్ అంటూ బెదిరింపులు
- ఎవ్వరితో మాట్లాడవద్దని హుకుం జారీచేసిన అధికారి
- దస్త్రాల తిరస్కరణకు కారణాలు చెప్పేవారే కరువయ్యారు
- దినదినగండంగా విధులు నిర్వర్తిస్తున్న కేఎంసీ యంత్రాంగం
- ప్రభుత్వానికి ఫిర్యాదు చేసేందుకు రెడీ అవుతున్న కార్పొరేటర్లు

17లో..

కూసుమంచి మండల పరిధిలో అనుమతులు లేకుండా వెలసిన వెంచర్లు..

5లో..



అంతా మా ఇష్టం..

ప్లాట్లుగా మారుతున్న వ్యవసాయ భూములు
అనుమతులు లేకుండా 'రియల్' వ్యాపారాలు
లేఔట్ లేకుండానే వెంచర్లు..
అమాయకులకు అంటగడుతూ మోసం
పట్టించుకుని అధికారులు..

అనుమతుల్లేవు.. లేఔట్లు లేవు.. ప్రభుత్వ నిబంధనలూ పాటించరు.. వెరసి 'రియల్' మాయగాళ్లు 'అంతా మా ఇష్టం..' అన్న చందాన రెచ్చిపోతున్నారు.. తక్కువ ధరకే పచ్చని పొలాలను కొని ప్లాట్లుగా మారుస్తున్నారు.. వెంచర్లు వేసి జనాలను మోసం చేస్తున్నారు. కూసుమంచి మండలం జీళ్లచెరువు రెవెన్యూ పరిధిలో ఓ రియల్ వ్యాపారి సుమారు 10 ఎకరాల వ్యవసాయ భూమిని చదును చేసి సరైన అనుమతులు లేకున్నా అందులో వెంచర్లు వేశాడు. అధిక ధరలకు ప్లాట్లు అమ్ముతూ అమాయకులను మోసం చేస్తున్నాడు.. అయినా ఏ ఒక్క అధికారి కూడా స్పందించట్లేదనే ఆరోపణలు వస్తున్నాయి..

–కూసుమంచి, నమస్తే తెలంగాణ

బడి బలోపేతానికి..

ప్రగతిపథంలో విద్యాశాఖ

- 'మార్క్' పాలన సాగిస్తున్న నూతన డీఈవో
- 'ఆఫీస్'లోనూ పూర్తిస్థాయి మార్పులకు శ్రీకారం
- నిత్యం పాఠశాలల తనిఖీలతో ముందుకు
- స్కూళ్లకు వెళ్లని టీచర్లకు హితబోధ
- 'ప్రైవేటు' ఫీజు దోపిడీపైనా కన్నెర్ర

ఓ వైపు 'ఆఫీస్' ప్రక్షాళనపై దృష్టి.. మరో వైపు 'బడి' బలోపేతానికి కృషి.. వెరసి విద్యాశాఖ ప్రగతిపథంలో సాగుతోంది.. పాఠశాలలకు గైర్హాజరవుతున్న ఉపాధ్యాయులకు హితబోధ చేస్తూ.. విధుల్లో చేరిన కొద్ది రోజుల్లోనే ఎన్నో పాఠశాలలను తనిఖీ చేశారు డీఈఓ వాసంతి.. అంతేకాదు విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంచి, మంచి ఫలితాలు సాధించడానికి కంకణం కట్టుకున్నారు.. ప్రైవేటు పాఠశాలల 'ఫీజు' దోపిడీపైనా కన్నెర్ర చేస్తున్నారు.. మొత్తంగా పరిపాలనపై పట్టు సాధిస్తూ జిల్లా విద్యాశాఖ బలోపేతానికి కృషి చేస్తున్నారు.

-ఖమ్మం ఎడ్యుకేషన్

5లో..



సైన్స్ ప్రయోగాలు చేస్తున్న తీరును పరిశీలిస్తున్న డీఈఓ వాసంతి(ఫైల్)

నేరం చేయాలంటే భయం కలిగేలా...



సీసీ కెమెరాల కంట్రోల్ రూంను స్విచ్ ఆన్‌చేసి ప్రారంభిస్తున్న సీపీ..

- ఆ దిశగా పోలీస్ వ్యవస్థను టెక్నాలజీతో ఆధునీకరిస్తాం..
- ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌కు హైదరాబాద్ తరహా సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకురానున్నాం..
- ఒక్క సీసీ కెమెరా వంద పోలీసులతో సమానం
- పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్
- ఖమ్మం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సీసీ కెమెరాల కంట్రోల్ రూం ఏర్పాటు

17లో..

ఏసీబీ వలలో..



రూ. 2వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఖమ్మం సర్కిల్–2 అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఏసుపాదం

17

ఎక్సైజ్ పోలీసులకు ప్రశంసాపత్రాలు...

ఖమ్మం క్రైం/ వైరా, నమస్తే తెలంగాణ/ సత్తుపల్లి, నమస్తే తెలంగాణ/ కొణిజర్ల, జనవరి 4 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గుడుంబా రహిత తెలంగాణ డ్రైవ్‌లో అత్యంత ప్రతిభ కనబర్చిన ఎక్సైజ్ పోలీసులకు ప్రొహిబీషన్ అండ్ ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్‌సబర్వాల్ గురువారం హైదరాబాద్‌లో అభినందించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ విభాగంలో వివిధహోదాల్లో విధులు నిర్వహిస్తూ ఉమ్మడి ఖమ్మంజిల్లాను గుడుంబా రహిత జిల్లాగా మార్చడంలో విశేషసేవలు అందించిన ఏడుగురు ఎక్సైజ్ పోలీసులకు ఆయన ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రశంసాపత్రాలు అందుకున్న వారిలో ఏ మోహన్‌బాబు ఎక్సైజ్ సీఐ, వైరా(ప్రస్తుతం ఎస్‌టీఎఫ్ హైద్రాబాద్), కే రాజు(ఎక్సైజ్ సీఐ, ఖమ్మం-1), కే విజయ్‌కుమార్ ఎక్సైజ్ సీఐ ఖమ్మం(ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్ కరీంనగర్), ఆర్ రాజిరెడ్డి(ఎక్సైజ్ ఎస్సై, వైరా), ఎస్‌కే ముబాషిర్ అహ్మద్(ఎక్సైజ్ ఎస్సై, కొత్తగూడెం), వై సుమంత్ కన్న (డీటీఎఫ్ కానిస్టేబుల్, కొత్తగూడెం), టీ నిర్మల (కానిస్టేబుల్, ఖమ్మం-1)లున్నారు. గుడుంబాను అరికట్టడంలో భాగంగా వీరు నల్లబెల్లం, పటిక స్థావరాలపై దాడులు జరిపి బాధ్యులపై బైండోవర్, పీడీ యాక్టు కేసులు నమోదు చేసి గుడుంబా నిర్మూలనకు కృషిచేశారు. ప్రశంసాపత్రం అందుకున్న వారిని ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజనరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సోమిరెడ్డిలు అభినందనలు తెలిపారు.



ప్రశంసాపత్రాలు అందుకున్న వారిని అభినందిస్తున్న ఎక్సైజ్ డైరెక్టర్ అకున్‌సబర్వాల్

పంగిడి అభివృద్ధికి ఆటంకంగా మారిన సర్పంచ్..?

సర్పంచ్ తీరుపై మండిపడుతున్న గ్రామస్తులు

రఘునాథపాలెం, జనవరి 4 : తమ గ్రామంలో జరిగే అభివృద్ధిని గ్రామంలో నివసించే పౌరులు ఎవరైనా సరే మెచ్చుకుంటారు. భవిష్యత్తులోనూ మరింత అభివృద్ధి జరగాలని కోరుకుంటారు. కానీ షాడో సర్పంచ్‌గా వ్యవహరిస్తున్న ఓ వ్యక్తి గ్రామంలో జరిగే పనులకు ఆటంకంగా నిలుస్తున్నాడు. ఇతని తీరు చూసి గ్రామస్తులు సైతం హవ్వా.. అని ముక్కున వేలేసుకుంటున్నారు. గ్రామాభివృద్ధికి వచ్చిన అభివృద్ధి పనులను జరుగకుండా కాలయాపన చేస్తూ నిధులు మురిగిపోయేలా చేస్తున్నాడు. అదేంటీ అని గ్రామస్తులు ప్రశ్నిస్తే.. తప్పును అధికారులపై నెట్టేసి నాకేం సంబంధం లేదని తప్పుకుంటున్నాడు. పూర్తి వివరాల్లోకెళ్తే... పంగిడి గ్రామ పంచాయతీకి సర్పంచ్‌గా వ్యవహరిస్తున్న వ్యక్తి అభివృద్ధిలో ప్రతిదానికీ అడ్డుపుల్లేస్తున్నాడు. పంగిడి పంచాయతీ నూతన భవనానికి గతేడాది రాష్ట్రప్రభుత్వం రూ.13లక్షలను మంజూరు చేసింది. దీంతో ఆగస్టులో ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ భవన నిర్మాణానికి శంకుస్థాపన పనులను ప్రారంభించారు. ఆ కార్యం జరిగి నేటికి 16నెలల గడుస్తున్నా.. పనులు పునాదులకే పరిమితమై ఆగిపోయాయి. దీనిపై కారణాలను గ్రామస్తులను అడిగితే షాడో సర్పంచ్ కుటిల వ్యవహారమే కారణమని చెప్పుకొచ్చారు. తాజా రూ.3.54 కోట్ల పనులతో జరిగే బీటీ రోడ్డు పనుల్లోనూ ఇతని కుటిల బుద్ధిని కనబరిచాడు. పనులను చేపట్టిన కాంట్రాక్టర్ తన జేసీబీలను పనుల నిర్వహణకు వినియోగించలేదనే సాకుతో ఒకరిద్దరిని వెంటబెట్టుకొని బుధవారం జరుగుతున్న పనులను అడ్డగించాడు. ఇదేంటిని ప్రశ్నిస్తే నాణ్యత లేదంటూ వారించాడు. సర్పంచ్ తీరుపై మండల జెడ్పీటీసీ అజ్మీరా వీరూనాయక్, గ్రామ ఎంపీటీసీ నూనావత్ చోక్లీ, పలువురు గ్రామస్తులు మండిపడుతున్నారు. పనుల నాణ్యత విషయమై ఐటీడీఏ డీఈ శ్రీనివాసరాజుని వివరణ కోరగా బుధవారం పనులు అడ్డుకోవడంతో పనుల నాణ్యతను పరిశీలించడం జరిగిందన్నారు. నాణ్యత ప్రకారమే పనులు జరుగుతున్నట్లు చెప్పారు.



రోడ్డు పనులను ఆపవద్దంటున్న గ్రామస్తులు



రూ.3.54కోట్లతో జరుగుతున్న రోడ్డు పనులు

విద్యుదాఘాతంతో యువకుని మృతి

ఖమ్మం రూరల్, జనవరి 4 :విద్యుదాఘాతంతో యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రూరల్ మండలం ముత్తగూడెం గ్రామానికి చెందిన గూడిపాటి సాత్విక్ బుధవారం రాత్రి గ్రామంలో గల ఓ కార్యక్రమానికి విద్యుత్ కనెక్షన్ ఇస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురైయ్యాడు. వెంటనే క్షతగ్రాతున్ని స్థానికులు హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇమాంనగర్‌లో మరో యువకుడు...

ఏన్కూరు : విద్యుదాఘాతంతో యువకుడు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని ఇమాంనగర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ఇమాంనగర్ గ్రామానికి చెందిన ఎల్.సంతోష్(24) తమ సొంత పొలంలో బోరు బావి వద్ద మోటార్ మెకానిక్‌తో పాటు మరో ఇద్దరు కలిసి మోటార్ బిగించేందుకు గాను పైపులను దించుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌వైర్లకు పైపులు తగిలాయి. దీంతో సంతోష్ విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. అపస్మారక స్థితిలో ఉన్న సంతోష్‌ను ఖమ్మం తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతిచెందాడు. చేతికందిన కొడుకు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందడంతో తల్లిదండ్రుల రోధనలు మిన్నంటాయి. ఐటీఐ వరకు చదివి తండ్రికి పొలం పనుల్లో చేదోడు వాదోడుగా ఉంటూ అందరితో కలిసిమెలిసి ఉండే సంతోష్ మృతితో ఇమాంనగర్‌లో విషాదఛాయలు అలముకున్నాయి. గత నాలుగునెలల క్రితం భద్రాచలం వెళ్తూ రోడ్డుప్రమాదంలో జూలూరుపాడు సమీపంలో సంతోష్ నానమ్మ, చిన్నమ్మలు మృతిచెందడం, విద్యుత్‌షాక్‌కు గురై సంతోష్ మృతిచెందడంతో వారి రోధనలు మిన్నంటాయి. ఒకే కుటుంబంలో నాలుగునెలల్లోనే ముగ్గురు మృతి చెందడం గ్రామస్తులను సైతం కలిచివేసింది. ఏన్కూరు ఎస్సై తోట నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కామేపల్లి రూరల్, జనవరి 4 : లారీ అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన గోవింద్రాల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై గుండా రంజిత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గోవింద్రాల గ్రామానికి చెందిన హట్కర్ ప్రేమ్‌కుమార్(21) ఉదయం పంట చేను వద్దకు వెళ్లి పనులు ముగించుకొని తన ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తుండగా లారీ అతివేగంగా వెనుక నుండి వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రేమ్‌కుమార్‌కు తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. తండ్రి శంకర్ ఫిర్యాదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గాయపడిన తులసమ్మ మృతి

సత్తుపల్లి రూరల్, జనవరి4 : మండలపరిధిలోని కిష్టారం గ్రామంలో ప్రమాదవశాత్తూ మంటలంటుకుని గాయపడిన దురిశేటి తులసమ్మ(70) ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. టీ పెట్టుకునేందుకు కట్టెల పొయ్యి వెలిగిస్తుండగా కిరోసిన్ పోయడంతో మంట ఎగిసిపడి తీవ్రంగా గాయపడిన తులసమ్మ ఖమ్మం ప్రభుత్వ ప్రధానఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. ఆమె మరణవార్త తెలిసిన గ్రామపెద్దలు ఉడతనేని అప్పారావు, మామిళ్ళపల్లి వెంకటేశ్వరరావు, రావి నాగేశ్వరరావు, మామిళ్లపల్లి హరిబాబు, సర్పంచ్ కడారి మదీనా తదితరులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మేడేపల్లి వెటర్నరీ ఉద్యోగి మృతి

ముదిగొండ,జనవరి4 : మండల పరిదిలోని మేడేపల్లి గ్రామంలో వెటర్నరీ ఉద్యోగిగా పనిచేస్తున్న గొడుగు చంద్రశేఖర్ (47) గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. నేలకొండపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ మాదాపురం, మేడేపల్లి గ్రామాల్లో వెటర్నరీ జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసారు. ఆయన మృతిపట్ల మండల పశువైద్యాధికారి అనంతు హరీష్ సిబ్బంది సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబీకులను ఓదార్చారు.



చంద్రశేఖర్ (ఫైల్)

సారా తయారీ చేసిన మహిళకు రూ.20 వేల జరిమానా

కారేపల్లి, జనవరి 4 : సారా తయారీచేసిన మహిళకు రూ. 20వేల జరిమానా విధించినట్లు ఎక్సైజ్ ఎస్సై బాబు తెలిపారు. మండల కేంద్రంలోని సినిమాహాల్ సెంటర్లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని సూర్యతండాకు చెందిన గుగులోత్ గీతా సారా తయారుచేస్తుండగా సమాచారం తెలుసుకున్న ఎక్సైజ్ పోలీసులు అక్కడకు చేరుకొని అదుపులోకి తీసుకోవటం జరిగిందన్నారు. ఆమెపై గతంలో కూడా కాపుసారా కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. తనలో మార్పు రాకపోవటంతో కేసు నమోదుతో పాటు రూ.20వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

అత్యవసర సమయంలో 100కు డయల్ చేయండి

ఖమ్మం క్రైం, జనవరి 4 : అత్యవసర సమయాల్లో జిల్లాలోని ఏప్రాంతం నుంచైనా డయల్ 100కు సమాచారం అందించి పోలీస్ సేవలను వినియోగించుకోవాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ కోరారు. 2017 డిసెంబర్ నెలలో డయల్ 100కు 1553 కాల్స్ వచ్చాయని వీటిలో 99 కేసులు నమోదు చేశామన్నారు. వీటిలో హత్యాయత్నం -2, దొంగతనాలు-2, సాధారణ ఘాతాలు-7, యాక్సిడెంట్లు -71, అనుమానాస్పద మరణాలు-12, ఇతర నేరాలు-5 నమోదు అయ్యాయన్నారు.

'సీతారామ' కోసం

అటవీప్రాంతంలో అధికారుల పర్యటన



కాలువ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర అధికారుల బృందం

చంద్రుగొండ, జనవరి 4 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీతారామ సాగునీటి ప్రాజెక్టు కాలువ నిర్మించే ప్రాంతాలను రాష్ట్ర నీటిపారుదల, అటవీశాఖ అధికారుల బృందం పరిశీలించింది. అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల్లోని అటవీప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించింది. చంద్రుగొండ మండలంలోని పోకలగూడెం అటవీప్రాంతంలో పర్యటించి మ్యాప్ ఆధారంగా క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించారు. ఎంతమేరకు ఫారెస్టు భూముల్లో కాలువ నిర్మాణం జరుగుతుందనే విషయాన్ని అంచనా వేశారు. అనంతరం అన్నపురెడ్డిపల్లిలోని అబ్బుగూడెం, అన్నపురెడ్డిపల్లి బీట్‌లను పరిశీలించారు. ఈ వివరాల్ని ప్రభుత్వానికి పంపనున్నట్లు అధికారుల బృందం బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ వి.సుధాకర్, ఈఈ కె.సురేష్‌కుమార్, డీఈఈ జె.రాంప్రసాద్, ఏఈఈలు, ఫారెస్టు అదనపు పీసీసీఎఫ్ శోభారాణి, సీసీఎఫ్ రాజారావు, డీఎఫ్ఓ రాంబాబు, ఎఫ్‌డీఓ ముఖందర్‌రెడ్డి, రేంజర్ రాముడు, సిబ్బంది పాల్గొన్నారు.


అత్తను హతమార్చిన కోడలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో సంచలనం

పాల్వంచ, జనవరి 4 : పాల్వంచ పట్టణం నడిబొడ్డున వెంకటేశ్వర హిల్స్ కాలనీలో నివసించే కేటీపీఎస్ ఉద్యోగి బూర్గుల దుర్గమ్మ(55)ను కోడలు భాగ్యరాణి హత్యచేసింది. అత్తమీద కోపంతో అతిదారుణంగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో బుధవారం రాత్రి హత్య చేసినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... మృతురాలు దుర్గమ్మ కేటీపీఎస్‌లోని టెలిఫోన్ విభాగంలో పనిచేస్తుంది. ఆమెకు రాజేష్, సురేష్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. వెంకటేశ్వర హిల్స్ కాలనీలో సొంత ఇల్లు నిర్మించుకొని ఉంటున్నారు. ఆమెతో పాటు పెద్ద కొడుకు రాజేష్, అతని భార్య కలిసిఉండే వారు. కొంత కాలం క్రితం వీరికి గొడవ జరగడంతో కొడుకూకోడలు ఇందిరాకాలనీకి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో తిరిగి తన వద్దకు వచ్చి ఉండాలని ఏడాది క్రితం వెంకటేశ్వర హిల్స్ కాలనీలోని తన సొంతింటికి దుర్గమ్మ తీసుకొని వచ్చింది. రాజేష్ కేటీపీఎస్ ఆస్పత్రిలో ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. రాజేష్ డ్యూటీకి వెళ్లిన నేపథ్యంలో వివాహేతర సంబంధం ఉందని కోడలిని దుర్గమ్మ మందలించడంతో వారిద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ విషయంపై వారిద్దరి మధ్య గొడవలు జరుగుతుండేవి. బుధవారం రాత్రి రాజేష్ డ్యూటీ నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లిపోయాడు. అత్తాకోడళ్ల మధ్య గొడవ జరిగింది. అత్త దుర్గమ్మ నిద్రిస్తున్న సమయంలో ఆమె తలపై దిండు పెట్టి హత్య చేసింది. గురువారం తెల్లవారుజామున తన అత్త చనిపోయిందని బంధువులకు ఫోన్‌ద్వారా తెలిపింది. అక్కడికి వచ్చిన బంధువులు అనుమానం వచ్చి కోడలిని ప్రశ్నించడంతో తానే చంపినట్లు ఒప్పుకుంది. దీంతో బంధువులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. నిందితురాలే హత్య చేసిందా, లేక వేరే ఎవరి ప్రమేయం ఏమైనా ఉందా అనే విషయాలు తెలియాల్సి ఉంది. పట్టణ సీఐ రాఘవేందర్‌రావు నిందితురాలిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు.



దుర్గమ్మ (ఫైల్)



నిందితురాలిని స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

ముగ్గులు తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబాలు..



ముగ్గుల పోటీలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

రఘునాథపాలెం, జనవరి4 : ముగ్గులు తెలంగాణ సంస్కృతికి ప్రతిబింభాలని, నిత్యం ఇంటి ముంగిట ముగ్గులేసి అనాదిగా వస్తున్న మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ మహిళలకు సూచించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గురువారం ఖమ్మం నగరం 7, 10, 11డివిజన్లలో ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా జరిగాయి.

దీనికి ముఖ్య అతిథులుగా ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, ఆయన సతీమణి పువ్వాడ వసంతలక్ష్మిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి డివిజన్లలోనూ నిర్వహించే ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేయడాన్ని చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. ముగ్గులు వేసే అనవాయితీ ప్రాచీన కాలం నుంచి మన తరాలు మనకిచ్చిన గొప్ప బహుమానంగా భావించాలని ఎమ్మెల్యే సతీమణి వసంతలక్ష్మి అన్నారు. ఈ నెల 12న జరిగే మెగా ముగ్గుల పోటీల్లో తమ సత్తా చాటి విలువైన బహుమతులను సొంతం చేసుకోవాలన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్తపల్లి నీరజ, కమర్తపు మురళి, ప్రశాంతలక్ష్మి, పోట్ల శశికళ, చావా నారాయణరావ్, మందడపు మనోహర్, నాగేశ్వరరావు, టీఆర్‌ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కొల్లు పద్మ, కీసర పద్మజారెడ్డి, కొంగర జ్యోతిర్మయి, వల్లభనేని రామారావు, జశ్వంత్, శీలంశెట్టి వీరభద్రం, వనమా లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

యేసు ప్రభువు కృప అందరిపై ఉండాలి..: ఎమ్మెల్యే అజయ్

ముగిసిన దహించు అగ్ని స్వస్థత వాగ్దాన మహాసభలు



ముగింపు సభల సందర్భంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్

ఖమ్మం కల్చరల్ : యేసు ప్రభువు కృప అందరిపై ఉండాలని, ప్రభువు చాటిన సందేశాలు లోకానికి మార్గదర్శకమని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గెత్సేమనే మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నగరంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో ఈనెల 2 నుంచి నిర్వహిస్తున్న దహించు అగ్ని స్వస్థత వాగ్దాన మహాసభలు గురువారం ముగిశాయి. ఈ ముగింపు సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ఆధాత్మికత, భక్తి భావంతో విశ్వాసులు చేస్తున్న ప్రార్థనలు లోకహితమవుతాయన్నారు. దేవదేవుడి కృపతో ప్రతీ ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. దహించు అగ్ని వ్యవస్థాపకుడు డాక్టర్ థామస్ యేసు ప్రభువు చాటిన ప్రేమ, కరుణ, త్యాగం విలువలను విశ్వాసులకు ప్రభోదించారు. ఈ సందర్భంగా స్వస్థత కూడికలు నిర్వహించారు. బ్రదర్ రాజేష్ రచించిన 'యవ్వనుడా నీ ప్రేమ ఎవరికీ..' పుస్తకాన్ని డాక్టర్ థామస్, డాక్టర్ షీబా థామస్‌లు ఆవిష్కరించారు. సభలో గిన్నిస్ బుక్ రికార్డ్ హోల్డర్ జయశీలన్, గెత్సేమనే మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు డీ యిర్మియా, ఏసుమణి, విజ్ఞాన్, సమూయేలు, ఝాన్సీ, రవికుమార్, పౌలు, ఆశీర్వాదం, శ్రీధర్, సురేష్, డిప్యూటి మేయర్ బత్తుల మురళి, కార్పొరేటర్లు పగడాల నాగరాజు, కమర్తపు మురళి తదితరులు పాల్గొన్నారు. ఖమ్మంతో పాటు సరిహద్దు జిల్లాల నుంచి వందలాది మంది విశ్వాసులు ఈ సభలలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఖమ్మంలో ఇండోర్ బాస్కెట్‌బాల్ స్టేడియం నిర్మిస్తాం..

బాస్కెట్‌బాల్ రాష్ట్ర టోర్నీ ముగింపు సభలో ఎమ్మెల్యే అజయ్

ఖమ్మం స్పోర్ట్స్ : ఖమ్మంలో బాస్కెట్‌బాల్ క్రీడ కోసం ప్రత్యేకంగా బాస్కెట్‌బాల్ ఇండోర్ స్టేడియం నిర్మించ తలపెట్టినట్లు ఖమ్మం శాసన సభ్యుడు పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. గత మూడు రోజులపాటు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్‌లో జరిగిన సీనియర్ పురుషుల, మహిళల బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ మాట్లాడుతూ.. క్రీడాకారుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వసతులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు దానిలో భాగంగానే ఖమ్మంలో బాస్కెట్‌బాల్ కోసం ప్రత్యేకంగా ఇండోర్ స్టేడియం నిర్మించ తలపెట్టినట్లు చెప్పారు. టోర్నీలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఖమ్మం నగరపాలక సంస్థ ఛైర్మన్ డాక్టర్ పాపాలాల్, కార్పొరేటర్‌లు కమర్తపు మురళి, పగడాల నాగరాజు, నాగండ్ల దీపక్ చౌదరి, ప్రముఖ వైద్య నిపుణులు సతీష్‌బాబు పాల్గొన్నారు. గురువారం జరిగిన ఫైనల్ పోటీల్లో పురుషుల ఫైనల్స్‌లో హైద్రాబాద్ 84-63 ఆధిక్యంతో రంగారెడ్డిపై గెలుపొంది ఛాంపియన్‌గా నిలిచారు. రంగారెడ్డి జట్టు ద్వితీయస్థానం దక్కించుకున్నారు. మహిళల ఫైనల్స్‌లో హైద్రాబాద్ 55-21 ఆధిక్యంతో మెదక్‌పై గెలుపొంది ఛాంపియన్‌గా నిలిచారు. మెదక్ జట్టు ద్వితీయస్థానం దక్కించుకున్నారు. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమణయాదవ్ పర్యవేక్షణలో జరిగిన టోర్నీలో నైపుణ్యం ప్రదర్శించిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక చేయనున్నారు.



మహిళల ఛాంపియన్ హైద్రాబాద్ జట్టుకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్



పురుషుల ద్వితీయస్థానంలో నిలిచిన రంగారెడ్డి జట్టు

ఎమ్మెల్యే పువ్వాడ నేటి పర్యటన..



ఖమ్మం, నమస్తే తెలంగాణ: ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ నేడు పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఆయన వ్యక్తిగత సహాయకుడు రవికిరణ్ తెలిపారు. ఎమ్మెల్యే శుక్రవారం ఉదయం తొమ్మిదిగంటలనుంచి రఘునాథపాలెం మండలంలోని రేగులచెలక, కోయచెలక, కోటపాడు, చిమ్మపూడి, పాపటపల్లి, బూడిదంపాడు, మంచుకొండ, శివాయిగూడెం గ్రామపంచాయతీల్లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నారు. సాయంగ్రం 5.30గంటల నుంచి 12, 14, 15, 16 డివిజన్లలో ముగ్గులపోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు ప్రదానం చేస్తారు.

అపార్ట్‌మెంట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి..

ఖమ్మం క్రైం, జనవరి4 : టూటౌన్ పరిధిలో గల అన్ని అపార్ట్‌మెంట్లలో విధిగా సీసీ కెమెరాలు, సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయాలని టూటౌన్ సీఐ రాజిరెడ్డి అపార్ట్‌మెంట్ల నిర్వాహకులకు సూచించారు. గురువారం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో అపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్లు, సెక్రటరీలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. అపరచిత వ్యక్తులు అపార్ట్‌మెంట్ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో టూటౌన్ ఎస్సైలు రామారావు, కృష్ణ, సిబ్బంది, అపార్ట్‌మెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

టీఎస్ ఐడీసీ కార్యాలయంలో 'నూతన' వేడుకలు..



కేక్‌కట్ చేస్తున్న ఐడీసీ చైర్మన్ బేగ్

ఖమ్మం సిటీ, జనవరి4 : హైదరాబాద్‌లోని టీఎస్ ఐడీసీ కార్యాలయంలో ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, జేఎండీ నర్సింహారెడ్డితో కలిసి ఐడీసీ ఛైర్మన్ ఎస్‌బీ బేగ్ నూతన సంవత్సరం సందర్భంగా గురువారం కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలు, సుఖసంతోషాల మధ్య జీవించాలన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాలను విరివిగా చేపడతామన్నారు.

సీపీ ని కలిసిన మినిస్ట్రీరియల్ స్టాఫ్ నూతన కార్యవర్గం

ఖమ్మం క్రైం, జనవరి 4 : పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న మినిస్ట్రీరియల్ స్టాఫ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు గురువారం సీపీ తఫ్సీర్ ఇక్బాల్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 2వ తేదీన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరిగిన మినిస్ట్రీరియల్ స్టాఫ్ ఎన్నిక ఏకగ్రీవమైంది. అసోసియేషన్ అధ్యక్షునిగా సీనియర్ అసిస్టెంట్ ఎండీ ఉమర్, ఉపాధ్యక్షులుగా టైపిస్టు కరీమ్, జనరల్ సెక్రటరీగా సీనియర్ అసిస్టెంట్ అద్దంకి రమాదేవి, ట్రెజరర్‌గా జూనియర్ అసిస్టెంట్‌గా నర్సమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జూనియర్ అసిస్టెంట్ సుజాతలతో పాటు ఈసీ మెంబర్లుగా జూనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న కాంతి, రాజ్యలక్ష్మి, రజిత, కిరణ్‌కుమార్, జమీరలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

'తనిష్క్' సేవలు ప్రశంసనీయం..

ఖమ్మం కల్చరల్, జనవరి4 : ప్రముఖ బంగారు ఆభరణాల సంస్థ టాటా గ్రూపు తనిష్క్ వినియోగదారులకు నమ్మకమైన విశేషమైన సేవలందిస్తుందని సీఐ అంజలి అన్నారు. గురువారం నగరంలోని తనిష్క్ షోరూమ్‌లో నిర్వాహకులు వజ్రాభరణాలపై తగ్గింపు రాయితీలను విడుదల చేశారు. రిటైల్ మేనేజర్ మేఘన రాయితీల వివరాలను ప్రకటించారు. వజ్రాభరణాల విలువపై 25 శాతం తగ్గింపు, రంగురాళ్ల ఆభరణాల మజూరిపై 20 శాతం వరకు తగ్గింపు ఉంటుందని తెలిపారు. ఈ అవకాశం ఈనెల 18 వరకు ఉంటుందని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు నారాయణ, మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

శాశ్వత ఆటో అడ్డాలను చూపండి : టీఆర్‌ఎస్‌కేవీ

మయూరిసెంటర్ : ఖమ్మం నగరంలో శాశ్వత ఆటో అడ్డాలను చూపాలని కోరుతూ గురువారం నగరంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ సదానిరంజన్‌కు తెలంగాణ రాష్ట్రసమితి ఆటో కార్మిక విభాగంజిల్లా అధ్యక్షుడు పాల్వంచ కృష్ణ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పాల్వంచకృష్ణ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ఆటో అడ్డాలు లేక ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన వినతిలో కోరారు. నరగంలోని ప్రధాన కూడళ్లలో అడ్డాలను ఏర్పాటుచేసి ఆటో కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, రాము, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో మేయర్ పాపాలాల్ సుడిగాలి పర్యటన



లబ్ధిదారుల ఎంపిక డ్రాలో పాల్గొన్న మేయర్ పాపాలాల్

మామిళ్లగూడెం, జనవరి 4 : కార్పొరేషన్ పరిధిలోని పలు పార్కుల సందర్శన, ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల డ్రాలలో పాల్గొనేందుకు గాను నగర కార్పొరేషన్ మేయర్ డాక్టర్ జీ పాపాలాల్ గురువారం సుడిగాలి పర్యటన చేశారు. కార్పొరేషన్ కమిషనర్ సందీప్ కుమార్ ఝూ, శిక్షణ కలెక్టర్ హన్మంతు కొడింబాతో కలిసి తొలుత 14వ డివిజన్ పరిధిలోని పోలీస్ కల్యాణమండపం వద్ద ఉన్న మున్సిపల్ పార్కు, గాంధీపార్కులను సందర్శించారు. అదే విధంగా పాకబండ పార్కును సైతం సందర్శించి అక్కడ సందర్శకులకు ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పార్కులలో సిమెంట్ బల్లాలు, లైటింగ్ తదితర అవసరాలను గుర్తించిన మేయర్ తక్షణం ఏర్పాటు చేయాలని ఏఈ రంగారావును ఆదేశించారు. ఎప్పటికప్పుడు పార్కులను పర్యవేక్షించి సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆయన సూచించారు. అనంతరం నగరంలోని 11 నుంచి 25వ డివిజన్‌లలో జరిగిన ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల డ్రాలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బత్తుల మురళీప్రసాద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శర్మ, కార్పొరేటర్లు చావా నారాయణరావు, పోట్ల శశికళ, పునుకుండ్ల నీరజతో పాటు కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు న్యాయవాద సొసైటీ ఎన్నికలు

హోరాహోరీగా అభ్యర్థుల ప్రచారం
నేడు తేలనున్న 23మంది భవితవ్యం
వ్యూహాలు, ప్రలోభాలతో ఓటర్ల ప్రసన్నం
శనివారం సొసైటీ చైర్మన్ ఎన్నిక

ఖమ్మం లీగల్, జనవరి4 : న్యాయవాద సంక్షేమ సంఘం ఎన్నికలు శుక్రవారం జరగనున్నాయి. కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్‌లో ఉదయం 10గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమై మధ్యాహ్నం 2:30గంటల వరకు కొనసాగనుంది. సాయంత్రం ఓట్ల లెక్కింపు నిర్వహించి, గెలిచిన అభ్యర్థులను ప్రకటిస్తారు. మొత్తం 314మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొని, 12మంది డైరెక్టర్లను ఎన్నుకోనున్నారు. గెలిచిన 12మంది డైరెక్టర్లు సొసైటీ చైర్మన్‌ను ఎన్నుకుంటారు. చైర్మన్ ఎన్నిక శనివారం జరగనుంది. ఈ సొసైటీ ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరు మొత్తం 12ఓట్లు వేయవచ్చు. అంతకుమించి ఓట్లు వేస్తే మొత్తం బ్యాలెట్ పేపర్ చెల్లదు. బ్యాలెట్ పేపర్‌లో 23మంది అభ్యర్థులు, ఎదురుగా వారికి కేటాయించిన గుర్తులు ఉంటాయి. ఓటర్లు తాము ఎవరికైతే ఓటు వేయదలచుకున్నారో వారి ఎదురుగా ఉన్న గుర్తుమీద ఓటు వేయాలి. ఆ విధంగా ఒకే బ్యాలెట్ పేపర్‌పై 12మంది అభ్యర్థులకు ఓటు వేయవచ్చు. ఒకవేళ 12కు మించి ఒక్క ఓటు ఎక్కువ ఓటు వేసినా మొత్తం బ్యాలెట్ పేపర్ చెల్లకుండాపోతుందని ఎన్నికల అధికారి వరప్రసాద్ తెలిపారు. అదేవిధంగా ఓటర్లు తాము ఓటు వేసిన బ్యాలెట్ పేపర్‌ను సెల్‌ఫోన్‌లో ఫొటో తీయడం, ఓటు వేసేటప్పుడు వేరొకరికి చూపెట్టడం లాంటివి చేస్తే సదరు ఓటు పరిగణలోకి తీసుకోమని తెలిపారు.

సొసైటీ ఎన్నికల ప్రభావం
బార్ ఎలక్షన్స్‌పై పడే ఛాన్స్

అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ ఎన్నికలను సీనియర్ న్యాయవాదులు ఛాలెంజింగ్‌గా తీసుకుంటున్నారు. మరో మూడు నెలల్లో బార్ అసోసియేషన్ ఎన్నికలు జరగనుండటంతో సొసైటీ ఎన్నికల్లో గెలిచి ప్రత్యర్థులకు తమ సత్తా తెలియచేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఈ ఎన్నికల గెలుపు ప్రభావం బార్ ఎన్నికలపై పడటమేకాకుండా, బార్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, వారికి మద్దతు ఇచ్చే సీనియర్లు ఎవరో తేలిపోతుందని న్యాయవాదులు అంటున్నారు. ఇందులో తమ ప్యానెల్ గెలవడం ద్వారా బార్ ఎన్నికల్లోనూ తామే గెలుస్తామనే ఒక సంకేతం పంపాలనే ఉద్దేశంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో సొసైటీ ఎన్నికల్లో తమవారిని రంగంలోకి దింపి, బార్ ఎన్నికల్లో గెలుపు అవకాశాలు ఎలా ఉన్నాయో అంచనా వేసుకుంటున్నారు. మరోవైపు న్యాయవాద సొసైటీ మొదటిసారిగా ఏర్పడటం, పోటీ తీవ్రంగా ఉండటంతో ఎవరు గెలుస్తారో కూడా చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. అయితే..తెరచాటున జరుగుతాయనుకున్న ఎన్నికలు తెరమీద జరుగుతుండటం వలన ఎన్నడూ పోటీ చేయని సీనియర్లు ఈసారి రంగంలోకి దిగడంతో పోటీ ఉత్కంఠభరితంగా మారింది. దీంతో 314మంది ఓటర్లకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు నానా తంటాలు పడుతున్నారు. వ్యూహాలు, ప్రలోభాలకు తెరతీసి, గెలుపుబాటలు వేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచిన 12మంది అభ్యర్థులకు కూడా చైర్మన్ ఎన్నికలో డిమాండ్ ఏర్పడే అవకాశం ఉంది. దీనివల్ల వారం రోజుల ముందునుంచే గ్రూపు రాజకీయాలు నడుస్తున్నాయి. ఏదిఏమైనా మరికొద్దిగంటల్లో సొసైటీ ఎన్నికల్లో గెలుపెవరిదో తేలిపోనుంది.

నగరంలో భారీగా నిషేధిత గుట్కాల పట్టివేత

సుమారు రూ.1.04 లక్షల విలుగల గుట్కాలు స్వాధీనం

ఖమ్మం క్రైం, జనవరి4 : ప్రభుత్వం నిషేధించిన గుట్కా, అంబర్‌లను విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న అక్రమార్కులు తక్కువ సమయంలో ఎక్కువ సంపాధించాలనే లక్ష్యంతో నిషేధిత గుట్కాలను మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. గురువారం త్రీటౌన్, టాస్క్‌ఫోర్సు పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి అక్రమంగా గుట్కాలు తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. రైల్వే స్టేషన్ దగ్గర గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుంచి తక్కువ ధరకి గుట్కాలు కొనుగోలు చేసి ఎక్కువ రేటుకు మార్కెట్‌లో అమ్మడానికి ప్రయత్నించిన కొదుమూరి బ్రహ్మంను అరెస్ట్ చేశారు. ఇతని వద్ద నుంచి సుమారు రూ.47 వేల విలువగల నిషేధిత గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా పత్తి మార్కెట్‌లో కిరాణం షాపు నిర్వహిస్తూ అక్రమంగా నిషేధిత గుట్కాలను విక్రయిస్తున్న సాదం రమేష్ అనే వ్యక్తి వద్ద నుంచి రూ.3,500 విలువగల అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో త్రీటౌన్ ఎస్సై నర్సింహారావు, హెడ్‌కానిస్టేబుల్ కృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఘటనలపై త్రీటౌన్ సీఐ వెంకన్నబాబు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

టూటౌన్ పరిధిలో..

నగరంలోని తిరుమల థియేటర్ ప్రాంతంలో ప్రభుత్వం నిషేధించిన గుట్కాలను అమ్మడానికి ప్రయత్నించిన తిరుమలాయపాలెం మండలానికి చెందిన పంతంగి నాగేశ్వరరావు అనే వ్యక్తిని టూటౌన్, టాస్క్‌ఫోర్సు పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్నారు. నాగేశ్వరరావు వద్ద నుంచి సుమారు రూ.53,750 గల గుట్కాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ దాడిలో టూటౌన్ ఎస్సై రాము, హెడ్‌కానిస్టేబుల్ సూర్యానారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటోస్టార్టర్‌లను

స్వచ్ఛందంగా తొలగించుకుంటాం..



ఆటో స్టార్టర్లను తొలగిస్తున్న అధికారులు

రఘునాథపాలెం, జనవరి4 : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ సాగుకు అందిస్తున్న 24గంటల కరెంటు నేపథ్యంలో వ్యవసాయ మోటార్లకు ఉన్న ఆటోస్టార్టర్‌లను స్వచ్ఛందంగా తొలగించుకునేందుకు ముందుకొచ్చారు. గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారులు పాపటపల్లి, మంచుకొండ్ల క్లస్టర్ల పరిధికి చెందిన గ్రామాల్లో ఆటోస్టార్టర్‌ల వాడకం ద్వారా కలిగే నష్టాలపై రైతు సమన్వయ సమితిలతో అవగాహన సమావేశాలను ఏర్పాటు చేశారు. 24గంటల కరెంటు నిమిత్తం ఆటోస్టార్టర్‌లను తొలగించుకోవాలన్నారు. కొనసాగిస్తే నీటి వృథాతో పాటు మోటార్‌కు కలిగే నష్టాలను వివరించారు. దీంతో రైతులు తమ బోర్లు, బావుల మోటార్లకు ఉన్న ఆటో స్టార్టర్‌లను తొలగించుకుంటామని ప్రతిన బునారు. అంతేకాక కొందరు రైతులు సమావేశం అనంతరం అధికారులను వెంట తీసుకెళ్లి స్వచ్ఛందంగా ఆటో స్టార్టర్‌లను తొలగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు కుమార్ రాజా, బుచ్చిబాబు, వల్లభనేని వెంకటఅప్పారావు, గుండా మనోహర్‌రెడ్డి, ప్రతాపనేని గాంధీ, గుగులోతు రాములు, భానోతు రవి, విద్యుత్ లైన్‌మెన్‌లు పాల్గొన్నారు.

'వీవీసీ' స్కూల్‌లో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన..

రఘునాథపాలెం, జనవరి4 : మండల కేంద్రం రఘునాథపాలెం వీవీసీ స్కూల్‌లో గురువారం ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థులకు, స్కూల్ బస్సు డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం జరిగింది. ట్రాఫిక్ రూల్స్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ట్రాఫిక్ ఏసీపీ సదానిరంజన్ వివరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం నేరమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు చిట్టిబాబు, నాగేశ్వరరావు, స్కూల్ ప్రిన్సిపాల్ విద్యుల్లత, వైస్ ప్రిన్సిపాల్ జీఏ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'ఆధార్'తోనే ఎరువుల కొనుగోళ్లు..



ఈర్లపూడిలో ఆధార్ ద్వారా ఎరువుల విక్రయాలు చేపడుతున్న దృశ్యం

రఘునాథపాలెం : ఎరువుల విక్రయాల్లో మోసాలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీఓఎస్ విధానం రఘునాథపాలెం మండలంలో పక్కాగా అమలవుతోంది. ఆధార్ కార్డుతో వచ్చిన రైతులకే ఫెస్టిసైడ్స్ వ్యాపారులు ఎరువుల విక్రయాలు చేస్తున్నారు. ఎరువుల అవసరమైన రైతులు ఆధార్ కార్డు చూపి పీఓఎస్ మిషన్లపై వేలిముద్రలు వేస్తేనే ఎరువులను అందజేస్తున్నారు. అధార్ కార్డు లేని రైతులకు తమ సహచర రైతుల పేరుతో తీసుకునేందుకు డీలర్లు అనుమతిస్తున్నారు. రైతులకు ఎరువులను విక్రయించిన వెంటనే డీలర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. అయితే మండల శివారు ప్రాంతాల్లో అప్పుడప్పుడు సర్వర్ డౌన్ అయి సాంకేతిక సమస్యలు ఏర్పడుతున్నట్లు డీలర్లు పేర్కొన్నారు. కాగా మండలంలోని అన్ని ఎరువుల షాపుల్లో ఆధార్ ద్వారా ఎరువుల కొనుగోళ్లు సాగుతున్నాయని ఏవో ఇంటూరి భాస్కర్ తెలిపారు.

సీనియర్ ఎలక్ట్రీషియన్ మృతిపట్ల సంతాపం..

మయూరిసెంటర్ : సీనియర్ ఎలక్ట్రీషియన్ పీ విజయ్‌కుమార్ మృతిపట్ల ఖమ్మం నగర ప్రైవేటు ఎలక్ట్రీషియన్ అండ్ వైర్‌మెన్ అసోసియేషన్ నగర అధ్యక్షుడు జలగం రామకృష్ణ ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించారు. గురువారం రూరల్ మండలపరిధిలో విజయ్‌కుమార్ నివాసంలో ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విజయ్‌కుమార్ గుండెపోటుతో మృతి చెందారని, ఎలక్ట్రీషియన్ సంఘానికి ఆయన అందించిన సేవలు మరువలేనివని నగర అధ్యక్షుడు జలగం రామకృష్ణ, జిల్లా నాయకులు మహమూద్‌లు అన్నారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌జీవో డైరీ ఆవిష్కరణకు తరలివెళ్లిన నేతలు

ఖమ్మం సిటీ, జనవరి4 : తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా టీఎన్‌జీవో నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వీరిలో టీఎన్‌జీవో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొట్టపెంజర రామయ్య, గంగవరపు బాలకృష్ణ, నగర అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాస్, శ్రీధర్, జిల్లా నాయకులు జైపాల్, హన్మంతరావు, రమణయాదవ్, శ్రీధర్, వల్లోజు శ్రీను, బుల్లెట్ శ్రీను, ప్రకాష్, వెంకటనర్సమ్మ, యల్లంపల్లి రమేష్, పుల్లమ్మ, శ్రీదేవి, రజిని, జరినాబేగం, బుచ్చయ్య తదితరులున్నారు.

రామారావుకు అభినందనల వెల్లువ..

ఖమ్మం ఎడ్యుకేషన్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నయాబజార్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కేఎస్ రామారావుకు పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు. గురువారం నయాబజార్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గోపాలకృష్ణ, ప్రసాద్‌బాబు, మోహన్, సత్యనారాయణ, తిలక్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్ల సంఘం బాధ్యులు ఎన్ ఉప్పల్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి, జీవి రమణ, వెంకటేశ్వర్లు, ఎయిడెడ్ కళాశాలల బాధ్యులు రేగళ్ల విజయభాస్కర్, శ్రీనివాస్, జిల్లా అధ్యక్షురాలు సుమమాలిని అభినందించారు.

జీళ్ళచెరువు సమీపంలో వెంచర్లు

ప్లాట్లుగా మారుతున్న వ్యవసాయ భూములు
అనుమతులు లేకున్నా పట్టించుకోని అధికారులు

కూసుమంచి, నమస్తే తెలంగాణ : తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఎకరానికి సాగునీటిని అందించి, అద్భుతమైన పంటలను పండించి రైతన్నలు ఆదుకోవాలని వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేస్తోంది. కానీ కొంతమంది రియల్‌ఎస్టేట్ వ్యాపారులు మాత్రం వ్యవసాయ భూములను ప్లాట్లుగా మారుస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లను వేసి డబ్బు గడిస్తున్నారు. ఈసీన్ అంతా కూసుమంచి మండల కేంద్రంలోని పలుప్రాంతాల్లో చోటుచేసుకుంటున్నప్పటికి పట్టించుకునే వారే కరువైయ్యారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నా అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే... కూసుమంచి మండలం పరిధిలోని జీళ్ళచెరువు గ్రామంతో పాటు పలు గ్రామాల్లో వ్యవసాయ భూమిని రియల్ వ్యాపారులు విక్రయాలు చేస్తున్నారు. వ్యవసాయ భూములను అతితక్కువ ధరలకు విక్రయాలు చేసి, ఆ భూములను ఇళ్ల స్థలాలుగా మార్చేస్తున్నారు. అయితే రియల్ ఎస్టేట్ వ్యాపారాలు వెంచర్లు వేసే ముందుగా ప్రభుత్వ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కాని కొందరు ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చి వెంచర్లు వేస్తున్నారు. జీళ్లచెరువు రెవెన్యూ పరిధిలో ఓ రియల్ వ్యాపారి సుమారు 10 ఎకరాల వ్యవసాయ భూమిని చదును చేసి వెంచర్ వేశాడు. ఆ వెంచర్‌లోనే పెద్దపెద్ద ఫ్లెక్సీలను ఏర్పాటుచేసి అన్ని అనుమతులున్నాయి, విక్రయదారులకు భరోసా ఇస్తున్నామంటూ ప్లాట్లను విక్రయాలు చేస్తున్నారు. అయితే ఆ వెంచర్‌కు అనుమతి కోసం ఆర్డీవోకు దరఖాస్తు చేసుకోగా, ఆయన కూసుమంచి తహసీల్దార్‌కు పంపించారు. దీంతో సర్వేచేసిన సంబంధిత రెవెన్యూ అధికారులు కన్వర్షన్ సంబంధించిన ఫైల్‌ను పూర్తి వివరాలతో ఆర్డీవో కార్యాలయానికి పంపించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. అయితే ఆర్డీవో కార్యాలయం నుంచి కన్వర్షన్ అనుమతులపై విచారణ జరుగుతున్నట్లు సమాచారం. అలాగే కన్వర్షన్ అనంతరం వెంచర్ అనుమతి కోసం పంచాయతీకి దరఖాస్తు చేయాల్సి ఉంది. కానీ ఇప్పటివరకు వెంచర్ అనుమతి కోసం దరఖాస్తు చేయలేదని సంబంధిత అధికారులు చెబుతున్నారు. పంచాయతీ అనుమతి అనంతరం వెంచర్ వేయాల్సి ఉండగా, ఇప్పటికే ఆ వెంచర్‌లో రాళ్లు వేసి విక్రయాలు ప్రారంభించినట్లు సమాచారం.

కళ్ల ముందే జరుగుతున్నా పట్టించుకోని అధికారులు...

మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయంకు కూతవేటు దూరంలోనే వ్యవసాయ భూములను రియల్ వ్యాపారులు వెంచర్లను వేసి విక్రయాలు చేస్తున్నారు. అధికారుల కళ్ల ముందే జరుగుతున్నప్పటికి ఏ ఒక్క అధికారి కూడా స్పందించే పరిస్థితిల్లో లేరని పలువురు ఆరోపిస్తున్నారు. గత నెలరోజులుగా కొనసాగుతున్ననప్పటికి పట్టించుకునే నాథుడే కరువైయ్యారు. ఇదిఇలాఉండగా అనుమతులు లేవని ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్పా చర్యలు తీసుకోలేమని అధికారులు పలువురుతో బహిరంగంగానే చెబుతున్నట్లు వినికిడి. మరీ ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై జీళ్ళచెరువు సర్పంచ్ కందుల ఎల్లమ్మను వివరణ కోరగా వెంచర్‌కు అనుమతి కావాలని దరఖాస్తు చేసుకున్నవారేవరు లేరని తెలిపారు. అలాగే పంచాయతీ కార్యదర్శి అనురాధను వివరణ కోరగా కన్వర్షన్ ఫైల్ మాత్రమే మాకు దరఖాస్తు చేసుకున్నారని, పంచాయతీ పాలక సభ్యుల సమావేశం అనంతరం తీర్మానం చేస్తే అనుమతినిస్తామని తెలిపారు. అయితే అనుమతినివ్వకుండానే వెంచర్ వేస్తే తొలగిస్తామని, ఇప్పటికే నోటీసులివ్వడం జరిగిందన్నారు. ఇదే విషయాన్ని గ్రామ రెవెన్యూ అధికారి బాలకృష్ణను వివరణ కోరగా కన్వర్షన్‌కు దరఖాస్తులు చేసుకున్నారని, పరిశీలించి, ఆర్‌డీవోకు దరకాస్తును పంపించామన్నారు. కన్వర్సన్ వచ్చిన తరువాత టౌన్‌ప్లానింగ్ అధికారి ఇచ్చే గ్రీన్‌బెల్ట్ ప్లాటింగ్ వివరాలతో వెంచర్ వేసుకోవాల్సి ఉంటుందన్నారు. జీళ్ళచెరువు రెవెన్యూ పరిధిలో ఉన్న వెంచర్ యజమానికి రాళ్లు తొలగించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. రాళ్లు తీసేసినట్లు చెప్పారని అన్నారు. ఇదే విషయాన్ని వెంచర్ యజమానిని వివరణ కోరగా అన్ని అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకున్నామని, ప్రారంభం కోసం వెంచర్ రాళ్లు వేశామని తెలిపారు.



కూసుమంచి మండల పరిధిలోని గ్రామంలో అనుమతులు లేకుండా వేసిన వెంచర్

ప్రగతిపథంలో 'విద్యాశాఖ'

- 'మార్క్' పాలన సాగిస్తున్న డీఈవో వాసంతి
- పూర్తిస్థాయి మార్పులకు శ్రీకారం...
- నిత్యం పాఠశాలల తనిఖీలతో ముందుకు..
- పాఠశాలలకు వెళ్లని టీచర్లకు హితబోధ
- ప్రైవేటు స్కూళ్ల 'ఫీజు' దోపిడీపైనా ప్రత్యేక శ్రద్ధ



కేజీబీవీని తనిఖీ చేస్తున్న డీఈఓ వాసంతి (ఫైల్)

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 4 : ఖమ్మంజిల్లాలో విద్యావ్యవస్థ ప్రగతిపథంలో సాగుతోంది. వచ్చే విద్యాసంవత్సరంలో 'బెస్ట్' ఫలితాల దిశగా అడుగులేస్తోంది. జిల్లా విద్యాశాఖాధికారి(డీఈఓ)గా వాసంతి బాధ్యతలు చేపట్టిన అనతికాలంలోనే తన 'మార్క్'పాలన చూపుతున్నారు. 'ఇంట గెలిచి రచ్చ గెలవాలి' అన్న సామెతను బలంగా నమ్మిన అధికారిణిగా 'ఆఫీస్' ప్రక్షాళనపై దృష్టి సారిస్తూనే 'బడి' బలోపేతం కోసం కంకణం కట్టకున్నారు. పాఠశాలల పర్యవేక్షణతోనే చక్కటి ఫలితాల సాధన సాధ్యమౌతుందనే ఉద్దేశంతో విధుల్లో చేరిన కొద్ది రోజుల్లోనే రెండంకెల సంఖ్యను దాటి పాఠశాలలను తనిఖీచేశారు. పాఠశాలలకు గైర్హాజరవుతున్న ఉపాధ్యాయులకు హితబోధ చేస్తూ మార్పు తీసుకవస్తున్నారు. విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంచి, మంచి ఫలితాలు సాధించడమే కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల 'ఫీజు' దోపిడీపైనా కన్నెర్ర చేస్తున్నారు. అధిక ఫీజుల వసూళ్లగా గుర్తించి పలు ప్రైవేటు పాఠశాలలకు షోకాజ్ నోజీసులను జారీచేశారు. పరిపాలనపై పట్టు సాధిస్తూ.. జిల్లా విద్యాశాఖ బలోపేతానికై కృషిచేస్తున్న వైనంపై 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనం.

రెండు నెలల్లో ఇరవై స్కూల్స్ తనిఖీ...

విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన తొలిరోజే పాఠశాలను తనిఖీచేసి ఉపాధ్యాయ లోకానికి ఓ సందేశం పంపారు. తాను ఆఫీసులో కూర్చొని పరిశీలించే అధికారిణిని కాదని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించే అధికారినని స్పష్టంచేశారు. పాఠశాలలను తనిఖీచేస్తూ సమయపాలన పాటించని ఉపాధ్యాయులను హడలెత్తిస్తున్నారు. ఆకస్మాత్తుగా వచ్చి రిజిష్టర్‌లు, విద్యార్థుల హాజరుపట్టికలను తనిఖీచేస్తున్నారు. అక్టోబర్ 26న బాధ్యతలు చేపట్టిన డీఈఓ రెండునెలల కాలంలో ఇరవైకి పైగా పాఠశాలలను తనిఖీచేశారు. కొందరికి నోటీసులు సైతం జారీచేశారు.



డీఈఓ వాసంతి

డీఈవో కార్యాలయంలో మార్పులు...

విద్యాశాఖ కార్యాలయం జిల్లాలోని అన్ని పాఠశాలలకు, ఉపాధ్యాయులకు కేంద్ర బిందువు. ప్రధాన కార్యాలయంలోని సెక్షన్‌లను సిబ్బంది వారిగా మార్పులు చేశారు. సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పరంగా తీసుకునే నిర్ణయాల్లో ఎక్కడా అలసత్వం ఉండరాదని హెచ్చరించి ఎవరెవ్వరు ఎందులో సమర్థులో గుర్తించి వారికి ఆయా సెక్షన్‌లను అప్పగించారు. ప్రైవేట్ స్కూల్స్‌కు సంబంధించిన సెక్షన్‌లను మండలాల వారిగా సిబ్బందికి పనిభారం కాకుండా పంపిణీ చేశారు. నిత్యం కార్యాలయంలోని ఫైల్స్‌కు సంబంధించిన సమాచారం తెలుసుకుంటూ, సిబ్బందితో సత్ససంబంధాలు కొనసాగిస్తూ పనులను పరుగులు తీయిస్తున్నారు. కార్యాలయ ఏడీ, సూపరింటెండెంట్‌లతో చర్చిస్తూ ఫైల్స్ త్రీవతను వెంటనే క్లియర్ చేస్తున్నారు.

ప్రైవేట్ స్కూల్స్‌కు నోటీసులు...

చాలామంది అధికారులు ప్రైవేట్ స్కూల్స్‌ను వ్యాపారంగా చూస్తుంటారు. నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న చూసి చూడనట్లు వ్యవహరిస్తుంటారు. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న స్పష్టమైన ఆదేశాలతో డీఈఓ వాసంతి ప్రైవేట్ స్కూల్స్‌పై కొంత కఠినంగానే వ్యవహరిస్తున్నారు. నిబంధనలకు విరుద్దంగా రెండో శనివారం స్కూల్స్ నిర్వహించిన వాటికి షోకాజ్ నోటీసులు జారీ చేసి తానేంటో చూపించారు. వీటితోపాటు ప్రైవేట్ స్కూల్స్ ఫీజులపైన దృష్టి సారించడంతో పాటు అనుమతులు లేని పాఠశాలల వివరాలను మండలాల వారిగా తెప్పించుకుంటున్నారు.

'పది'ంతల బాధ్యత...

పదిలో జిల్లాను అగ్రభాగాన నిలబెట్టేందుకు డీఈఓ పలుమార్లు ఎంఈఓలతో, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.కలెక్టర్ సమావేశం నిర్వహించి ఫలితాల ప్రభావంపై చర్చించారు. వారిలో ఆత్మవిశ్వాసం నింపేలా సదస్సులో ప్రసంగించారు. గతంలో జరిగిన సమ్మెటివ్ అసెస్‌మెంట్-1 ఆధారంగా తనిఖీలు నిర్వహించేందుకు కమిటీలను రూపొందిస్తున్నారు. జనవరి మొదటి వారంలో అన్ని యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల్లో బృందాలు తనిఖీలు చేయనున్నాయి.

పుంజుకుంటున్న ఎర్రబంగారం

ఒకేరోజు ఖమ్మం ఏఎంసీకి 5వేల మిర్చిబస్తాలు
గరిష్ట ధర క్వింటా ఒక్కంటికి రూ. 8,925



ఖమ్మం మార్కెట్ యార్డుకు వచ్చిన మిర్చి బస్తాలు

ఖమ్మం వ్యవసాయం, జనవరి 4 : నిన్నా మొన్నటివరకు ఏసీ మిర్చి బస్తాలకే పరిమితమైన ఖమ్మం మిర్చి మార్కెట్‌కు గురువారం దాదాపు 5వేల మిర్చి బస్తాలు వచ్చాయి. దీంతో ఒక్కసారిగా మిర్చి యార్డు ఎర్రబంగారంతో కళకళలాడింది. గత పక్షంరోజుల నుంచి నగర వ్యవసాయ మార్కెట్‌కు మిర్చి పంట రావడం ప్రారంభం అయ్యినప్పటికి గురువారం మాత్రం భారీగా రైతులు పంటను తీసుకవచ్చారు. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన పంట చేతికి రావడం, మార్కెట్లో మిర్చి పంటకు మంచి గిట్టుబాటు ధర పలుకుతుండటంతో మిర్చి పంటసాగు చేసిన రైతులు పంటను మార్కెట్‌కు తీసుకవస్తున్నారు. గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం పంట ఆరంభం నుంచి మార్కెట్లో మంచి ధరే పలుకుతుంది. ఉదయం మార్కెట్లో జరిగిన జెండాపాటలో మిర్చి పంటకు గరిష్ట ధర రూ 8, 925 పలుకగా కనిష్ట ధర రూ 6,200 కాగా మధ్యధర రూ 7,500 పలికింది. ఒకే రోజు మిర్చి బస్తాలు ఎక్కువ మొత్తంలో రావడంతో మార్కెట్ కమిటీ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. మార్కెట్ కార్యదర్శి సంతోష్‌కుమార్ నేతృత్వంలో క్రయవిక్రయాల ప్రక్రియ చేపట్టడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోనే తేజా రకం మిర్చి పంట ఎక్కువ మొత్తంలో ఖమ్మం, సూర్యాపేట, కొత్తగూడెం, మహబాద్, వరంగల్‌రూరల్ జిల్లాలో సాగు అవుతుంది. దీంతో ఖమ్మం మార్కెట్‌కు ప్రతిఏటా ఎక్కువ మొత్తంలో రైతులు ఈ మార్కెట్‌కు పంటను తీసుకరావడం జరుగుతుంది. ఈ సంవత్సరం ఖరీఫ్‌లో జిల్లా వ్యాప్తంగా 12,552హెక్టార్లలో సాగుచేయగా యాసాంగిలో మరో 701 హెక్టార్లలో సాగుచేయడం జరిగింది. అయితే గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం మిర్చిపంట సాగు గణనీయంగా తగ్గింది. గత సంవత్సరం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబాద్ జిల్లాలలో సైతం భారీగానే సాగు జరిగింది. అయితే పంటచేతికి వచ్చే సమయంలో ధర పడిపోవడంతో రైతులు ఇబ్బందులకు గురైయ్యారు. దీంతో ఈ సంవత్సరం పత్తిసాగు ఎక్కువగా చేపట్టారు.

ప్రతి ఎకరాకు సాగు నీరందిస్తాం... ఎమ్మెల్యే మదన్‌లాల్




బీబీసీపై తూములను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మదన్‌లాల్, ఎన్ఎస్పీ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కొణిజర్ల, జనవరి 4: వైరా నియోజకవర్గ పరిధిలోని రైతులందరి భూములను తడిపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, వారబందీ విధానాలోనూ ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ అన్నారు. మండలంలోని బోనకల్లు బ్రాంచ్ కెనాల్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కెనాల్‌పై సంబంధిత అధికారులతో కలిసి ద్విచక్ర వాహనంపై, కాలినడకన గురువారం తిరుగుతూ బీబీసీపై కల్వర్టులు, తూముల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. వైరా మండలంలోని సోమవరం చెరువు, లింగగూడెం, గోపవరం, పల్లిపాడు చెరువులను ఎన్ఎస్పీ నీటి ద్వారా నింపేలా ఉన్న అవకాశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా లింగగూడెం, గోపవరం, రాపల్లె, పెద్దగోపతి, బొట్లకుంట, వైరా మేజర్లను అధికారులతో కలిసి పరిశీలించి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా సోమవరం చెరువు పరిధిలోని రైతాంగం సాగునీటికై ఎదుర్కొంటున్న విషయమై స్పందించిన ఎమ్మెల్యే సోమవరం చెరువు నింపేందుకు ఉన్న ప్రత్యామ్నాయాలపై అధికారులతో చెరువుకు సంబంధించిన ఫీడ్‌బ్యాక్ కాలువలను నక్షాలలో పరిశీలించారు. రైతాంగం సమస్యలపై స్పందించి క్షేత్రస్థాయిలో కాలువలపై పర్యటించి సాగునీరు అందించేందుకు చేస్తున్న కృషిపట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌లాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతాంగం దేశానికి ఆదర్శంగా మార్చేందుకు కేసీఆర్ కృషిచేస్తున్నారని, సీఎం కేసీఆర్, జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సారథ్యంలో రైతు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని, రైతులందరినీ అన్నీ విధాల ఆదుకుంటామన్నారు. ఈయన వెంట ఎన్ఎస్పీ అధికారులు డీఈ శ్రీనివాసరావు, జేఈ వెంకటేశ్వరరావు, వర్క్ఇన్‌స్పెక్టర్ అర్జున్ నీటి సరఫరాపై సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డపనేని రామారావు, ఆత్మ చైర్మన్ బోడపోతుల బాబు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బాణోతు నరసింహారావు, టీఆర్ఎస్ నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, కట్టా కృష్ణార్జునరావు, తన్నీరు నాగేశ్వరరావు, షేక్ సోందు, గుర్రం వెంకటేశ్వర్లు, భుక్యా మీటు, గోళ్లపుడి హరినాధ్, కేతినేని అచ్చయ్య, దొంతబోయిన వెంకటేశ్వరరావు, ఇరుపార్శపు భాస్కర్‌రావు, వెంకట్‌గౌడ్, వన్నెపు రాము, ముదిగొండ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మదన్‌లాల్ ఆర్థిక సాయం

ఏన్కూరు, జనవరి 4: మండలపరిధిలోని కోదండరాంపురం గ్రామానికి చెందిన హతీరాం అనే వ్యక్తి కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంటడంతో కోదండరాంపురం గ్రామంలో ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ ఆయనకు గురువారం రూ.5 వేలు ఆర్థిక సహాయంఅందజేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా సక్రు నాయక్, జిల్లా టీఆర్ఎస్ నాయకుడు మచ్చా వెంకటేశ్వర్‌రావు (బుజ్జి), వనమా విశ్వేశ్వరరావు,కట్టా కృష్ణార్జున్‌రావు, కట్టా సత్యనారాయణ, తన్నీరు నాగేశ్వరరావు, హన్మంతరెడ్డి, యంగ్రాతి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

తెరాస నాయకుల పరామర్శ



శ్రవంతిని పరామర్శిస్తున్న టీఆర్ఎస్ నాయకులు



పరామర్శిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

కొణిజర్ల, జనవరి 4: ఇటీవల పాలేరు కాలువలో ప్రమాదవశాత్తు జారిపడి చికిత్స అనంతరం కోలుకుంటున్న కంచేటి స్రవంతిని, గుండెపోటుతో మృత్యువాతపడిన పెంట్యాల నాగేశ్వరరావు కుటుంబసభ్యులను టీఆర్ఎస్ నాయకులు గురువారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బొర్రా రాజశేఖర్, పోట్ల శ్రీనివాసరావు, రాయల పుల్లయ్య, సూతకాని జైపాల్, తాళ్లూరి చిన్నపుల్లయ్య, కోసూరి శ్రీను, కొనకంచి మోష, పరికపల్లి శ్రీను, పోట్ల వెంకటేశ్వరరావు, కావూరి నాగేశ్వరరావు, లకావత్ దేవేందర్, దామా విజయ్, పామర్తి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలించిన జేసీ

కారేపల్లి రూరల్, జనవరి 4: సింగరేణి తహసీల్దార్ కార్యాలయాన్ని జేసీ వినయ్‌కృష్ణారెడ్డి గురువారం సందర్శించారు. భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమంలో ప్రక్షాళన జరిపిన రికార్డులను పరిశీలించారు. వీఆర్వోలతో సమావేశం ఏర్పాటు చేసి సాదాబైనామా, భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం గురించి చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తేళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కు.ని వైద్యశిబిరం విజయవంతం

కారేపల్లి, జనవరి 4: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన కుటుంబ నియంత్రణ(కు.ని)ఆపరేషన్ శిబిరం విజయవంతమైంది. ప్రముఖ కు.ని శస్త్ర చికిత్స వైద్య నిపుణుడు జాన్ సామ్యేల్ ఆధ్వర్యంలో 17 మంది మహిళలకు ట్యూబెక్టమీ ఒక పురుషునికి వ్యాసెక్టమీ ఆపరేషన్లు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి యాసా హన్మంతరావు, భద్రయ్య, చిన్నమ్మ, సరస్వతీ, వై.వెంకటేశ్వర్లు, వి.సుధారాణి, జయ, కృష్ణవేణి, శ్యామల, రాధ, వి.నాగమణి, సాగరిక, కల్పన, అనిత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు గ్రామస్తుల వినతి

కారేపల్లి, జనవరి 4: గుంతల మయంగా మారిన రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ సింగరేణి గ్రామపంచాయతీ సర్పంచ్ మండేపూడి రాణి నేతృత్వంలో గ్రామస్తులు తహసీల్దార్ తేళ్ల శ్రీనివాసరావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మండేపూడి రాణి మాట్లాడుతూ స్థానిక సినిమాహాల్ సెంటర్ నుండి బీసీ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా తయారైందన్నారు. ఈ కార్యక్రమంలో మండేపూడి శ్రీనివాసరావు, పాన్‌షాప్ రమేష్, ఓరుగంటి రంగా, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

లంబాడీలను ఎస్‌టి జాబితాలో కొనసాగించాలి

కామేపల్లి,జనవరి 4:ఆదివాసీలు లంబాడీల పై చేస్తున్న దాడులను ప్రభుత్వం వెంటనే ఆపేవిధంగా చూడాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవి చంద్ర చౌహాన్ కోరారు. గురువారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ లంబాడీ ఉద్యోగులపై దాడులు ఉద్దేశ పూర్వకంగానే జరుగుతున్నాయని ఆరోపించారు. లంబాడీలను ఎస్‌టి జాబితాలోనే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్యా శ్రీను నాయక్, భూక్యా రాంబాబునాయక్, బాలాజీనాయక్, బానోత్ కిషన్‌నాయక్,వీరన్న,నందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

కామేపల్లి, జనవరి 4: వలస వచ్చిన లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు తాటి రాములు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఇక్కడ తహశీల్దార్ కార్యాలయం ఎదుట సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపిన అనంతరం వినతిపత్రాన్ని తహశీల్దార్ టి.వేణుగోపాల్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో గోగ్గల బుచ్చిరాములు, చింత నరసింహారావు, కురసం రవిబాబు, గలిగ నాగరాజు, ఆరెం వీరయ్య, ఆరెం నాగయ్య, కుంజ పగడయ్య, కుంజ గోపాల్, నాగేశ్వరావు, ఈసం మధు, ఈసం రాంమూర్తి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి రూరల్‌లో...

కారేపల్లి రూరల్, జనవరి4: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కోరుతూ ఆదివాసీ హక్కుల పోరాటసమితి ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజనులు గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. సమితి నాయకుడు వట్టం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

24 గంటలు విద్యుత్ అందిస్తున్న ఘనత కేసీఆర్‌దే ...



సమావేశంలో మాట్లాడుతున్న బొర్రా రాజశేఖర్

కొణిజర్ల, జనవరి 4: రాష్ట్రంలోని రైతాంగ సంక్షేమానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తూ కేసీఆర్ ప్రభుత్వం దేశంలోని వివిధ రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని టీఆర్ఎస్ నాయకుడు బొర్రా రాజశేఖర్ అన్నారు. స్థానిక టీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం జరిగిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అత్యధిక సమయం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. త్వరలో ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నారని, తద్వారా స్థానిక సమస్యలు తెలుసుకొని సత్వర పరిష్కారం చేపట్టేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. పోట్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్‌చైర్మన్ రాయల పుల్లయ్య, వైస్‌ఎంపీపీ తాళ్లూరి చిన్నపుల్లయ్య, సూతకాని జైపాల్, ఏఎంసీ డైరెక్టర్లు కోసూరి శ్రీను, కొనకంచి మోష, నాయకులు పరికపల్లి శ్రీను, పోట్ల వెంకటేశ్వరరావు, కావూరి నాగేశ్వరరావు, లకావత్ దేవేందర్, దామా విజయ్, పామర్తి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ స్థాపనకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

వైరా, నమస్తే తెలంగాణ, జనవరి 4: సమసమాజ స్థాపనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. మండలంలోని తాటిపూడి ప్రాథమిక పాఠశాలలో వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన క్యారమ్ బోర్డులు, షటిల్ బ్యాట్‌లు, ఇతర ఆట వస్తువులను డిస్ట్రిక్ట్ గవర్నర్ కాపా మురళీకృష్ణ, మెంబర్‌షిప్ డిస్ట్రిక్ట్ చైర్మన్ మోహన్‌రావులు విద్యార్థులకు గురువారం అందజేశారు. ఈ ఆట వస్తువులను పీడీజేలు మొత్కూరి మురళీధర్‌రావు, రాఘవరెడ్డిలు తమ పుట్టినరోజు సందర్భంగా అందజేశారు. ఈ సందర్భంగా కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు మారుతున్న సమాజంలో నిరంతరం అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వుండ్రు శ్యామ్‌బాబు, పెనుగొండ ఉపేందర్‌రావు, ఏడునూతల బుచ్చిరామారావు, ఏపూరి రాజారావు, కొల్లి బేబి, నంబూరి మధు, చింతనిప్పు వెంకటయ్య, నాళ్ల నాగేశ్వరరావు, తాతా నిర్మల, బండి రంగయ్య, కాటంరాజు, ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, నాళ్ల అప్పారావు, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నాయకుల ఆర్థిక సహాయం



వైరా రూరల్, జనవరి4: వైరా మండలంలోని సిరిపురం గ్రామంలో మరుగుదొడ్ల లబ్దిదారులకు ఆ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాదరావు గురువారం రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సిరిపురం గ్రామానికి చెందిన రుద్రపోగు తిరుమలమ్మ, యలసాల అనసూర్య, వసంత జానకమ్మలకు మోరంపూడి ప్రసాద్ ఆర్థిక సహాయాన్ని ఎంపీడీవో బైరు మల్లేశ్వరి, సిరిపురం సర్పంచ్ తాటి వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఎస్.హనుమంతరావు, టీఆర్ఎస్ నాయకులు శ్రీరామనేని భాస్కర్‌రావు, మోరంపూడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చేతిపంపు నిర్మాణానికి శంకుస్థాపన

వైరా, నమస్తే తెలంగాణ, జనవరి 4: వైరాలోని 18వ వార్డులో చేతిపంపు నిర్మాణానికి సోమవరం(వైరా) సర్పంచ్ బానోత్ వాలి గురువారం శంకుస్థాపన చేశారు. వార్డులో తాగునీటి సమస్య పరిష్కారం కోసం చేతిపంపు నిర్మించేందుకు వైరా ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ తన కోటా నుంచి నిధులు కేటాయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాలి మాట్లాడుతూ వైరా నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్‌లాల్ విశేష కృషి చేస్తున్నారని, ప్రధానంగా నియోజకవర్గంలో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మదన్‌లాల్ అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. చేతిపంపు నిర్మాణానికి నిధులు కేటాయించిన ఎమ్మెల్యేకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు వనమా విశ్వేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, వైస్ ఎంపీపీ తన్నీరు జ్యోతి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు తన్నీరు నాగేశ్వరరావు, దారెల్లి కోటయ్య, మాదినేని సునీత, పర్సా వెంకటగౌడ్, బానోత్ క్రిష్ణ, తాతా నిర్మల, వల్లెపు రాము, బత్తుల లింగారావు, పమ్మి తిరుమలరావు, అప్పారావు, తిరపతి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై నాగరాజు

ఏన్కూరు, జనవరి 4: క్రీడలతోనే మానసిక ఉల్లాసం పెంపొందుతుందని ఎస్సై తోట నాగరాజు అన్నారు. ఏన్కూరు మండలం గంగులనాచారం గ్రామంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ఆయన గురువారం ప్రారంభించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కబడ్డీ క్రీడల పట్ల యువత ఆసక్తి చూపడం అభినందనీయమన్నారు. కబడ్డీ క్రీడలకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చేయూత నిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోటం వెంకటముత్తమ్మ, కబడ్డీ నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు.

అల్పాహారానికి ఆర్థిక సహాయం

ఏన్కూరు, జనవరి 5: మండల పరిధిలోని తిమ్మారావుపేట ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు అల్పాహారం కోసం పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి, ఏడీ కే.చంద్రయ్య రూ.పది వేలను అందజేశారు. అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు వీరబాబు రూ.3 వేలు, వెంకటేశ్వరరావు రూ. వెయ్యిలను హెచ్ఎం ఉమాశంకర్‌కు నగదును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యం, గొంది శ్రీను, రామకృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


రైతులు నూతన పద్ధతులు పాటించాలి

వైరా రూరల్, జనవరి 4: రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను పాటించి అత్యధిక దిగుబడులు పొందాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఝాన్సీరాణి తెలిపారు. ప్రస్తుత రబీ సీజన్‌లో వైరా మండలంలోని వల్లాపురం, సిరిపురం గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న, మిరప, వరి నారుమళ్ళను జిల్లా వ్యవసాయ అధికారి ఝాన్సీరాణి గురువారం పరిశీలించి మాట్లాడుతూ సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు. అనంతరం సిరిపురంలో రైతులు పండిస్తున్న క్వినోవా పంటను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేవీకే కోఆర్డినేటర్ హేమంత్‌కుమార్, వ్యవసాయశాఖ ఏడీ శోభన్‌బాబు, ఏవో పవన్‌కుమార్, ఉద్యానవనశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

NEET MODEL PAPER

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత



Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad

Continue From Dec 30th (2017)

24) **(A):** Chloroplast, mitochondria and peroxisomes are not considered as a part of the endomembrane system
(R): Function of chloroplast , mitochondria and peroxisomes are not coordinated with ER, golgi complex , lysosomes and vacuoles
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true , but R is false
4) If both A & R are false

25) Read the following statements and find out the incorrect statement
1) Palmitic acid is saturated while arachidonic acid is unsaturated fatty acid
2) Monoglycerides, diglycerides and triglycerides are lipids having both glycerol and fatty acids
3) Saturated fatty acids have one or more C=C double bonds while unsaturated fatty acids are with-out double bonds
4) Fat and oils are differentiated on the basis of melting point

26) Find the incorrect matching
1) Essential oils- Lemon grass oil
2) Terpenoids-Monoterpenes , diterpenes
3) Polymeric substances- Rubber, gums, nucleotides
4) Pigments- Carotenoids, anthocyanins

27) Glycosidic bond is formed between
1) Carbon and oxygen atoms of two adjacent monosaccharides
2) Carbon and hydrogen atoms of two adjacent monosaccharides
3) Hydrogen and oxygen atoms of two adjacent monosaccharides
4) Two carbon atoms of two adjacent monosaccharides

28) The key features of metaphase are
1) Spindle fibers attach to kinetochores of chromosomes
2) Chromosomes are moved to spindle equator and get aligned along metaphase plate
3) Splitting of centromere

29) Select the correct option

II	a) Synapsis	1) Anaphase-II
	b) Synthesis of RNA and protein	2) Zygotene
	c) Action of enzyme recombinase	3) G2 – phase
	d) Centromeres do not separate but chromatids move towards opposite poles	4) Anaphase -I
		5) Pachyte

1) a-1,b-2,c-5,d-4
2) a-2,b-3,c-4,d-5 3) a-2,b-1,c-3,d-4
4) a-2,b-3,c-5,d-4

4) Both 1 &2

30) Meiosis is evolutionary significant because it result in
1) Genetically similar daughters
2) Four daughter cells
3) Eggs and sperms 4) Recombinations

31) Once water is absorbed by the root hairs, it can move deeper into root layers by two distinct pathways
1) One is xylem & second in phloem
2) One is active & second is passive
3) One is apoplast & second is symplast
4) One is tracheid & second is vessel

32) Nitrification is done in two steps. In first step NH_3 is converted into nitrite and in second step nitrite is converted into nitrate by
1) Nitrosomonas & Nitrococcus respectively
2) Nitrosomonas & Nitrobacter respectively
3) Nitrococcus & Nitrobacter respectively
4) Both 2 & 3

33) The evidence that during photosynthesis oxygen comes from water
1) Photosynthetic bacteria employ H_2S & CO_2 to form carbohydrates , water and sulphur
2) Isolated illuminated chloroplasts release oxygen if provided with potassium ferrocyanide
3) Isotopic 180 provided as H_2 180 appears as 1802 liberated in photosynthesis
4) All the above

34) CAM plants do not show photorespiration due to
1) Keeping stomata closed during day time
2) Using PEP carboxylase
3) Fixing CO_2 into organic acid in night and releasing Co_2 during day
4) Performing Calvin cycle at night

35) How many molecules of NADH are produced when four molecules of phosphoglyceraldehyde are converted into four molecules of pyruvate ?
1) 2 2) 6 3) 8 4) 4

36) Interfascicular cambium and cork cambium are able to divide and produce cells that once again lose the capacity to divide but mature to perform specific function. This phenomenon is called
1) Differentiation
2) Dedifferentiation
3) Redifferentiation
4) Heterophylly

37) Vermiform appendix is part of
1) Reproductive system
2) Alimentary canal
3) Vascular system
4) Nervous system

38) Which group of three of following statements (1-5) contains all the three statements regarding beriberi ?
1) A crippling disease prevalent among the native population of Africa
2) A deficiency disease caused by lack of thiamine
3) A nutritional disorder in infants and young children
4) Occurs in those countries where the staple diet is polished rice
5) The symptoms are pain from neuritis, paralysis muscle wasting, progressive oedema, mental deterioration and finally heart failure

A) 2,4,5 B) 1,2,4 c) 1,3,5 D) 2,3,5

39) Gaseous (O_2 & CO_2) exchange between alveoli and blood, and blood and tissues takes place by
A) Simple diffusion
B) Facilitated diffusion
C) active transport
D) All of the above

40) Match the columns I & II and choose the correct combination from the options given

Column I	Column II
a) Eosinophils	1) Involved ininflamma tory reaction
b) Basophils	2) Allergic reactions
c) Neutrophils	3) Responsible for immune response
d) Lymphocytes	4) Phagocytic cells
e) Monocytes	5) Gas transport

A) a-4,b-5,c-1,d-2,e-3
B)a-2,b-1,c-4,d-3,e-5
C) a-1,b-2,c-3,d-4,e-3
D) a-2,b-1,c-4,d-3,e-4

41) Match the columns I & II , and choose the correct combination from the options given

Column I	Column II
a) Superior Vena Cava	p) Carries deoxygenated blood to lungs
	q) Carries oxygenated blood from lungs
b) Inferior Vena Cava	r) Brings deoxygenated blood from lower parts of body to right atrium
c) Pulmonary Artery	
d) Pulmonary Vein	t) Brings deoxygenated blood from upper parts of body into right atrium

1) a-q,b-t,c-r,d-p 2) a-t,b-p,c-q,d-r
3) a-t,b-r,c-p,d-q 4) a-t,b-p,c-r,d-q

42) Match the columns

Column I	Column II
a) Uremia	1) Excess of protein level in urine
b) Haematuria	2) Presence of high ketone bodies in urine
c) Ketonuria	3) Presence of blood cells of urine
d) Glycosuria	4) Presence of glucose in urine
e) Proteinuria	5) Presence of excess urea in blood

A) a-2, b-1,c-3, d-4, e-5
B) a-3, b-5, c-2, d-1, e-4
c) a-5, b-3, c-4, d-2, e-1
D) a-5, b-3, c-2, d-4, e-1

43) The entire process of response to peripheral nervous stimulation , that occurs involuntarily, i.e without conscious effort or thought and requires the involvement of a part of CNS is called a
1) Limbic system
2) Sensory reception
3) Reflex arc 4) Reflex action

44) During transmission of nerve impulse through a nerve fiber , the potential on the inner side of plasma membrane would change
1) First negative , then positive & continue to be positive
2) First positive, then negative & continue to be negative
3) First positive, then negative & again back to positive
4) First negative , then positive & again back to negative

45) A pregnant female delivers a baby who suffer from stunted growth, mental retardation low intelligence quotient & abnormal skin. This is the result of
1) Cancer of the thyroid gland
2) Over secretion of pars distalis
3) Deficiency of iodine in diet
4) Low secretion of growth hormone

46) The two cells at which pollen grains are discharged are
1) Larger generative cell & smaller vegetative cell
2) Larger vegetative cell & smaller body cell
3) Smaller vegetative cell & larger body cell
4) Smaller generative cell & larger vegetative cell

47) Minerals required for the germination of pollen grains on stigma are
1) Ca, B 2) Mn, Ca
3) N, S 4) Fe, Ca

48) The chemical complex which controls the chemotropic movement of Pollen tube in style is
1) K+, salts, amino acids
2) Organic acids , K+
3) Ca,B inositol sugar complex
4) Phenols & lignins

49) When pollen grains of a flower fall on the stigma of another flower of the same plant, this condition is called
1) Genetically self-pollination
2) Genetically self-pollination & ecologically cross pollination
3) Ecologically cross-pollination
4) Genetically cross-pollination and ecologically self-pollination

50) When the body of he ovule , the embryo sac, and the micropyle lie at right angles to the funiculus , the ovule is called
1) Amphitropous 2) Anatropous
3) Campylotropous 4) Hemianatropous

51) Umbilical cord suspends embryo in amniotic cavity and is attached to the midgut region of the embryo. In eutherians, this umbilical cord is formed of the stalk of
1) Yolk sac & amnion
2) Allantois & chorion
3) Yolk sac & chorion
4) Allantois & Yolk sac

52) Find the incorrect match with respect to increase in the levels of following hormones :
1) Oxytocin- Uterine contraction during labor
2) Prolactin- Lactation after child birth
3) Progesterone- Uterine contraction
4) Luteinizing hormone- Stimulates ovulation

Key

24) 1 25) 3 26) 3 27) 4 28) 4 29) 4 30) 4 31) 3 32) 4 33) 4 34) 3 35) 4 36) 3 37) 2 38) 1 39) 1 40) 4 41) 3 42) 4 43) 4 44) 4 45) 3 46) 4 47) 1 48) 3 49) 2 50) 4 51) 2 52) 3

ఉదా: A = {1, 2, 3, 4}, n = 3

A ఉపసమితుల సంఖ్య ={Ø, {1}, {2}, {3}, {1, 2}, {2, 3}, {1, 3}, {1, 2, 3}}

A శూన్యేతర ఉపసమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1 = 7$

A క్రమోప సమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1= 7$

A శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = $2^n-2 = 2^3-2 = 6$

8. ఘాత సమితి

A అనే సమితి ఉపసమితులు మూలకాలుగా కలిగిన సమితిని A ఘాత సమితి అంటారు. దీనిని P(A)తో సూచిస్తారు.

ఉదా:

A = {1, 2}

ఉపసమితుల సంఖ్య ={Ø , {1}, {2},{1, 2}}

P(A) = {Ø, {1}, {2}, {1, 2},

గమనిక: n(A) = x అయితే $[n(P(A))] = 2^x$

ఉదా:

n(A) = 2 అయితే $[n(P(A))] = 2^2 = 4$

ఉపసమితుల సంఖ్య అన్నా, ఘాత సమితుల సంఖ్య అన్నా ఒకటే.

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

తుల్య సమితులు అన్ని సమ సమితులేనా?

సమితులు-సంబంధాలు

- సమితులు అనే భావనను అభివృద్ధిపరిచిన జర్మన్ శాస్త్రవేత్త 'జార్జ్ కాంటర్'.
- జార్జ్‌కాంటర్‌ను 'సమితి శాస్త్ర పితామహుడు' అంటారు.

సమితి

సునిర్వచిత వస్తువుల సముదాయాన్ని సమితి అంటారు. ఇక్కడ వస్తువులు అంటే అంకెలు, అక్షరాలు, వ్యక్తులు కావచ్చు.

- సమితిలోని వస్తువులను 'కామా'లతో వేరుపరుస్తూ { } అనే కుండలీకరణం మధ్యలో ఉంచాలి.
- సమితులను సూచించడానికి సాధారణంగా A, B, C మొదలైన గుర్తులను ఉపయోగించాలి.

గమనిక: ఒక సమితిలో ఒక వస్తువు ఒకటి కంటే ఎక్కువ సార్లు పునరావృతమైతే అట్టి వస్తువులను ఒకేసారి గుణించాలి.

ఉదా:

A= {2, 4, 6, 8}

K= {a, e, i, o, u}

R= {O.Uలో పనిచేసే గణితశాస్త్ర అధ్యాపకులు}

1. **కింది వాటిలో ఏది సమితి?**

ఎ. ఒక తరగతిగదిలోని తెలివైన విద్యార్థులు

బి. కొన్ని వాస్తవ సంఖ్యలు

సి. ఇండియాలోని అందమైన యువకులు

డి. తెలంగాణ గుండా ప్రవహిస్తున్న నదులు

సమాధానం: డి

సమితులలో రకాలు (రూపాన్ని బట్టి)

1. **జాబితా రూపం/రోస్టర్ రూపం**

- సమితులలోని మూలకాలను ',' లతో వేరుపరుస్తూ { , } అనే కుండలీకరణం మధ్యలో ఉంచుతారు.

ఉదా:

ఆంగ్ల భాషలోని అచ్చుల సమితిని జాబితా రూపంలో కింది విధంగా రాయవచ్చు.

A= {a, e, i, o, u} – జాబితా రూపం/ రోస్టర్ రూపం

N = {1, 2, 3, 4, ...} – జాబితా రూపం

2. **లాక్షణిక రూపం/ నిర్మాణ రూపం**

- సమితిలోని మూలకాల మధ్యగల సామాన్య ధర్మం ఆధారంగా రాయడం జరుగుతుంది.

ఉదా:

A= {a, e, i, o, u} – జాబితా రూపం

A= {x/x అనేది ఆంగ్ల భాషలోని అచ్చు} – లాక్షణికరూపం

N = {1, 2, 3, 4, ...}

N= {x/xఅనేది ఒక సహజ సంఖ్య}

సంకేతాలు:

- ε అనే గుర్తును 'చెందును' (belongs to) అనే అర్థాన్ని సూచించుటకు వాడుతారు.
- ∉ అనే గుర్తును 'చెందదు' అనే అర్థాన్ని సూచించడానికి వాడుతారు.

ఉదా: X ={1,2,3,4,5}

3 అనే మూలకం X అనే సమితిలో ఉంది. దీనిని గుర్తుపరంగా 3εX గా రాస్తాం.

3 అనే మూలకం X అనే సమితిలో లేదు. కాబట్టి దీనిని గుర్తు పరంగా 6∉X గా రాస్తాం.

సమితులలో రకాలు – (మూలకాలను బట్టి)

1. **పరిమిత సమితి**

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య పరిమితమైతే దానిని పరిమిత సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది పరిమిత సమితి?

ఎ. A= $\{x/x\varepsilon Z, x^2 < 30\}$



బి. K= $\{x/x\varepsilon R, x^2 =1\}$

సి. R= {x/xεN, x+1=2}

డి. పైవన్నీ

సమాధానం: డి

2. **అపరిమిత సమితి**

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య అపరిమితమైతే ఆ సమితిని అపరిమిత సమితి అంటారు.

ఉదా:

N ={1,2,3,4, ...}

Z = {.......-3, -2, -1, 0, 1, 2, 3, ...}

W = {0, 1, 2, 3, ...}

3. శూన్య సమితి

- మూలకాలు లేని సమితిని శూన్య సమితి అంటారు. దీనిని Ø, { } లతో సూచిస్తారు.

ఉదా:

1. **కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?**

ఎ. {Ø} బి. {0} సి. Ø డి. పైవన్నీ

2. **కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?**

ఎ. A = {పదవ తరగతి ఫెయిలై ఇంటర్ చదివే విద్యార్థులు}

బి. K = {బాలికల కళాశాలలో చదివే బాలురుల సముదాయం}

సి. R= {x/x εN, x+2=2}

డి. పైవన్నీ

సమాధానాలు: 1-డి, 2-డి

కొన్ని ప్రత్యేక సమితులు

1. **ఏక మూలక సమితి**

- ఒక సమితిలో ఒకే ఒక మూలకం ఉన్న అట్టి సమితిని ఏక మూలక సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది ఏక మూలక సమితి.

ఎ. A = {భారతదేశ మహిళా రాష్ట్రపతుల సముదాయం} లేదా {ప్రతిభాపాటిల్}

బి. K = {సరి ప్రధాన సంఖ్యల సముదాయం} లేదా {0}

సి. R= $\{x/x \varepsilon N, x^2=4\}$

డి. పైవన్నీ

సమాధానం:డి

2. **విశ్వసమితి**

- ఒక ప్రత్యేక సందర్భంలో మూలకాలన్నింటిని కలిగిన సమితిని విశ్వసమితి అంటారు. దీనిని Ω లేదా μ లతో సూచిస్తారు.

ఉదా: μ= {10లోపు ప్రధాన సంఖ్యలను కలిగిన సమితి}

A = {2} = {సరిప్రధాన సంఖ్యల సమితి}

3. **సమ సమితులు**

- A సమితిలోని మూలకాలన్నీ B సమితిలో ఉంటూ, B సమితిలోని మూలకాలన్నీ A సమితిలో ఉంటే A, B లను సమ సమితులు అంటారు.

A, Bలు సమ సమితులైతే A=B అని రాస్తారు.

ఉదా-1:

A= {x/x అనేది follow అనే మాటలోని అక్షరం}

B= {x/x అనేది wolf అనే మాటలోని అక్షరం}

C= {f,o,w,l} లలో సమసమితులు [c]

వివరణ

- జాబితారూపం A = {f, o, l, w}
- జాబితారూపం B = {w, o, l, f}
- జాబితారూపం C = {f,o,w,l}

A = B = C లు సమ సమితులు అవుతాయి.

ఉదా-2:

E = {a, e, i, o, u}

F = {ఆంగ్లభాషలోని అచ్చులు}

వివరణ

E = {a, e, i, o, u}, F = {a, e, i, o, u}

E=F లు సమ సమితులు.

సమితుల కార్డినల్ సంఖ్య

- ఒక సమితిలోని మూలకాల సంఖ్యను ఆ సమితి కార్డినల్ సంఖ్య అంటారు.
- A సమితిలోని మూలకాల సంఖ్యను n(A)తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4} అయితే n(A) =4

1. K = {1, 2, 2, 3, 3, 4} అయితే n(A) =?

సమాధానం: K = {1, 2, 3, 4} = n(A) =4

2. R= {x/x ε mathematics} అయితే n(A) =8

ప్రశ్నలు

1. n(Ø) =

ఎ. 0 బి. 1 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

2. V= {X/X εQ, 0<X<2} అయితే n(V) =?

సమాధానం: n(V) = ∞

Reason: రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలు ఉంటాయి.

ప్రశ్నలు

1. B = {X/X εN, X+4 = 2} అయితే n(B) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: బి

వివరణ

x+4 = 4 N = {1, 2, 3, ...}

0+4 = 4 but 0 ∉N

n(B) = 0

2. C = {X/X εW, X+4 = 4} అయితే n(C) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

వివరణ

x+4 = 4

0+4 = 4 so that 0εN

w = {0, 1, 2, 3 ....}

n(c) = 1

3. F = {X/X εIR, X2 = 1} అయితే n(F) =

ఎ. 1 బి. 2 సి. 0 డి. ∞

సమాధానం: బి

వివరణ

F = {x/x εIR, x2 = 1} – లాక్షణిక రూపం

1εIR , 12 = 1 ; -1εIR, (-1)2 = 1

F = {1, -1}

n(F) = 2

4. **తుల్య సమితులు**

- A, B అనే రెండు పరిమిత సమితులలో మూలకాల సంఖ్య సమానమైతే వాటిని తుల్య సమితులు అంటారు.
- అంటే A, B ల మధ్య అన్వేక సాదృశ్యం ఉండాలి.
- A, B లు తుల్య సమితులైతే గుర్తు పరంగా A<——>B లేదా (A~B) తో సూచిస్తారు.

బీవీ రమణ
డైరెక్టర్
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
తాండూరు, వికారాబాద్
9441022571



ఉదా: A = {1, 2, 3, 4}, B = {a,b,c,d} అయితే n(A)=4, n(B) = 4

- n(A)= n(B)
- కావున A, Bలు తుల్య సమితులు.

A<———>B

గమనిక:

- సమ సమితులన్నీ తుల్య సమితులు. కానీ తుల్యసమితులు సమ సమితులు కానవసరం లేదు.

5. **ఉప సమితి**

- B సమితిలో ఉన్న ప్రతి మూలకం A సమితిలో ఉంటే B అనేది Aకు ఉపసమితి అవుతుంది.
- దీనిని గుర్తు పరంగా B⊂A

ఉదా:

1. A = {1, 2, 3, 4,5, 6}, B = {2, 4, 6}

B⊂A అవుతుంది.

2. B = {2, 4, 6}, B = {2, 4, 6}

B⊂A

గమనిక:

1. ప్రతి సమితి దానికదే ఉప సమితి.

A⊂A (పరావర్తన ధర్మం)

2. శూన్య సమితి ప్రతి సమితికి ఉపసమితి.

6. క్రమోప సమితి

- B⊂A, B≠A అయితే Bను Aకు క్రమోప సమితి అంటారు.

ఉదా:

A = {1, 2, 3, 4,5, 6}, B = {1, 3, 5}

B⊂A, B≠A

7. **ఉన్నత సమితి**

- B సమితి Aకు క్రమోపసమితి అయితే A సమితిని Bకి ఉన్నత సమితి అంటారు. దీనిని గుర్తుపరంగా A⊃B అని రాస్తారు.

ఉదా:

1. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3}

B⊃A, B≠A

B, Aకు క్రమోప సమితి.

A, Bకు ఉన్నత సమితి. A⊃B

2. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3, 4}

B⊂A, B=A

B, Aకు క్రమోప సమితి కాదు, ఉన్నత సమితి కాదు.

గమనిక:

1. A⊂B, B⊂A అయితే A=B అవుతుంది. దీనినే ప్రతి సౌష్టవ ధర్మం అంటారు.
2. A⊂B, B⊂C అయితే A⊂C అవుతుంది. దీనిని సంక్రమణ ధర్మం అంటారు.
3. A సమితిలోని మూలకాల సంఖ్య n అయితే.

i. ఉపసమితుల సంఖ్య $=2^n$

ii. శూన్యేతర ఉపసమితుల సంఖ్య = 2^n-1

iii. క్రమోప సమితుల సంఖ్య = 2^n-1

iv. శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = 2^n-2

సత్తుపల్లి

ntnews.com ntkhammam.com

విజయసాయి దేవాలయంలో అన్నదానం, పూజలు

సత్తుపల్లి రూరల్/పెనుబల్లి, జనవరి 4: మండలంలోని గౌరిగూడెం గ్రామంలోని శ్రీవిజయసాయి మందిరంలో గురువారం సాయిబాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీనివాసరెడ్డి – శ్రీలత దంపతులు అందించిన విరాళాలచే భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మందపాటి సత్యనారాయణ రెడ్డి (చిన్నబాబు), ప్రీతి, తన్వి, వెంకటకళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కాకర్లపల్లిలో గల అమృతసాయి ఆలయంలో గురువారం భక్తులు బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొద్దులగూడెం గ్రామానికి మాదల శ్రీనివాసరావు – పద్మావతి దంపతులు కుమార్తె కావ్యశ్రీ కుటుంబసభ్యులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయకమిటీ బాధ్యులు మట్టా రాఘవరావు, మోరంపూడి సత్యనారాయణ, స్వాతి, మోరంపూడి వెంకటేశ్వరరావు, కొప్పుల రమేష్, శారద, కంచర్ల రమేష్, సాళ్వా రామారావు, సుజాత, బండి శ్రీనివాసరావు, పద్మ, బేతిని జగన్మోహన్‌రావు, వెల్లటూరి భవాని, బలగాని రాఘవరావు, సత్యావతి, అర్చకులు వెల్లటూరి ప్రసాదాచారి, వెల్లటూరి ఉపేంద్రాచారి పాల్గొన్నారు.

రాజసాయి మందిరంలో అన్నదానం

పెనుబల్లి: వీఎం బంజరు ఉన్న శ్రీరాజసాయి మందిరంలో గురువారం అన్నదానం నిర్వహించారు. మండలంలోని పలువురు దాతలు అం దించిన విరాళాలచే సుమారు 500 మందికి అన్నదానం చేశారు. భక్తులు, వృద్ధులు, అనాథలు, వికలాంగులు అన్నదానంలో పాల్గొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఆలయకమిటీ నిర్వహకులు జెన్నారెడ్డి విజయ, నీలాపు ఉమారాణి, సుబ్రమ్మణ్యం, నర్సింహారెడ్డి, శ్రీను, నర్సింహారావులు ఏర్పాట్లు చేశారు.




పెనుబల్లి: అన్నదానం చేస్తున్న నిర్వాహకులు, సత్తుపల్లి రూరల్: అన్నదానం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

వధూవరులను ఆశీర్వదించిన దయానంద్



వేంసూరు, జనవరి 4: మండలంలోని అడసర్లపాడులో చర్చి పాస్టర్‌గా పనిచేస్తున్న ఏరువా దుర్గారావు (ఇషాక్), సత్యావతి దంపతుల తనయుడైన నూతన వధూవరులు రవికుమార్, కళ్యాణి దంపతులను గురువారం దిశ జిల్లా కమిటీ సభ్యుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆయన వెంట సర్పంచ్ గాదె వెంకటరమణ, టీఆర్‌ఎస్ నాయకులు గాదె శ్రీనివాసరావు, దొడ్డా చెన్నకేశవరెడ్డి, దొడ్డా వెంకటకృష్ణారెడ్డి, బండి వెంకటేశ్వరరెడ్డి, ఎం.సురేష్, కోటగిరి సుధాకర్, రావి సత్యనారాయణ తదితరులున్నారు.

క్రైస్తవులకు అండగా ఉంటా – మట్టా



మాట్లాడుతున్న మట్టా దయానంద్

సత్తుపల్లి, నమస్తే తెలంగాణ, జనవరి 4: క్రైస్తవ సోదరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని దిశ జిల్లా కమిటీ సభ్యుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ అన్నారు. గురువారం మసీదు రోడ్డులోని చర్చిలో జరిగిన నియోజకవర్గ పాస్టర్ల సమావేశానికి ఆయన హాజరై క్రైస్తవుల విషయంలో ఎప్పుడూ ముందుంటానని, నియోజకవర్గం మొత్తం ప్రతి క్రైస్తవునికి ఉచిత వైద్యం అందిస్తానన్నారు. 1500 ఉచిత హెల్త్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ జాతీయ కోఆర్డినేటర్ అలవాల కరుణాకర్, నందికోల యాకూబ్, వరప్రసాద్, రవికిరణ్, ఏసుపాదం, ప్రభాకర్, మహిమాకర్, దానియేలు, ఆదిత్య, శ్యాంసన్, మాథ్యూస్, జయరాజు పాల్గొన్నారు.

రేపు మండల పరిషత్ సమావేశం

తల్లాడ, జనవరి 4: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం మధ్యాహ్నం 2 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో గడచిన మూడు నెలల కాలంలో జరిగిన అభివృద్ధి గురించి చర్చిస్తారని తెలిపారు. ఈసమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్‌సభ్యులు, జడ్పీటీసీ, సర్పంచ్‌లు, అధికారులు హాజరుకావాలని కోరారు. మండలస్థాయి తమతమ నివేదికలతో హాజరుకావాలని తెలిపారు.

ప్రసాదరెడ్డి దశదిన కర్మలో పాల్గొన్న మట్టా



ప్రసాదరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దయానంద్

వేంసూరు: వైస్ ఎంపీపీ అట్లూరి సత్యనారాయణ రెడ్డి సోదరుడు అట్లూరి ప్రసాదరెడ్డి ఇటీవల మృతి చెందగా గురువారం ఆయన దశదినకర్మలో దిశ జిల్లా కమిటీ సభ్యుడు మట్టా దయానంద్, ఎంపీపీ మోటపోతుల జగన్నాథం, జడ్పీటీసీ గుగులోతు భా షానాయక్‌లు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్ది జగన్మోహన్ రావు, ఉపాధ్యక్షులు మందపాటి వేణుగోపాల్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పాలా నర్సారెడ్డి, ఆత్మ డైరెక్టర్ మేడా రమేష్, సర్పంచ్‌లు తక్కెళ్ళపాటి గోపాలకృష్ణ, గాయం రాంబాబు, నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, మందపాటి కేశవ రెడ్డి, ఎంపీటీసీ చల్లా కేశవరెడ్డి, ఈవోఆర్డీ బి.అశోక్ తదితరులున్నారు.

పంటల అవసరాలకే నీటిని వాడుకోవాలి



మాట్లాడుతున్న పసుమర్తి చందర్‌రావు

కల్లూరు, జనవరి 4: రైతులు తమ పంటల అవసరాలకు తగినంత నీటిని మాత్రమే వాడుకోవాలని వ్యవసాయ విస్తరణాధికారులు కే.నరేష్, ఎస్‌కే.హుస్సేన్ సాహెబ్‌లు అన్నారు. మండలంలోని బత్తులపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆటోస్టార్టర్ల తొలగింపుపై గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటోస్టార్టర్లను తొలగించుకోవాలని, ఆరుతడి పద్ధతులలో పంట సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించడమే కాకుండా భూగర్భజలాలు కాపాడుకోవచ్చునని, సూక్ష్మపోషక లోపాలు అధిగమించవచ్చునన్నారు. జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు పసుమర్తి చందర్ రావు మాట్లాడుతూ రైతులు ఆటోస్టార్టర్లను తొలగించుకుని కెపాసిటర్లు అమర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ లక్కినేని రఘు, గ్రామ కోఆర్డినేటర్ హనిమిరెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పల ఇరుముడి



తల్లాడ, జనవరి 4: స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో గురువారం అయ్యప్పమాల దారుల ఇరుముడి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురుస్వామి నదిబిపాటి ప్రసాదశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడి కట్టారు. అయ్యప్పస్వామి నామస్మరణతో కల్యాణ మండపం మార్మోగింది. అనంతరం అయ్యప్పస్వాములు వెంకటేశ్వరస్వామి ఆలయం, శివాలయానికి వెళ్లి పూజలు చేశారు. కార్యక్రమంలో పెరిక నాగేశ్వరరావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, శ్రీనివాసరాజు, తదితరులు ఉన్నారు.

శ్మశాన వాటికలో చెట్లను తొలగించిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు



కల్లూరు, జనవరి 4: కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం మండలంలోని చెన్నూరు గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా హరిజనవాడలోని శ్మశాన వాటికలో పెరిగిన తుమ్మ చెట్లను, ఇతర ముళ్ళ చెట్లను తొలగించి శుభ్రపరిచారు. అదే విధంగా పంటపొలాలకు నీరందించే ఎన్ఎస్పీ కాలువ చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలను తొలగించారు. శిబిరంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కుతుంబాక శ్రీనివాసరావు, ఎన్‌ఎస్‌ఎస్ పీడీ అతహార్ అలీ, పాఠశాల హెచ్‌ఎం కృష్ణయ్య, అధ్యాపకులు బీ.వీరభద్రం, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల్లో ఈపాస్ యంత్రాలు ప్రారంభం



రేషన్ ఈపాస్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీఓ

పెనుబల్లి, జనవరి 4: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఈపాస్ యంత్రాలను కల్లూరు ఆర్డీవో కుముదిని సింగ్ గురువారం ప్రారంభించారు. మండలంలోని టేకులపల్లి రేషన్‌దుకాణంలో లబ్ధిదారులకు ఆమె అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు చెందిన నిత్యావసర వస్తువులు అక్రమాలకు గురి కాకుండా కట్టడి చేసేందుకు ఈయంత్రాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. నేరుగా ప్రజలకు చెందాల్సిన సరుకులను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ తుమాటి శ్రీనివాసరావు, సివిల్ సప్లై డీటీ శ్రీరాములు, డీలర్లు రాజు, రామారావు, పాషా పాల్గొన్నారు.

రిటైర్డు రెవెన్యూ ఉద్యోగి మృతి

తల్లాడ, జనవరి 4: మండలంలోని అన్నారుగూడెంకు చెందిన రిటైర్డు రెవెన్యూ ఉద్యోగి షేక్ ఉద్దండు(65) గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మృతదేహాన్ని రిటైర్డు ఉద్యోగుల అసోసియేషన్ మండల అధ్యక్షుడు బాజోజు శేషభూషణం, పడాల మోహన్‌రావు, వీడీసీ చైర్మన్ దొడ్డా శ్రీనివాసరావు, మాజీఎంపీటీసీ గోవిందు శ్రీను, విశ్వభారతి విద్యాలయం కరస్పాండెంట్ లగడపాటి నెహ్రు సందర్శించి ఉద్దండుకు నివాళులర్పించారు. ఈయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు

తల్లాడ: రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటన గురువారం రాత్రి మండలంలోని అన్నారుగూడెంలో చోటు చేసుకుంది. అన్నారుగూడెంకు చెందిన హోటల్ నిర్వాహకుడు షేక్ అబ్దుల్‌నబీ నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. అతనికి తీవ్రగాయాలు కావడంతో స్థానికులు 108 వాహనంలో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

దాతల సహకారం అభినందనీయం: ఎంఈఓ



విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్న దాతలు

తల్లాడ, జనవరి 4: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దాతల సహకారం అభినందనీయమని ఎంఈవో దామోదరప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురానికి చెందిన కందుల కృష్ణప్రణీత్ జ్ఞాపకార్థం ఆయన తల్లిదండ్రులు కందుల దుర్గాప్రసాదరావు, ఉషారాణిలు విద్యార్థులకు అల్పాహారం కోసం రూ.12 వేలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు మాదినేని నరసింహారావు దాతలను ప్రోత్సహించి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులు దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలని తెలిపారు. పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దొడ్డా నిర్మల, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమార్, ఎస్ఎంసీ చైర్మన్ తిగుళ్ల బసవయ్య, ఉపాధ్యాయులు పులి వెంకటేశ్వర్లు, రాజకుమారి, కృపానందం, అరుణ, అంజనాదేవి, ప్రసాదరావు పాల్గొన్నారు.

స్వచ్ఛ సత్తుపల్లిని నిర్మిద్దాం: చైర్‌పర్సన్



సత్తుపల్లి టౌన్: చేయి, చేయి కలిపి.. స్వచ్ఛ సత్తుపల్లిని నిర్మిద్దామని నగరపంచాయతీ చైర్‌పర్సన్ దొడ్డాకుల స్వాతి గోపాలరావు గురువారం అన్నారు. నగరపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వేక్షణ్ – 2018 అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో సత్తుపల్లి పట్టణ కీర్తిని చాటేందుకు అందరూ భాగస్వాములు కావాలని, స్వయం సహాయక సంఘాలు ఇంటింటికి వెళ్ళి మహిళలకు స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన కల్పించాలన్నారు. కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 8న కేంద్ర బృందం సత్తుపల్లిలో పర్యటించి ప్రజల అభిప్రాయాలు తీసుకుంటారన్నారు. తహసీల్దార్ దొడ్డా పుల్లయ్య మాట్లాడుతూ సత్తుపల్లి మున్సిపాలిటీకి ఎన్ని ఎక్కువ మార్కులు వస్తే అంత మంచి ర్యాంకు వస్తుందని, ఇతర పట్టణాలతో పోల్చితే సత్తుపల్లి చాలా సుందరంగా ఉందని, కేంద్ర బృందానికి సత్తుపల్లి మహిళలంతా వివరించేందుకు ముందుండాలన్నారు. కార్యక్రమంలో నగరపంచాయతీ వైస్ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, కౌన్సిలర్లు కూసంపూడి మహేశ్, అద్దంకి అనిల్, మెప్మా సీఆర్పీ ప్రసాద్, టెక్నికల్ అధికారి సురేష్, నగరపంచాయితీ సిబ్బంది రాములు, రవి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు తోటకూర లక్ష్మీ, రిసోర్స్ పర్సన్లు, స్వయం సహాయక సంఘాలు పాల్గొన్నారు.

కేజీబీవీల్లో క్వాలిటీ వాటర్

- రూ.లక్ష వ్యయంతో ఆర్ఓ ప్లాంట్ల ఏర్పాటు
- వారంలో అందుబాటులోకి గీజర్లు
- ఇప్పటికే నాణ్యమైన బోధన.. రుచికరమైన మెనూ
- బాలికా విద్య పటిష్టతకు ప్రభుత్వం కృషి
- హర్షం వ్యక్తం చేస్తున్న బాలికలు

ఖమ్మం ఎడ్యుకేషన్:
కేజీబీవీల్లో చదివే బాలికలకు నాణ్యమైన విద్యా బోధన, రుచి కరమైన మెనూ, మౌలిక సదుపాయాలు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తోంది. అదే విధంగా విద్యార్థినుల ఆరోగ్యానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ఇందులో భాగంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఆర్‌వో (నీటి శుద్ధీకరణ)ప్లాంట్లను ఏర్పాటు చేస్తోంది. చలికాలంలో బాలికలు చన్నీటితో స్నానం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం మానవత దృక్పథంతో ఆలోచించి ప్రతీ కేజీబీవీలో వేడినీళ్లకోసం గ్రీజర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.


వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంఈఓ శ్రీనివాస్ (ఫైల్)

ప్రారంభమైన ఆర్‌వో ప్లాంట్లు..

రూ. లక్ష్య వ్యయంతో ఆర్ఓ(రివర్స్ ఓస్మోసిస్) వా టర్ ప్లాంట్లను ప్రతి కేజీబీవీల్లో అందించారు. తాగునీటి నుంచి పెద్ద కణాలను తొలగించడానికి, కంటికి కనిపించని బ్యాక్టీరియా వంటి క్రిమిని తీసేసి నాణ్యతతో కూడిన నీరును సరఫరా చేస్తుంది. ప్రస్తుతం గృహోపకరాణాల్లో వినియోగించే మినరల్ వాటర్ కిట్ లాంటి వాటిల్లోనే విద్యార్థినులందరికీ సరిపడేలా పెద్ద కిట్‌లను పంపిణీ చేశారు. ఒక్కసారి మిషన్ పనిచేయడం ప్రారంభించగానే 50లీటర్ల పై చిలుకు నీరు నిరంతరాయంగా వస్తుంది. ఈ దశలో నీరు స్వచ్ఛతగా మారేందుకు కిట్‌లలో అన్ని అత్యాధునికి పరికరాలనే వినియోగించారు. మూడు ఫిల్టర్‌లలో నుంచి నీరు శుభ్రపడి చివరకు స్వచ్ఛమైన నీరును అందిస్తుంది. ఆర్ఓ ప్లాంట్ల కిట్‌లతో పాటు ఒక్కో కేజీబీవీకి 50కి పైగా 20 లీటర్ల సామర్థ్యం ఉన్న క్యాన్లను సరఫరా చేసింది. మిషను నడుస్తున్న సమయంలో విద్యార్థినులకు అవసరాల నిమిత్తం ఆయా క్యాన్లలో నీటిని నిల్వ చేయనున్నారు.

2537 మంది విద్యార్థినులకు లబ్ధి..

ఖమ్మం జిల్లాలోని కేజీబీవీల్లోని విద్యార్థుల వివరాల ప్రకారం బోనకల్‌లో 188 మంది,చింతకానిలో–194, కామేపల్లిలో–125, అర్బన్‌లో–197,కొణిజర్లలో–200, ముదిగొండలో–188, పెనుబల్లిలో–197, తిరుమలాయపాలెంలో–200, ఏన్కూర్ లో–199,ఎర్రుపాలెంలో–200, ఖమ్మం రూరల్‌లో–200, కూసుమంచిలో–197, సింగరేణిలో–187, రఘునాథపాలెంలో–65 మంది మొత్తం 2,537 మంది విద్యార్థినులకు స్వచ్ఛమైన మంచినీరు అందనుంది.

వేడినీళ్ల కోసం గీజర్లు...

విద్యార్థినుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్న ప్రభుత్వం ఇటీవల కేజీబీవీల్లో పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్లతో డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థినులకు అవసరమైన సంక్షేమ చర్యలను చర్చించారు. చర్చించిన క్షణాల్లోనే వాటి అనుమతులు వచ్చేశాయి. ఈ సమావేశంలో గ్రీజర్లు అందజేయనున్నట్లు ప్రకటించిన మంత్రి, విద్యాశాఖాధికారులు వాటిని క్షేత్రస్థాయిలో కేజీబీవీలకు చేర్చడంలో అదే స్థాయి వేగాన్ని చూపారు. అధికారుల ఆదేశాలతో సంబంధిత సంస్థలకు ఆదేశాలు ఇవ్వడం వాటి నుంచి ఉత్తమైన వాటిని ఎంపిక చేయడం చకాచకా జరిగిపోయాయి. ఎలాంటి అవరోధాలు లేకుండా ఉండేలా 25 లీటర్లు పై బడిన గ్రీజర్లను వారం రోజుల్లోనే కేజీబీవీల్లో అమర్చనున్నారు. విద్యా ర్థినులు చలి కాలంలో వేడి నీళ్లతో స్నానం చేయనున్నారు.

పూర్తి స్థాయి పర్యవేక్షణ...

విద్యార్థినులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వం అదే స్థాయిలో వారి భవిష్యత్ కోరకు ప్రణాళికలు రచిస్తోంది. ప్రతి విద్యా ర్థినికి నాణ్యతతో కూడిన విద్యను అందించడంలో ప్రథమంగా ఉపాధ్యాయినుల భాగస్వామ్యంతో ఉత్తమ బోధనతో పాటు స్టడి అవర్స్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. విద్యార్థినులతో పాటు ప్రతి రోజు రాత్రి వేళల్లో చదివించేందుకు వీలుగా రోజుకి ఒక టీచర్ విధులు నిర్వర్తిన్నారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షలంటే భయం పోయే విధంగా వారికి మోటి వేషన్ తరగతులను ఏర్పాటు చేస్తున్నారు. తరగతి గదిలో సైతం విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. విద్యార్థినుల ప్రగతిని సమీక్షించడంతో పాటు వారు ఏఏ సబ్జెక్ట్‌లలో ప్రతిభ కనబర్చలేక పోతున్నారో గుర్తించి వారిని ఆయా సబ్జెక్ట్‌లల్లో సన్నద్ధం చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి.


మినరల్ వాటర్ క్యాన్లలో పడుతున్న ఎస్ఓ శ్రీదేవి (ఫైల్)

రైతన్నలకు అందుబాటులోకి బాడుగు కేంద్రాలు

జిల్లాకు 171 ట్రాక్టర్‌లు మంజూరు

బడ్జెట్ కేటాయింపుకు ప్రతిపాదనలు సిద్ధం

కొత్తగూడెం నమస్తేతెలంగాణ : వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ ద్వారా రైతులు మరింత ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా వ్యవసాయ పనిముట్టను అందుబాటులోకి తెచ్చింది. రైతులకు వ్యవసాయానికి అందుబాటులోకి కస్టమ్స్ హైరింగ్ సెంటర్స్ (బాడుగు కేంద్రాలు) త్వరలో అందుబాటులోకి రానున్నాయి. ఈ మేరకు వ్యవసాయ పరికరాలకు గాను ఈ ఏడాదికి రూ. 6.02 కోట్ల నిధులు కేటాయిస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. కొత్తగా కేటాయించే నూతన బడ్జెట్‌లో ఈ నిధులు మంజూరు కానున్నాయి. జిల్లాలో 2010 మంది రైతులు దఖాస్తులు చేసుకోగా వారిలో ఎస్సీ, ఎస్టీ, జనరల్ పరంగా నిబంధనల ప్రకారం ఆ యూనిట్లను కేటాయించనున్నారు. దానికి గానూ వ్యవసాయ శాఖ నిబంధనలను రైతులకు ముందుగానే తెలియజేసింది. జిల్లాకు మంజూరైన ట్రాక్టర్ రోటావేటర్‌తో కలిపి ఈ యూనిట్ ఉండనుంది. ఇవి ఎస్సీలకు 12, ఎస్టీలకు 7 మిగతావి ఇతర రైతులకు అందజేయనున్నారు. ఇతరులకు 50 శాతం సబ్సిడీ ఇస్తుండగా ఎస్సీ, ఎస్టీలకు 95 శాతం సబ్సిడీ ఇచ్చేందుకు నిబంధనలు రూపొందించారు. నిబంధనలు ప్రకారం అర్హులైన రైతులను గుర్తించి మండలాల మండలాల వారీగా ఎంపిక చేస్తారు. వచ్చే నెలకల్లా సిద్ధమైన జాబితాలో అర్హులైన వారికి ట్రాక్టర్లు పంపిణీ చేస్తారు. మన జిల్లాకు 171 ట్రాక్టర్లు మంజూరయ్యాయి.

50 శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు...

సాగు చేసే రైతులకు వ్యవసాయ పరికరాలు 50 శాతం సబ్సిడీతో ఇవ్వనున్నారు. ఎస్టీ, ఎస్సీలకు 95 శాతం అంటే వారికి రూ.6.65 లక్షలు సబ్సిడీ ఇస్తారు. ఐదు లక్షలు దాటిన సబ్సిడీకి గ్రూప్ ద్వారా ట్రాక్టర్‌లు ఇవ్వనున్నారు. 50 శాతం సబ్సిడీ ఇచ్చే రైతులకు రూ 3.50 లక్షలు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించారు. ఎంపిక కమిటీలో మండల స్థాయిలో వ్యవసాధికారి, తహసీల్దార్, ఎంపీడీఓ సభ్యులుగా ఉంటారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. జిల్లా స్థాయి కమిటీ ఫైనల్ జాబితాను తయారు చేస్తారు. యూనిట్ కోసం దరఖాస్తు చేసిన రైతులకు కనీసం 2.50 ఎకరాలు భూమి కలిగి ఉండాలి, చిన్న ట్రాక్టర్ల కోసం దరఖాస్తు చేసిన వారు ఎకరం పొలం కలిగి ఉండాలి.

బడ్జెట్ రాగానే యూనిట్‌లు పంపిణీ ..



కొత్త సంవత్సరంలో యాంత్రీకరణ కోసం బడ్జెట్ ఇస్తున్నారు. అర్హులైన లబ్ధిదారులకు ట్రాక్టర్లు మంజూరు చేస్తారు. జిల్లా వ్యవసాయాధికారి పర్యవేక్షణలో వాటిని పంపిణీ చేయడం జరుగుతుంది. 50 శాతం సబ్సిడీ ద్వారా వాటిని అందజేయనున్నారు. మండల స్థాయి నుండి జాబితా తయారు చేసాం. జిల్లా కమిటీ ఫైనల్ చేస్తుంది. త్వరలో రైతులకు ట్రాక్టర్లు పంపిణీ చేస్తారు.

–కరుణశ్రీ ఏడీఏ కొత్తగూడెం

వన్నె తగ్గని ఏరియా ఆసుపత్రి

ఇల్లెందు నమస్తే తెలంగాణ :

ఇల్లెందు ఏరియా ఆసుపత్రికి ఇంకా వన్నె తగ్గలేదు. ప్రతీ రోజు 150 మందికి ఓపీ వైద్యసేవలందిస్తున్నారు. 20 పడకలు ఉన్న ఈ ఆసుపత్రిలో కావాల్సిన వైద్యసేవలను రోగులకు అందజేస్తున్నారు. సింగరేణిలో మొట్టమొదట ఆసుపత్రిగా ఇల్లెందు ఆసుపత్రి ప్రసిద్ధికెక్కింది. నాడు బ్రిటీష్ అధికారులు ఈ ఆసుపత్రిని ప్రారంభించినట్లు సింగరేణి అధికారులు చెబుతున్నారు. సింగరేణి బొగ్గుగనులకు ఇల్లెందు ఏరియా పుట్టినిల్లు కావడంతో మొట్టమొదటగా ఇల్లెందులోనే ఈ ఆసుపత్రిని బ్రిటీష్ అధికారులు ప్రారంభించారు. అప్పుడు కార్మికుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని డెబ్బై పడకల ఆసుపత్రిని ప్రారంభించారు. నలభై మంది డాక్టర్లు, అధునాతన పరికరాలు, కార్మికులకు అనుగుణంగా సిబ్బంది, అవకాశాలు పుష్కలంగా ఉండేవి. ఆ తరువాత కాలంలో ఆసుపత్రి కుదిస్తూ వచ్చింది. ఉమ్మడి రాష్ట్రం వలస పాలకుల హయాంలో కుదించబడుతూ వచ్చింది. 70 పడకల ఆసుపత్రి యాభైకి, 50 పడకల ఆసుపత్రి 30, 30 పడకల ఆసుపత్రి ఇరవైకి కుదించబడుతూ వచ్చింది. ఇటీవల 21 మైన్ మూతపడిన నేపథ్యంలో ఆసుపత్రిని ఎత్తివేస్తారనే ప్రచారం జరిగింది. మూతపడిన మైన్‌ను తెలంగాణ ప్రభుత్వం రీ ఓపెనింగ్ చేసింది. ఆసుపత్రిని ఎత్తివేస్తారని ప్రచారం జరిగినా కూడా యథావిధిగా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఫలితంగా 20 పడకల ఆసుపత్రిలో వైద్యసేవలందుతున్నాయి. ప్రతీ రోజు 150 మంది ఓపీ (ఔట్‌పేషంట్లకు) వైద్యసేవలందిస్తున్నారు. అదే విధంగా 20 పడకల ఆసుపత్రిలో ఇన్ పేషెంట్లుగా ఉండే వారికి పాలతో పాటు టిఫిన్, రెండు పూట్ల భోజనాన్ని అందిస్తున్నారు.



నిరంతర వైద్యసేవలు

నిరంతరంగా వైద్యసేవలను అందిస్తాం. ఎల్లవేళలా వైద్యసేవలందించేందుకు సిబ్బంది సరిపడా ఉన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు, మిగతా వ్యాధులతో బాధపడే వారిని ఇన్‌పేషెంట్లుగా చేర్చుకుంటున్నాం. వారికి టిఫిన్‌తో పాటు భోజన వసతిని కల్పిస్తున్నాం. ఉచిత మందులను అందజేస్తున్నాం. ఇటీవల మైన్స్‌పై కార్మికులకు వివిధ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నాం. వ్యాధులు వచ్చే ముందు మనిషిలోని రుగ్మతల్లో మార్పు వస్తుందని, ఇలాంటివి ఉంటే వెంటనే వ్యాధి నిర్ధారణ చేయించుకోవాలని సూచిస్తున్నాం. అందుకు సంబంధించిన మందులు ఇచ్చేందుకు రోగిని సమాయత్తం చేస్తున్నాం. ఇటీవల వివిధ వ్యాధులకు సంబంధించిన మందులు, వైద్యసేవలు ఏరియా ఆసుపత్రిలో ఉండడం అభినందనీయం.

–ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నేరుళ్ల, ఇల్లెందు ఏరియా

వ్యాధులపై అవగాహన కల్పిస్తూ..

వివిధ వ్యాధులపై మైన్స్ డిపార్ట్‌మెంట్ల వద్ద ఏరియా ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్లు అవగాహన కల్పిస్తున్నారు. అంతర్జాతీయ డయాబెటిక్స్, అంతర్జాతీయ ఎయిడ్స్ తదితర అంతర్జాతీయ దినోత్సవ వ్యాధులపై కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఒకవేళ వ్యాధి నిర్ధారణ జరిగితే వారిలో మనోస్థైర్యం కల్పించి అవగాహన కల్పించడం జరుగుతుంది. అదే విధంగా కార్మికులతో పాటు, కార్మికుల కుటుంబాలతో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు. షుగరు, బీపీ, కండరాల నొప్పులు, మూత్రపిండాల వ్యాధి, గుండెజబ్బులు, మెదడుకు సంబంధించిన వ్యాధులు , వెన్నెముక నొప్పి, అస్తమా, టీబీ తదితర దీర్ఘకాలిక వ్యాధుల పట్ల కార్మికులకు రోజువారి అవగాహనతో పాటు వారికి కావాల్సిన మందులు, చికిత్సలను ఏరియా ఆసుపత్రి అందజేస్తుంది. కార్మికులతో పాటు రిటైర్డ్ కార్మికులు, కార్మిక కుటుంబాలు, పరిసర ప్రాంతాల వారికి ఎటువంటి జబ్బు చేసినా ఆసుపత్రిలో అన్ని విధాలుగా వసతులు కల్పించి వైద్యాన్ని అందజేస్తున్నారు.



- ప్రతీ రోజు 150 మందికి ఓపీ సేవలు
- 20 పడకల ఇన్‌పెషెంట్లకు టిఫిన్, రెండు పూటలా భోజనం
- వివిధ వ్యాధులపై కార్మికులను చైతన్యవంతం చేస్తున్న సిబ్బంది

ప్రారంభమైందెప్పుడు..

బ్రిటీష్ పాలకులు 1938లో ఇక్కడ ఆసుపత్రిని ప్రారంభించారు. బొగ్గు పుట్టింది ఇక్కడే కనుక మొదటి ఆసుపత్రిని ఇక్కడే ప్రారంభించారు. అప్పుడు ప్రారంభమయ్యే మైన్స్‌ను దృష్టిలో పెట్టుకొని ఏరియా ఆసుపత్రిలో బ్రిటీష్ పాలకులు అన్ని సౌకర్యాలు కల్పించారు. 1998కి ముందు ఇల్లెందు ఏరియాలో పదివేల మంది కార్మికులున్నారు. 40వేల కార్మిక కుటుంబాలు ఉండేవి. నాటి పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని యాజమాన్యం 24,21ఏరియాలతో పాటు జేకే కాలనీలలో మూడు డిస్పెన్సరీలను ఏర్పాటు చేశారు. రానురాను 24,21లో ఉన్న డిస్పెన్సరీలు మూతబడ్డాయి. ప్రస్తుతం జేకే డిస్పెన్సరి కొనసాగుతుంది. నాటి నుండి నేటి వరకు అన్ని వైద్యసేవలను ఏరియా ఆసుపత్రి అందిస్తూ వస్తుంది. ఏదైనా సర్జరీ అయితేనే తప్పా మిగతావన్ని ఇక్కడే జరుగుతున్నాయి. ల్యాబ్‌లో రక్తపరీక్షలు అన్ని చేయబడుతున్నాయి. అత్యవసరమనుకున్న వైద్యం, సర్జరీలకే మెయిన్ హాస్పిటల్‌కు రిఫర్ చేస్తున్నారు. ఏరియా ఆసుపత్రి పరిధిలో మూడు అంబులెన్స్‌లు సిద్ధంగా ఉన్నాయి. ఏదైనా అత్యవసర వైద్యం అందించాలంటే వెంటనే మెయిన్ హాస్పిటల్‌కు రోగులను తరలించే విధంగా అందుబాటులో మూడు అంబులెన్స్‌లు ఉంచారు.

ఆన్‌లైన్‌లో అంగన్‌వాడీ సేవలు

- కేంద్రాలను జియో ట్యాగింగ్ చేసేందుకు ఏర్పాట్లు..
- ఆరోగ్యలక్ష్మి పథకం నిర్వాహణ నిధుల పెంపు
- మాతా, శిశు సంరక్షణకు మరిన్ని చర్యలు
- మెరుగైన వసతుల కల్పనకు ప్రభుత్వ చర్యలు

మామిళ్లగూడెం: అంగన్ వాడీ కేంద్రాలలో అమలు చేసే పథకాలలో పారదర్శకత పెంచేందుకు, క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందు కుగాను సర్కార్ చర్యలను వేగవంతం చేసింది. అంగన్‌వాడీ కేంద్రాలలో అక్రమాలు ఎక్కువగా జరుగుతున్నాయనే వాదనకు చెక్ పెట్టేందకు గాను తెలంగాణ ప్రభుత్వం సరికొత్త నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగానే మొత్తం అంగన్‌వాడీ వ్యవస్థను జియో ట్యాంగింగ్ పరిధిలోకి తీసుకరావాలనే ఆలోచన చేసింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని అంగన్‌వాడీ భవనాలతో పాటు కేంద్రంలోని టీచర్, ఆయా, పిల్లలు, గర్భిణులు, బాలింతల ఫొటోలను తీసి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయనున్నారు. అంతే కాకుండా కేంద్రానికి ఏఏ సరుకులు వస్తున్నాయి. ఏ రోజు ఎంత స్టాక్ ఉంది అనే వివరాలు సైతం పొందుపరచనున్నారు. ప్రధానంగా ఆరోగ్య లక్ష్మి పథకంలో పిల్లలకు, ఇతర లబ్ధిదారులకు అందించే పోషక పదార్థాలు పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలు వినబడుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. జియోట్యాగింగ్‌తో కేంద్రానికి వస్తున్న వారి సంఖ్య పక్కాగా తెలుసుకునేందుకు అవకాశముంటుందని అధికారులు పేర్కొంటున్నారు. ఒకవైపు పథకాల అమలు పట్ల పటిష్ట చర్యలు చేపడుతున్న తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య లక్ష్మి పథకం నిర్వహణకు సంబంధించి నిధుల పెంపును సైతం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాలు సక్రమంగా వారికి అందాలనే ఉద్దేశంతో ఆన్ లైన్ విధానం అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పలు దఫాలుగా రాష్ట్ర స్థాయి అధికారులు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులకు ఈ నిర్వహణపై అవగాహన కల్పించడం జరిగింది. పట్టణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు ఎక్కడ ఉంటాయో తెలుసుకునేందుకు ఈ జియోట్యాగింగ్ విధానం ఎంతగానో ఉపయోగపడనుంది. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం కేంద్రాలకు పోషక పదార్థాలు ఏ సమయంలో పంపిణీ అవుతున్నాయి, ఎంత మొత్తంలో స్టాక్ ఉంటుందో తెలుసు కునేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని ఐసీడీఎస్ అధికారులు పేర్కొంటు న్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే లబ్ధిదారుల జాబితాను ఏరోజుకు ఆరోజు ఆన్‌లైన్‌లో పొందుపర్చడం ద్వారా ఉన్నతాధికారులకు పక్కా సమాచారం అంద నుంది. ఆయా సెక్టార్‌లోని పర్యవేక్షకులు ప్రతి రోజు ఏఏ కేంద్రాలను సందర్శి స్తున్నారు, ఆ సందర్శనలో ఎలాంటి విషయాలు వెలుగులోకి వచ్చాయి అనే విషయాలు సైతం జియోట్యాగింగ్‌లో ప్రతి రోజు పొందుపర్చనున్నారు. దీంతో సెక్టార్ పర్యవేక్షకులు పనితీరును అధ్యయనం చేయడమే కాకుండా కేంద్రాలకు సంబంధించిన పూర్తి వివరాలు రాష్ట్ర స్థాయి అధికారులకు తెలిసే అవకాశముంది. ఈ నెల చివరి వరకు జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలను, పిల్లలు, లబ్ధిదారుల ఫొటోలను జియోట్యాగింగ్ చేయనున్నారు.

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 1.896 కేంద్రాలకు జియో ట్యాగింగ్

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న మొత్తం 1.896 కేంద్రాలను జియో ట్యాగింగ్ చేయనున్నారు. జిల్లా విభజన తరువాత ప్రస్తుతం ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్, తిరుమలయపాలెం, మధిర, కల్లూరు, కామేపల్లి, సత్తుపల్లి, ప్రాజెక్టులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తం సుమారు 85 వేల మంది లబ్ధిదారులు ఉన్నారు. ఆరు నెలల నుంచి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, 64, 463 మంది ఉండగా, గర్భిణులు, బాలింతలు కలిపి 21,236 మంది ఉన్నారు. కేంద్రాలకు వచ్చే చినారులకు బాలామృతం అందిస్తుంగా, ప్రీస్కూల్ పిల్లలు, గర్భిణులు, బాలింతల కోసం ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా మధ్యాహన్నం భోజనం అందించడం జరుగతుంది. ప్రతి రోజు రుచికరమైన భోజనంతోపాటు 200 గ్రామలు పాలు, కోడిగుడ్డును సైతం అందజేయడం జరుగతుంది. అయితే పోషక పదార్థాలు లబ్ధిదారులకు అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కేంద్రాలను జియో ట్యాగింగ్ చేయాలని నిర్ణయంచింది. కోడి గుడ్ల పంపిణీ పారదర్శకత కోసం ఇప్పటికే ప్రత్యేక యాప్‌ను తీసుకరావడం జరిగింది. దీంతో కేంద్రాలలో పని చేస్తున్న టీచర్ల మొబైల్‌లకు వచ్చే ఓటీపీ ఆధారంగానే సదరు కాంట్రాక్టర్లు గుడ్లను పంపిణీ చేస్తున్నారు. అయితే ఇక నుంచి కేంద్రాలకు వచ్చే చిన్నారులు, లబ్ధిదారుల ఫొటోలు సైతం ప్రతి రోజు జియో ట్యాగింగ్ చేయనున్నారు. తొలివిడతలో స్మార్ట్ ఫోన్ కలిగిన సూపర్‌వైజర్ కాని, టీచర్లు కాని భవనాలను, చిన్నారుల, లబ్ధిదారుల ఫొటోలోను పొందుపరచనున్నారు. ఇందు కోసం ప్రత్యేకంగా ఓ యాప్‌ను తయారు చేయడం జరిగింది.

ఆరోగ్యలక్ష్మి పథక నిర్వహణ నిధుల పెంపు...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరోగ్యలక్ష్మి పథకానికి సంబంధించి నిధులను పెంచుతూ ఉత్తర్వులను జారీ చేసింది. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. మాతాశిశు సంరక్షణ కోసం ప్రవేశపెట్టిన ఈ పథకం సక్రమంగా అమలు కావాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ అధిక నిధులను వెచ్చిస్తూ పథకాన్ని అమలు పరుస్తున్నారు. ఈ పథకం ద్వారా కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలతో పాటు చిన్నారులకు కేంద్రాల్లో మధ్యాహ్న భోజనం అందిం చడం జరుగుతుంది. అయితే ఈ మధ్యకాలంలో కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది విజ్ఞప్తి మేరకు పథక నిర్వహణకు నిధులను పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం మూడు నుంచి ఆరు నెలల్లోపు వయస్సు కలిగిన పిల్లలకు ప్రతి రోజు రూ. 6లను వెచ్చించడం జరుగు తుంది. ఇక నుంచి సదరు పిల్లలకు ఒక్కొక్కరికి రూ. 8లు అందించనున్నారు. పోషకాహార లోపంతో బాధపడే చిన్నారుల కోసం ప్రతీ రోజు రూ. 9లు ఖర్చు చేస్తుండగా దానిని రూ. 12లకు పెంచడం జరిగింది. అదే విధంగా గర్భిణులు, బాలింతల కోసం ప్రతి రోజు రూ. 7లు కేటాయిస్తుండగా వాటిని రూ. 9.50లకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీంతో జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు గర్భిణులు, బాలింతల కోసం రూ. 1,48,652 లను ఖర్చు చేస్తుండగా ఇక నుంచి రూ. 2,01,742లను వెచ్చించడం జరుగుతుంది. అదే విధంగా చిన్నారుల కోసం రూ. 3,86,778 ఖర్చు చేస్తుండగా ఇక నుంచి రూ. 5,15,704లను ఖర్చు చేయనున్నారు.



కేజీబీవీల్లో క్వాలిటీ వాటర్

- రూ.లక్ష వ్యయంతో ఆర్ఓ ప్లాంట్ల ఏర్పాటు
- వారంలో అందుబాటులోకి గీజర్లు
- ఇప్పటికే నాణ్యమైన బోధన.. రుచికరమైన మెనూ
- బాలికా విద్య పటిష్టతకు ప్రభుత్వం కృషి
- హర్షం వ్యక్తం చేస్తున్న బాలికలు


వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంఈఓ శ్రీనివాస్ (ఫైల్)

ఖమ్మం ఎడ్యుకేషన్: కేజీబీవీల్లో చదివే బాలికలకు నాణ్యమైన విద్యా బోధన, రుచి కరమైన మెనూ, మౌలిక సదుపాయాలు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తోంది. అదే విధంగా విద్యార్థినుల ఆరోగ్యానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ఇందులో భాగంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఆర్‌వో (నీటి శుద్ధీకరణ)ప్లాంట్లను ఏర్పాటు చేస్తోంది. చలికాలంలో బాలికలు చన్నిటితో స్నానం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం మానవత దృక్పథంతో ఆలోచించి ప్రతీ కేజీబీవీలో వేడినీళ్లకోసం గ్రీజర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

ప్రారంభమైన ఆర్‌వో ప్లాంట్లు..

రూ. లక్ష్య వ్యయంతో ఆర్ఓ(రివర్స్ ఓస్మోసిస్) వా టర్ ప్లాంట్లను ప్రతి కేజీబీవీల్లో అందించారు. తాగునీటి నుంచి పెద్ద కణాలను తొలగించడానికి, కంటికి కనిపించని బ్యాక్టీరియా వంటి క్రిమిని తీసేసి నాణ్యతతో కూడిన నీరును సరఫరా చేస్తుంది. ప్రస్తుతం గృహోపకరాణాల్లో వినియోగించే మినరల్ వాటర్ కిట్ లాంటి వాటిల్లోనే విద్యార్థినులందరికీ సరిపడేలా పెద్ద కిట్‌లను పంపిణీ చేశారు. ఒక్కసారి మిషన్ పనిచేయడం ప్రారంభించగానే 50లీటర్ల పై చిలుకు నీరు నిరంతరాయంగా వస్తుంది. ఈ దశలో నీరు స్వచ్ఛతగా మారేందుకు కిట్‌లలో అన్ని అత్యాధునికి పరికరాలనే వినియోగించారు. మూడు ఫిల్టర్‌లలో నుంచి నీరు శుభ్రపడి చివరకు స్వచ్ఛమైన నీరును అందిస్తుంది. ఆర్ఓ ప్లాంట్ల కిట్‌లతో పాటు ఒక్కో కేజీబీవీకి 50కి పైగా 20 లీటర్ల సామర్థ్యం ఉన్న క్యాన్లను సరఫరా చేసింది. మిషను నడుస్తున్న సమయంలో విద్యార్థినులకు అవసరాల నిమిత్తం ఆయా క్యాన్లలో నీటిని నిల్వ చేయనున్నారు.

2537 మంది విద్యార్థినులకు లబ్ధి..

ఖమ్మం జిల్లాలోని కేజీబీవీల్లోని విద్యార్థుల వివరాల ప్రకారం బోనకల్‌లో 188 మంది,చింతకానిలో–194, కామేపల్లిలో–125, అర్బన్‌లో–197,కొణిజర్లలో–200, ముదిగొండలో–188, పెనుబల్లిలో–197, తిరుమలాయపాలెంలో–200, ఏన్కూర్ లో–199,ఎర్రుపాలెంలో–200, ఖమ్మం రూరల్‌లో–200, కూసుమంచిలో–197, సింగరేణిలో–187, రఘునాథపాలెంలో–65 మంది మొత్తం 2,537 మంది విద్యార్థినులకు స్వచ్ఛమైన మంచినీరు అందనుంది.

వేడినీళ్ల కోసం గీజర్లు...

విద్యార్థినుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్న ప్రభుత్వం ఇటీవల కేజీబీవీల్లో పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్లతో డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థినులకు అవసరమైన సంక్షేమ చర్యలను చర్చించారు. చర్చించిన క్షణాల్లోనే వాటి అనుమతులు వచ్చేశాయి. ఈ సమావేశంలో గ్రీజర్లు అందజేయనున్నట్లు ప్రకటించిన మంత్రి, విద్యాశాఖాధికారులు వాటిని క్షేత్రస్థాయిలో కేజీబీవీలకు చేర్చడంలో అదే స్థాయి వేగాన్ని చూపారు. అధికారుల ఆదేశాలతో సంబంధిత సంస్థలకు ఆదేశాలు ఇవ్వడం వాటి నుంచి ఉత్తమైన వాటిని ఎంపిక చేయడం చకాచకా జరిగిపోయాయి. ఎలాంటి అవరోధాలు లేకుండా ఉండేలా 25 లీటర్లు పై బడిన గ్రీజర్లను వారం రోజుల్లోనే కేజీబీవీల్లో అమర్చనున్నారు. విద్యా ర్థినులు చలి కాలంలో వేడి నీళ్లతో స్నానం చేయనున్నారు.

పూర్తి స్థాయి పర్యవేక్షణ...

విద్యార్థినులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వం అదే స్థాయిలో వారి భవిష్యత్ కోరకు ప్రణాళికలు రచిస్తోంది. ప్రతి విద్యా ర్థినికి నాణ్యతతో కూడిన విద్యను అందించడంలో ప్రథమంగా ఉపాధ్యాయినుల భాగస్వామ్యంతో ఉత్తమ బోధనతో పాటు స్టడి అవర్స్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. విద్యార్థినులతో పాటు ప్రతి రోజు రాత్రి వేళల్లో చదివించేందుకు వీలుగా రోజుకి ఒక టీచర్ విధులు నిర్వర్తిన్నారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షలంటే భయం పోయే విధంగా వారికి మోటి వేషన్ తరగతులను ఏర్పాటు చేస్తున్నారు. తరగతి గదిలో సైతం విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. విద్యార్థినుల ప్రగతిని సమీక్షించడంతో పాటు వారు ఏఏ సబ్జెక్టలలో ప్రతిభ కనబర్చలేక పోతున్నారో గుర్తించి వారిని ఆయా సబ్జెక్టలల్లో సన్నద్ధం చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి.

రైతన్నలకు అందుబాటులోకి బాడుగు కేంద్రాలు

జిల్లాకు 171 ట్రాక్టర్‌లు మంజూరు

బడ్జెట్ కేటాయింపుకు ప్రతిపాదనలు సిద్ధం

కొత్తగూడెం నమస్తేతెలంగాణ : వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ ద్వారా రైతులు మరింత మందుకు వెళ్లేందుకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా వ్యవసాయ పనిముట్టను అందుబాటులోకి తెచ్చింది. రైతులకు వ్యవసాయానికి అందుబాటులోకి కస్టమ్స్ హైరింగ్ సెంటర్స్ (బాడుగు కేంద్రాలు) త్వరలో అందుబాటులోకి రానున్నాయి. ఈ మేరకు వ్యవసాయ పరికరాలకు గాను ఈ ఏడాదికి రూ. 6.02 కోట్ల నిధులు కేటాయిస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. కొత్తగా కేటాయించే నూతన బడ్జెట్‌లో ఈ నిధులు మంజూరు కానున్నాయి. జిల్లాలో 2010 మంది రైతులు దఖాస్తులు చేసుకోగా వారిలో ఎస్సీ, ఎస్టీ, జనరల్ పరంగా నిబంధనల ప్రకారం ఆ యూనిట్లను కేటాయించనున్నారు. దానికి గానూ వ్యవసాయ శాఖ నిబంధనలను రైతులకు ముందుగానే తెలియజేసింది. జిల్లాకు మంజూరైన ట్రాక్టర్ రోటొవేటర్‌తో కలిపి ఈ యూనిట్ ఉండనుంది. ఇవి ఎస్సీలకు 12, ఎస్టీలకు 7 మిగతావి ఇతర రైతులకు అందజేయనున్నారు. ఇతరులకు 50 శాతం సబ్సిడీ ఇస్తుండగా ఎస్సీ, ఎస్టీలకు 95 శాతం సబ్సిడీ ఇచ్చేందుకు నిబంధనలు రూపొందించారు. నిబంధనలు ప్రకారం అర్హులైన రైతులను గుర్తించి మండలాల మండలాల వారీగా ఎంపిక చేస్తారు. వచ్చే నెలకల్లా సిద్ధమైన జాబితాలో అర్హులైన వారికి ట్రాక్టర్లు పంపిణీ చేస్తారు. మన జిల్లాకు 171 ట్రాక్టర్లు మంజూరయ్యాయి.

50 శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు...

సాగు చేసే రైతులకు వ్యవసాయ పరికరాలు 50 శాతం సబ్సిడీతో ఇవ్వనున్నారు. ఎస్టీ, ఎస్సీలకు 95 శాతం అంటే వారికి రూ.6.65 లక్షలు సబ్సిడీ ఇస్తారు. ఐదు లక్షలు దాటిన సబ్సిడీకి గ్రూప్ ద్వారా ట్రాక్టర్‌లు ఇవ్వనున్నారు. 50 శాతం సబ్సిడీ ఇచ్చే రైతులకు రూ 3.50 లక్షలు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించారు. ఎంపిక కమిటీలో మండల స్థాయిలో వ్యవసాధికారి, తహసీల్దార్, ఎంపీడీఓ సభ్యులుగా ఉంటారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. జిల్లా స్థాయి కమిటీ ఫైనల్ జాబితాను తయారు చేస్తారు. యూనిట్ కోసం దరఖాస్తు చేసిన రైతులకు కనీసం 2.50 ఎకరాలు భూమి కలిగి ఉండాలి, చిన్న ట్రాక్టర్ల కోసం దరఖాస్తు చేసిన వారు ఎకరం పొలం కలిగి ఉండాలి.

బడ్జెట్ రాగానే యూనిట్‌లు పంపిణీ ..



కొత్త సంత్సరంలో యాంత్రీకరణ కోసం బడ్జెట్ ఇస్తున్నారు. అర్హులైన లబ్ధిదారులకు ట్రాక్టర్లు మంజూరు చేస్తారు. జిల్లా వ్యవసాయాధికారి పర్యవేక్షణలో వాటిని పంపిణీ చేయడం జరుగుతుంది. 50 శాతం సబ్సిడీ ద్వారా వాటిని అందజేయనున్నారు. మండల స్థాయి నుండి జాబితా తయారు చేసాం. జిల్లా కమిటీ ఫైనల్ చేస్తుంది. త్వరలో రైతులకు ట్రాక్టర్లు పంపిణీ చేస్తారు.

–కరుణశ్రీ ఏడీఏ కొత్తగూడెం


మినరల్ వాటర్ క్యాన్లలో పడుతున్న ఎస్ఓ శ్రీదేవి (ఫైల్)

వన్నె తగ్గని ఏరియా ఆసుపత్రి

ప్రతీ రోజు 150 మందికి ఓపీ సేవలు

20 పడకల ఇన్‌పెషెంట్లకు టిఫిన్, రెండు పూటలా భోజనం

వివిధ వ్యాధులపై కార్మికులను చైతన్యవంతం చేస్తున్న సిబ్బంది

ఇల్లెందు నమస్తే తెలంగాణ : ఇల్లెందు ఏరియా ఆసుపత్రికి ఇంకా వన్నె తగ్గలేదు. ప్రతీ రోజు 150 మందికి ఓపీ వైద్యసేవలందిస్తున్నారు. 20 పడకలు ఉన్న ఈ ఆసుపత్రిలో కావాల్సిన వైద్యసేవలను రోగులకు అందజేస్తున్నారు. సింగరేణిలో మొట్టమొదట ఆసుపత్రిగా ఇల్లెందు ఆసుపత్రి ప్రసిద్ధికెక్కింది. నాడు బ్రిటీష్ అధికారులు ఈ ఆసుపత్రిని ప్రారంభించినట్లు సింగరేణి అధికారులు చెబుతున్నారు. సింగరేణి బొగ్గగనులకు ఇల్లెందు ఏరియా పుట్టినిల్లు కావడంతో మొట్టమొదటగా ఇల్లెందులోనే ఈ ఆసుపత్రిని బ్రిటీష్ అధికారులు ప్రారంభించారు. అప్పుడు కార్మికుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని డెబ్బై పడకల ఆసుపత్రిని ప్రారంభించారు. నలభై మంది డాక్టర్లు, అధునాతన పరికరాలు, కార్మికులకు అనుగుణంగా సిబ్బంది, అవకాశాలు పుష్కలంగా ఉండేవి. ఆ తరువాత కాలంలో ఆసుపత్రి కుదిస్తూ వచ్చింది. ఉమ్మడి రాష్ట్రం వలస పాలకుల హయాంలో కుదించబడుతూ వచ్చింది. 70 పడకల ఆసుపత్రి యాభైకి, 50 పడకల ఆసుపత్రి 30, 30 పడకల ఆసుపత్రి ఇరవైకి కుదించబడుతూ వచ్చింది. ఇటీవల 21 మైన్ మూతపడిన నేపథ్యంలో ఆసుపత్రిని ఎత్తివేస్తారనే ప్రచారం జరిగింది. మూతపడిన మైన్‌ను తెలంగాణ ప్రభుత్వం రీ ఓపెనింగ్ చేసింది. ఆసుపత్రిని ఎత్తివేస్తారని ప్రచారం జరిగినా కూడా యథావిధిగా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఫలితంగా 20 పడకల ఆసుపత్రిలో వైద్యసేవలందుతున్నాయి. ప్రతీ రోజు 150 మంది ఓపీ (ఔట్‌పేషంట్లకు) వైద్యసేవలందిస్తున్నారు. అదే విధంగా 20 పడకల ఆసుపత్రిలో ఇన్ పేషెంట్లుగా ఉండే వారికి పాలతో పాటు టిఫిన్, రెండు పూట్ల భోజనాన్ని అందిస్తున్నారు.

నిరంతర వైద్యసేవలు



నిరంతరంగా వైద్యసేవలను అందిస్తాం. ఎల్లవేళలా వైద్యసేవలందించేందుకు సిబ్బంది సరిపడా ఉన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు, మిగతా వ్యాధులతో బాధపడే వారిని ఇన్‌పేషెంట్లుగా చేర్చుకుంటున్నాం. వారికి టిఫిన్‌తో పాటు భోజన వసతిని కల్పిస్తున్నాం. ఉచిత మందులను అందజేస్తున్నాం. ఇటీవల మైన్స్‌పై కార్మికులకు వివిధ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నాం. వ్యాధులు వచ్చే ముందు మనిషిలోని రుగ్మతల్లో మార్పు వస్తుందని, ఇలాంటివి ఉంటే వెంటనే వ్యాధి నిర్ధారణ చేయించుకోవాలని సూచిస్తున్నాం. అందుకు సంబంధించిన మందులు ఇచ్చేందుకు రోగిని సమాయత్తం చేస్తున్నాం. ఇటీవల వివిధ వ్యాధులకు సంబంధించిన మందులు, వైద్యసేవలు ఏరియా ఆసుపత్రిలో ఉండడం అభినందనీయం.

–ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నేరుళ్ల, ఇల్లెందు ఏరియా

వ్యాధులపై అవగాహన కల్పిస్తూ..

వివిధ వ్యాధులపై మైన్స్ డిపార్ట్‌మెంట్ల వద్ద ఏరియా ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్లు అవగాహన కల్పిస్తున్నారు. అంతర్జాతీయ డయాబెటిక్స్, అంతర్జాతీయ ఎయిడ్స్ తదితర అంతర్జాతీయ దినోత్సవ వ్యాధులపై కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఒకవేళ వ్యాధి నిర్ధారణ జరిగితే వారిలో మనోస్థైర్యం కల్పించి అవగాహన కల్పించడం జరుగుతుంది. అదే విధంగా కార్మికులతో పాటు, కార్మికుల కుటుంబాలతో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు. షుగరు, బీపీ, కండరాల నొప్పులు, మూత్రపిండాల వ్యాధి, గుండెజబ్బులు, మెదడుకు సంబంధించిన వ్యాధులు , వెన్నెముక నొప్పి, అస్తమా, టీబీ తదితర దీర్ఘకాలిక వ్యాధుల పట్ల కార్మికులకు రోజువారి అవగాహనతో పాటు వారికి కావాల్సిన మందులు, చికిత్సలను ఏరియా ఆసుపత్రి అందజేస్తుంది. కార్మికులతో పాటు రిటైర్డ్ కార్మికులు, కార్మిక కుటుంబాలు, పరిసర ప్రాంతాల వారికి ఎటువంటి జబ్బు చేసినా ఆసుపత్రిలో అన్ని విధాలుగా వసతులు కల్పించి వైద్యాన్ని అందజేస్తున్నారు.



ప్రారంభమైందెప్పుడు..

బ్రిటీష్ పాలకులు 1938లో ఇక్కడ ఆసుపత్రిని ప్రారంభించారు. బొగ్గు పుట్టింది ఇక్కడే కనుక మొదటి ఆసుపత్రిని ఇక్కడే ప్రారంభించారు. అప్పుడు ప్రారంభమయ్యే మైన్స్‌ను దృష్టిలో పెట్టుకొని ఏరియా ఆసుపత్రిలో బ్రిటీష్ పాలకులు అన్ని సౌకర్యాలు కల్పించారు. 1998కి ముందు ఇల్లెందు ఏరియాలో పదివేల మంది కార్మికులున్నారు. 40వేల కార్మిక కుటుంబాలు ఉండేవి. నాటి పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని యాజమాన్యం 24,21ఏరియాలతో పాటు జేకే కాలనీలలో మూడు డిస్పెన్సరీలను ఏర్పాటు చేశారు. రానురాను 24,21లో ఉన్న డిస్పెన్సరీలు మూతబడ్డాయి. ప్రస్తుతం జేకే డిస్పెన్సరి కొనసాగుతుంది. నాటి నుండి నేటి వరకు అన్ని వైద్యసేవలను ఏరియా ఆసుపత్రి అందిస్తూ వస్తుంది. ఏదైనా సర్జరీ అయితేనే తప్పా మిగతావన్ని ఇక్కడే జరుగుతున్నాయి. ల్యాబ్‌లో రక్తపరీక్షలు అన్ని చేయబడుతున్నాయి. అత్యవసరమనుకున్న వైద్యం, సర్జరీలకే మెయిన్ హాస్పిటల్‌కు రిఫర్ చేస్తున్నారు. ఏరియా ఆసుపత్రి పరిధిలో మూడు అంబులెన్స్‌లు సిద్ధంగా ఉన్నాయి. ఏదైనా అత్యవసర వైద్యం అందించాలంటే వెంటనే మెయిన్ హాస్పిటల్‌కు రోగులను తరలించే విధంగా అందుబాటులో మూడు అంబులెన్స్‌లు ఉంచారు.

ఆన్‌లైన్‌లో అంగన్‌వాడీ సేవలు

- కేంద్రాలను జియో ట్యాగింగ్ చేసేందుకు ఏర్పాట్లు..
- ఆరోగ్యలక్ష్మి పథకం నిర్వాహణ నిధుల పెంపు
- మాతా, శిశు సంరక్షణకు మరిన్ని చర్యలు
- మెరుగైన వసతుల కల్పనకు ప్రభుత్వ చర్యలు

మామిళ్లగూడెం: అంగన్ వాడీ కేంద్రాలలో అమలు చేసే పథకాలలో పారదర్శకత పెంచేందుకు, క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందు కుగాను సర్కార్ చర్యలను వేగవంతం చేసింది. అంగన్‌వాడీ కేంద్రాలలో అక్రమాలు ఎక్కువగా జరుగుతున్నాయనే వాదనకు చెక్ పెట్టేందుకు గాను తెలంగాణ ప్రభుత్వం సరికొత్త నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగానే మొత్తం అంగన్‌వాడీ వ్యవస్థను జియో ట్యాంగింగ్ పరిధిలోకి తీసుకరావాలనే ఆలోచన చేసింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని అంగన్‌వాడీ భవనాలతో పాటు కేంద్రంలోని టీచర్, ఆయా, పిల్లలు, గర్భిణులు, బాలింతల ఫొటోలను తీసి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయనున్నారు. అంతే కాకుండా కేంద్రానికి ఏఏ సరుకులు వస్తున్నాయి. ఏ రోజు ఎంత స్టాక్ ఉంది అనే వివరాలు సైతం పొందుపరచనున్నారు. ప్రధానంగా ఆరోగ్య లక్ష్మి పథకంలో పిల్లలకు, ఇతర లబ్ధిదారులకు అందించే పోషక పదార్థాలు పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలు వినబడుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. జియోట్యాగింగ్‌తో కేంద్రానికి వస్తున్న వారి సంఖ్య పక్కాగా తెలుసుకునేందుకు అవకాశముంటుందని అధికారులు పేర్కొంటున్నారు. ఒకవైపు పథకాల అమలు పట్ల పటిష్ట చర్యలు చేపడుతున్న తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య లక్ష్మి పథకం నిర్వహణకు సంబంధించి నిధుల పెంపును సైతం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాలు సక్రమంగా వారికి అందాలనే ఉద్దేశంతో ఆన్‌లైన్ విధానం అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పలు దఫాలుగా రాష్ట్ర స్థాయి అధికారులు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులకు ఈ నిర్వహణపై అవగాహన కల్పిం చడం జరిగింది. పట్టణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు ఎక్కడ ఉంటాయో తెలుసుకునేందుకు ఈ జియోట్యాగింగ్ విధానం ఎంతగానో ఉపయోగపడనుంది. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం కేంద్రాలకు పోషక పదార్థాలు ఏ సమ యంలో పంపిణీ అవుతున్నాయి, ఎంత మొత్తంలో స్టాక్ ఉంటుందో తెలుసు కునేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని ఐసీడీఎస్ అధికారులు పేర్కొంటు న్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే లబ్ధిదారుల జాబితాను ఏరోజుకు ఆరోజు ఆన్‌లైన్‌లో పొందుపర్చడం ద్వారా ఉన్నతాధికారులకు పక్కా సమాచారం అంద నుంది. ఆయా సెక్టార్‌లోని పర్యవేక్షకులు ప్రతి రోజు ఏఏ కేంద్రాలను సందర్శి స్తున్నారు, ఆ సందర్శనలో ఎలాంటి విషయాలు వెలుగులోకి వచ్చాయి అనే విషయాలు సైతం జియోట్యాగింగ్‌లో ప్రతి రోజు పొందుపర్చనున్నారు. దీంతో సెక్టార్ పర్యవేక్షకులు పనితీరును అధ్యయనం చేయడమే కాకుండా కేంద్రాలకు సంబంధించిన పూర్తి వివరాలు రాష్ట్ర స్థాయి అధికారులకు తెలిసే అవకాశముంది. ఈ నెల చివరి వరకు జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలను, పిల్లలు, లబ్ధిదారుల ఫొటోలను జియోట్యాగింగ్ చేయనున్నారు.

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 1.896 కేంద్రాలకు జియో ట్యాగింగ్

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న మొత్తం 1.896 కేంద్రాలను జియో ట్యాగింగ్ చేయనున్నారు. జిల్లా విభజన తరువాత ప్రస్తుతం ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్, తిరుమలయపాలెం, మధిర, కల్లూరు, కామేపల్లి, సత్తుపల్లి, ప్రాజెక్టులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తం సుమారు 85 వేల మంది లబ్ధిదారులు ఉన్నారు. ఆరు నెలల నుంచి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, 64, 463 మంది ఉండగా, గర్భిణులు, బాలింతలు కలిపి 21,236 మంది ఉన్నారు. కేంద్రాలకు వచ్చే చినారులకు బాలామృతం అందిస్తుంగా, ప్రీస్కూల్ పిల్లలు, గర్భిణులు, బాలింతల కోసం ఆరోగ్యలక్ష్మి ఫథకం ద్వారా మధ్యాహన్నం భోజనం అందించడం జరుగతుంది. ప్రతి రోజు రుచికరమైన భోజనంతోపాటు 200 గ్రామలు పాలు, కోడిగుడ్డును సైతం అందజేయడం జరుగతుంది. అయితే పోషక పదార్థాలు లబ్ధిదారులకు అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కేంద్రాలను జియో ట్యాగింగ్ చేయాలని నిర్ణయంచింది. కోడి గుడ్ల పంపిణీ పారదర్శకత కోసం ఇప్పటికే ప్రత్యేక యాప్‌ను తీసుకరావడం జరిగింది. దీంతో కేంద్రాలలో పని చేస్తున్న టీచర్ల మొబైల్‌లకు వచ్చే ఓటీపీ ఆధారంగానే సదరు కాంట్రాక్టర్లు గుడ్లను పంపిణీ చేస్తున్నారు. అయితే ఇక నుంచి కేంద్రాలకు వచ్చే చిన్నారులు, లబ్ధిదారుల ఫొటోలు సైతం ప్రతి రోజు జియో ట్యాగింగ్ చేయనున్నారు. తొలివిడతలో స్మార్ట్ ఫోన్ కలిగిన సూపర్‌వైజర్ కాని, టీచర్లు కాని భవనాలను, చిన్నారుల, లబ్ధిదారుల ఫొటోలోను పొందుపరచనున్నారు. ఇందు కోసం ప్రత్యేకంగా ఓ యాప్‌ను తయారు చేయడం జరిగింది.

ఆరోగ్యలక్ష్మి పథక నిర్వహణ నిధుల పెంపు...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరోగ్యలక్ష్మి పథకానికి సంబంధించి నిధులను పెంచుతూ ఉత్తర్వులను జారీ చేసింది. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. మాతాశిశు సంరక్షణ కోసం ప్రవేశపెట్టిన ఈ పథకం సక్రమంగా అమలు కావాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ అధిక నిధులను వెచ్చిస్తూ పథకాన్ని అమలు పరుస్తున్నారు. ఈ పథకం ద్వారా కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలతో పాటు చిన్నారులకు కేంద్రాల్లో మధ్యాహ్న భోజనం అందిం చడం జరుగుతుంది. అయితే ఈ మధ్యకాలంలో కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది విజ్ఞప్తి మేరకు పథక నిర్వహణకు నిధులను పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం మూడు నుంచి ఆరు నెలల్లోపు వయస్సు కలిగిన పిల్లలకు ప్రతి రోజు రూ. 6లను వెచ్చించడం జరుగు తుంది. ఇక నుంచి సదరు పిల్లలకు ఒక్కొక్కరికి రూ. 8లు అందించనున్నారు. పోషకాహార లోపంతో బాధపడే చిన్నారుల కోసం ప్రతీ రోజు రూ. 9లు ఖర్చు చేస్తుండగా దానిని రూ. 12లకు పెంచడం జరిగింది. అదే విధంగా గర్భిణులు, బాలింతల కోసం ప్రతి రోజు రూ. 7లు కేటాయిస్తుండగా వాటిని రూ. 9.50లకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీంతో జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు గర్భిణులు, బాలింతల కోసం రూ. 1,48,652 లను ఖర్చు చేస్తుండగా ఇక నుంచి రూ. 2,01,742లను వెచ్చించడం జరుగుతుంది. అదే విధంగా చిన్నారుల కోసం రూ. 3,86,778 ఖర్చు చేస్తుండగా ఇక నుంచి రూ. 5,15,704లను ఖర్చు చేయనున్నారు.



మధిర

మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి




బోనకల్లు : లక్ష్మీపురంలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో, చింతకాని : మరుగుదొడ్లను పరిశీలిస్తున్న కేంద్ర ఆడిట్ బృందం సభ్యులు

బోనకల్లు, జనవరి 4: మరుగుదొడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేసి మండలాన్ని సంక్రాంతి పండుగ లోపు ఓడీఎఫ్ మండలంగా ప్రకటించుకోవాలని ఎంపీడీవో విద్యాలత అన్నారు. మండలంలోని కలకోట, లక్ష్మీపురం గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఆమె గురువారం పరిశీలించి మాట్లాడుతూ మండలంలోని రాపల్లె, లక్ష్మీపురం, తూటికుంట్ల గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఈ గ్రామాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించామన్నారు. మూడు రోజుల్లో 10 మంది అధికారులు గ్రామాలకు వెళ్లి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారని, ఇప్పటికే కొన్ని గ్రామాలను ఓడీఎఫ్‌గా ప్రకటించామని, ఈ మూడు గ్రామాలు పూర్తిస్థాయిలో మరుగుదొడ్ల నిర్మాణ పనులు పూర్తయితే మండలం మొత్తాన్ని ఓడీఎఫ్ మండలంగా ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ గీతాశ్రీ, ఏపీఎం పద్మలత, ఏపీవో అప్పారావు, ఆదాం, మధు, రవి, హజ్రత్‌వలి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చింతకానిలో...

చింతకాని, జనవరి 4 : స్వచ్ఛ తెలంగాణాలో భాగంగా మండలంలో నిర్మించిన మరుగుదొడ్లను కేంద్ర సోషల్ ఆడిట్ బృంద సభ్యులు గురువారం పరిశీలించారు. మండల పరిధిలోని రామకృష్ణాపురం, పందిళ్ళపల్లి, బొప్పారం గ్రామాలలో పర్యటించి మరుగుదొడ్లను పరిశీలించింది. మండలాన్ని ఓడిఎఫ్ మండలంగా ప్రకటించిన సందర్భంగా గ్రామాలలో నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించామని బృంద సభ్యులు తెలిపారు. మరుగుదొడ్ల నిర్మాణం వాటి వాడకంపై వారు సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి మడూరి రామయ్య,సర్పంచ్‌లు తిరుపతి గోవిందరావు,యస్‌కె బోదల్‌భీ,యంపిటిసీ బూరగడ్డ జ్యోతి, కార్యదర్శులు బత్తిన శ్రీనివాసరావు, అహ్మద్‌ఖాన్, డీఆర్‌పీఎస్ సభ్యులు హరీష్, గోపి, శేఖర్, ప్రణమ్,లక్ష్మయ్య శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రమదాన పనులు



శ్రమదాన పనులు పరిశీలిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

ఎర్రుపాలెం, జనవరి 4: ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పొంగులేటి స్వరాజ్యం, రాఘవరెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఎర్రుపాలెంలో నిర్వహిస్తున్న శ్రమదాన పనులను గురువారం టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గూడూరు రమణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలరోజులుగా మండలంలో పీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో జేసీబీతో మండలంలోని గ్రామాల్లో శ్రమదానం పనులు చేస్తున్నారని, దానిలో భాగంగా ఎర్రుపాలెం ఎస్సీ కాలనీలో శ్మశానవాటిక పొలాలకు వెళ్లే డొంకరోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించడంతో పాటు, గ్రామంలోని అంతర్గత రోడ్ల మరమ్మతులు చేస్తున్నారన్నారు. మండలాభివృద్ధికి తన సొంత నిధులు వెచ్చించి శ్రమదాన పనులు నిర్వహిస్తున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రాల విజయ, ఎంపీటీసీ చిప్పా మధుసూదన్‌రావు, పంబి సాంబశివరావు, సూరంశెట్టి భాస్కర్‌రావు, ఆకుల నాగేశ్వరరావు, మొగిలి అప్పారావు, గుర్రాల పుల్లారెడ్డి, దేవరకొండ రవి, బొర్రా వెంకటనారాయణ, వినోద్, లక్ష్మయ్య, ప్రసాద్, కోటయ్య, ప్రభాకర్, స్వామి, మందా నాగరాజు, జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

మానవసేవే మాధవసేవగా భావించాలి



మాట్లాడుతున్న అప్పాల ప్రసాద్‌రావు

బోనకల్లు, జనవరి4: మానవసేవే మాధవసేవగా ప్రతిఒక్కరు భావించి మానవతా ధర్మాన్ని కాపాడాలని సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని శివాలయం వద్ద గురువారం నిర్వహించిన సామాజిక సమరసత సమ్మేళన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హిందూ సమాజంలో కొన్నేళ్లుగా చోటు చేసుకున్న వివక్షత, అంటరాని తనాన్ని తొలగించాలని, తారతమ్య బేధాలు లేని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రతిఒక్కరు కృషిచేయాలన్నారు. శ్రీరాముడు అరుంధతి ఇంట్లో భోజనం చేయడం, గిరిజన మహిళ శబరి భక్తితో ఎంగిలిరేగిపండ్లు తినిపించారన్నారు. అంతేకాకుండా అడవిపుత్రుడు గుహుడుని ఆదరించడం, చనిపోయిన జఠాయువుపక్షికి తండ్రితో సమానంగా అంత్యక్రియలు జరపడం శ్రీరాముడు సమరసత భావాన్ని తెలియజేస్తుందని తెలిపారు. అన్యమతాలను ప్రోత్సహించకుండా హిందూమతాన్ని ప్రతిఒక్కరు కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలకు అనుగుణంగా దేశంలో భక్తిభావంతో ప్రతిఒక్కరు మెలగాలన్నారు. స్వామివివేకానంద, డాక్టర్ అంబేద్కర్, సంతుసేవాలాల్, కొమరంభీం వంటి ఆదర్శమూర్తుల బాటలో నడవాలని కోరారు. అనంతరం కుల వృత్తుల వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొమ్మకంటి రంగారావు, బొమ్మకంటి శంకర్‌రావు, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ బాణోతు కొండ, జైపాల్‌రెడ్డి, మరీదు తిరుపులు, యార్లగడ్డ చిన్ననరసింహా, చావా రాజారావు, సమరసత కార్యకర్తలు యార్లగడ్డ రాఘువ, లక్కిశెట్టి అశోక్, మల్లెల నాగరాజు, అంథోటి అశోక్, సాయిగోపి తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న చిన్నారులు

ఘనంగా అయ్యప్పల ఇరుముడి

ఎర్రుపాలెం, జనవరి 4: మండల పరిధిలోని శఖునవీడు గ్రామంలోని శ్రీకోదండ సీతారామచంద్రస్వామి దేవాలయంలోఅయ్యప్పమాలదారుల ఇరుముడి మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. గురుస్వామి పసుపులేటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడి కట్టారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. అయ్యప్పస్వాములు, భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చావా అరుణ, టీఆర్ఎస్ జిల్లా నాయకులు చావా రామకృష్ణ, యరమల విజయభాస్కర్‌రెడ్డి, రామాలయ అధ్యక్ష, కార్యదర్శులు శీలం లింగారెడ్డి, సూరనేని రామకోటేశ్వరరావు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు....: ఎర్రుపాలెం శ్రీషిర్డీసాయిబాబా ఆలయం, తక్కెళ్లపాడులోని సాయిబాబా ఆలయంలో గురువారం పురస్కరించుకొని బాబా వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు దునిలో కొబ్బరికాయలు వేసి ప్రదక్షణలు చేశారు. అర్చకులు బాబాకు ఉదయాన్నే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలు, పూలమాలలతో అలంకరించారు. భక్తులు పెద్దసంఖ్యలో బాబాను దర్శించుకొని పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం పీ.విజయకుమార్ వితరణతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సాయిబాబా ఆలయంలో అన్నదానం

మధిర, నమస్తేతెలంగాణ, జనవరి4: మండల కేంద్రంలోని శ్రీషిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం చల్లా శ్రీనివాసరెడ్డి, జ్యోతి, హేమంతరెడ్డి, గుడిపుడి మణిచంద్ర, గారపాటి శివకుమార్, భవానీ, రావూరి నగేష్‌బాబు, శశిరేఖ, సాయినవ్య, వెంకటనాగసాయి సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు గిరిధర్మాచార్యులు ఆధ్వర్యంలో బాబాకు ఉదయస్తమాన పూజలు, అభిషేకాలు జరిపారు. భక్తులు దునిలో కొబ్బరికాయలు వేసి ప్రదక్షణలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు వంకాయలపాటి నాగేశ్వరరావు, సుజాత, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన అధికారులు

చింతకాని, జనవరి 4: మండల పరిధిలోని బొప్పారం గ్రామ పంచాయతి గాంధీనగర్ కాలనీలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణాన్ని ఈఓఆర్‌డి మడూరి రామయ్య గురువారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన యంయల్‌ఏ నిధుల నుండి గ్రామంలో సీసీ రోడ్లను నిర్మిస్తున్నారన్నారు.రోడ్ల నిర్మాణాన్ని నిభందనల ప్రకారం నాణ్యతగా నిర్మించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాళంగి చలమయ్య,కో ఆప్షన్ సభ్యులు వజీర్,గ్రామస్తులు యస్‌కె సిలార్ సాహెబ్,కూరపాటి రాము,ఓర్సు వీరభద్రం, కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

11న బహిరంగ వేలం

మధిర, నమస్తేతెలంగాణ, జనవరి4: స్థానిక శ్రీమృత్యుంజయస్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో లడ్డూప్రసాదం, కొబ్బరి చిప్పలు స్వీకరణ, లైసెన్స్ హక్కులు పొందుటకు, జాయింట్‌వీల్ హక్కు పొందుటకు, బుక్‌లెట్ హక్కు పొందుటకు, కొబ్బరికాయల స్థలంలకు ఈనెల 11న శ్రీమృత్యుంజయస్వామి దేవస్థానంలో టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తారని ఆలయ కార్యనిర్వాహకులు పెద్ది సత్యనారాయణ ఒక ప్రటకనలో తెలిపారు. ఈ వేలంపాట దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో జరుగుతుందని పేర్కొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు



పారిశుధ్య పనులు చేపడుతున్న దృశ్యం

మధిర, నమస్తే తెలంగాణ, జనవరి4: మధిర నగర పంచాయతీలో స్వచ్ఛసర్వేక్షణ్‌లో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతున్నట్లు మధిర నగర పంచాయతీ చైర్‌పర్సన్ మొండితోక నాగరాణి, కమిషనర్ ఎం.దేవేందర్ అన్నారు. దీనిలో భాగంగా గురువారం నగర పంచాయతీ పరిధిలోని 20వ వార్డులో పూడికతీత పనులు, రోడ్లకు ఇరువైపులా కంప తొలగించడం తదితర పనులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాలను మహాయజ్ఞంలా చేపట్టే కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మధిర డిపోకు నాలుగు మినీ బస్సులు



మధిర, నమస్తేతెలంగాణ, జనవరి 4: మధిర డిపోకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నాలుగు మినీబస్సులను మంజూరు చేసినట్లు తెలంగాణ మజ్దూర్‌యూనియన్(టీఎంయూ) మధిర డిపో గౌరవ అధ్యక్షుడు మల్లాది వాసు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం మినీ బస్సులను ప్రారంభించామని, మధిర డిపోకు మినీబస్సులను మంజూరుకు కృషిచేసిన రాష్ట్ర రోడ్లు భవనాలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి



ఏకరూప దుస్తులు అందజేస్తున్న ఎంఈవో

మధిర, నమస్తే తెలంగాణ, జనవరి 4: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎంఈవో వై.ప్రభాకర్ అన్నారు. మధిర నగర పంచాయతీ పరిధిలోని ఎన్‌జీవోస్ కాలనీలో యూపీఎస్ పాఠశాలను ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విద్యార్థులకు అందించిన దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీఎస్ఎస్ మాటూరు హెచ్‌ఎం బూసా కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్విజ్, వ్యాసరచన పోటీలు

మధిర, నమస్తేతెలంగాణ, జనవరి 4: మధిర పవర్‌యూత్ డ్యాన్స్ అకాడమి 10వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి నృత్య, క్విజ్, వ్యాసరచన పోటీలను ఈనెల 29న స్థానిక రిక్రియేషన్‌క్లబ్ కాంప్లెక్స్ కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు నాగరాజు, బ్రహ్మం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీల్లో కళాకారులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పద్మశాలీ కుటుంబాలకు అండగా ఉంటా..

- ఏ కష్టమొచ్చినా నేరుగా నన్ను కలుసుకోవచ్చు
- సంఘం మండల కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే అజయ్ కుమార్

రఘునాథపాలెం, జనవరి 4: పద్మశాలీ కుటుంబాలకు ఏ కష్టమొచ్చినా ఆదుకుంటానని ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ అభయమిచ్చారు. గురువారం మండల కేంద్రం రఘునాథపాలెంలో పద్మశాలీ కులస్తుల మండల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై తొలుత పద్మశాలీ కులదైవం భద్రావతి దేవి భవనా ఋషి పద్మశాలీయ బహుత్తమ్ స్వామి వారికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనికి పద్మశాలీ సంఘం ఖమ్మం నగర అధ్యక్షుడు కమర్తపు మురళీ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో ఏర్పాటు చేసే టెక్స్‌టైల్ పరిశ్రమలో కల్పించే ఉద్యోగాల్లో పద్మశాలీ కులస్తులకే అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. పద్మశాలీలు తమ సమస్యల సాధన కోసం ఐకమత్యంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో లబ్ధి పొందాలన్నారు. మండలంలో మద్మశాలీ కులస్తులంతా ఒక కుటుంబంగా ఒక వేదికను ఏర్పాటు చేసుకొని సమావేశం పెట్టుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో భవిశ్యత్తులోనూ పద్మశాలీ కులస్తులంతా ఐకమత్యంగా అన్నదమ్ముల్లా కలిసికట్టుగా ఉండాలన్నారు. పద్మశాలీ సంఘం భవన నిర్మాణానికి మండల కేంద్రం రఘునాథపాలెంలో 3500 గజాలు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా స్థలం కేటాయింపు అనుమతులు వచ్చిన వెంటనే కమ్యూనిటీ భవన నిర్మాణానికి మొట్టమొదటగా నిధులు తానే కేటాయిస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

అనంతరం సంఘం రఘునాథపాలెం మండల కమిటీని ఏకగ్రీవంగా నియమించుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బండారు పెద్ద కనకయ్య, ప్రధాన కార్యదర్శిగా ఏరువ వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కూరపాటి వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షునిగా యం.లక్ష్మీనారాయణ, కోశాధికారిగా దార్న నర్సింహారావులను నియమించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ రెంటాల ప్రసాద్, పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మా రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జిల్లా వెంకటేశ్వర్లు, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఉదార పద్మ, మచ్చా శ్రీను, పిల్లలమర్రి శ్రీను, ఆర్ఎంపీ సందా వెంకన్న, మేకా రాంనారాయణ, బండారు ఉపేందర్ రావు, దార్న వీరబాబు, మాజీ ఎంపీటీసీ మేకా స్వర్ణలత, టీఆర్ఎస్ నాయకులు మారగాని సుదర్శన్ రావు, గుడిపూడి రామారావు, బాదావత్ నంద్యా తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అజయ్ కుమార్


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

'సీతారామ' పథకం పనులు వేగవంతం చేయండి

- సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీహన్మంతు

కొత్తగూడెం ప్రతినిధి, నమస్తే తెలంగాణ

రాష్ట్ర ప్రభుత్వం సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున, ప్రతీ విషయంలో నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీహన్మంతు ఆదేశించారు. గురువారం ఇక్కడి కలెక్టరేట్‌లో సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనులను కలెక్టర్ సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. తొలుత సీతారామ ప్రాజెక్టుకై చేపట్టిన ఎనిమిది ప్యాకేజీలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకుని మాట్లాడుతూ చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లోని గుర్రంగూడెం, పోకలగూడెం, మద్దుకూరు, గుంపెన తదితర గ్రామాల్లో భూ సేకరణ త్వరితగతిన చేపట్టేందుకు అంకిత భావంతో పనిచేయాలన్నారు. జూలూరుపాడు, గుండెపుడి, పాపకొల్లులో భూ సర్వే పనులు వేగవంతం చేయాలని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులను ఆదేశించారు. స్వాధీనం చేసుకున్న భూముల్లో కాలువల తవ్వకం పనులను చేపట్టాలని ప్రాజెక్టు అధికారులను కోరుతూ సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యుత్ పనులకు ఎలాంటి ఆటంకాలు లేవని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్టు పనులు చేపట్టేందుకు సిద్దంగా ఉన్నందున రెవెన్యూ, సర్వే అధికారులు విధుల్లో అంకిత భావం కనపరిచి ప్రగతి సాధించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జేసీ రాంకిషన్, ఆర్డీవో ఎంవీ రవీంద్రనాధ్, సీతారామ ప్రాజెక్టు ఎస్ఈ నాగేశ్వరరావు, ఈఈ బాబురావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు, సర్వేఅండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమకుమారి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయండి

- 16 నుంచి దరఖాస్తుల స్వీకరణ



ప్రభుత్వం ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో క్రమబద్ధీకరణకు ఉత్తర్వులు జారీ చేసినందున ఇందుకు సంబంధించిన ప్రక్రియను అమలు చేసేందుకు కార్యాచరణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆదేశించారు. ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో క్రమబద్ధీకరణపై గురువారం ఇక్కడి కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రమబద్ధీకరణ ఉత్తర్వులను అమలు పర్చేందుకు ఇల్లెందు మున్సిపాలిటీ అధికారులతో, ఉన్నతాధికారులతోఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... ఇల్లెందు మున్సిపాలిటీలోని ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 171ను విడుదల చేసిందని అన్నారు. సంబంధిత అధికారులతో ప్రక్రియను వేగవంతం చేయించాలని కొత్తగూడెం ఆర్డీవో ఎంవీ రవీంద్రనాధ్‌కు సూచించారు. క్రమబద్ధీకరణ కోసం ప్రజలు చేయాల్సిన ధరఖాస్తును పత్రికా ముఖంగా విడుదల చేశారు. అదే విధంగా ధరఖాస్తుతో పాటు ఆధార్‌కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, రిజిష్టర్ సేల్ డాక్యుమెంట్, ప్రాపర్టీ ట్యాక్స్ రశీదు, విద్యుత్ బిల్లు, వాటర్ బిల్లు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను జతచేయాలని వివరించారు. ఇల్లెందు లోని సర్వే నంబర్ 537,609 లలో ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించుకున్నందున అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఈనెల 16 నుంచి పూర్తి చేసిన దరఖాస్తులను ఇల్లెందు తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని కలెక్టర్ వివరించారు.

జాతీయస్థాయిలో కీర్తిప్రతిష్టలు తేవాలి

కొత్తగూడెం స్పోర్ట్స్ జనవరి 4: నూతనంగా ఏర్పడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలోనూ రాణించి జిల్లాకు కీర్తిప్రతిష్టలు తేవాలని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీకే మనోహర్‌రావు అన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న జి.వెంకట్‌స్వామి మెమోరియల్ తెలంగాణ టీ-20 క్రికెట్ లీగ్ రెండవ రోజు పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే జలగం వెంకటరావు కృషి వల్ల 50 ఎకరాల్లో స్పోర్ట్స్ అకాడమీని త్వరలో ఏర్పాటు చేయనున్నారన్నారు. 1982లో మహ్మద్ అజారుద్దీన్, వెంకటపతి రాజులు ఇదే ప్రకాశం స్టేడియంలో ఆడి అంతర్జాతీయ స్థాయిలో రాణించారని, ఇండియాజట్టుకు ప్రాతినిధ్యం వహించి ఎన్నో విజయాలను అందించారన్నారు. మహ్మద్ ఆజారుద్దీన్‌ను స్ఫూర్తిగా తీసుకొని జిల్లా క్రీడాకారులు దేశంలోనే నంబర్‌వన్‌గా ఉండాలని అన్నారు. ప్రభుత్వ సలహాదారుడు, హెచ్‌సీఏ అధ్యక్షుడు గడ్డం వివేక్ తండ్రి అయిన జి.వెంకట్‌స్వామి కిందిస్థాయి నుంచి కేంద్ర మంత్రిగా ఎదిగి ఎన్నో పదవులను అలంకరించి 'కాకా'గా పేరు తెచ్చుకున్నారు. ఆయన స్మారకార్థం జి.వెంకట్‌స్వామి మెమోరియల్ తెలంగాణ టీ-20 లీగ్‌ను క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించే విధంగా ఏర్పాట్లు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శిగా ఉన్న చేకూరి వెంకటేశ్వరరావు గత 30 సంవత్సరాలుగా క్రికెట్‌పట్ల వారికున్న ఆసక్తి, కృషి జిల్లాకు పేరుతెచ్చిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చేకూరి వెంకటేశ్వర్లు, జిల్లా కోచ్ సన్నీ సోబర్స్, బండి విజయ భాస్కర్, కొత్తగూడెం జట్టు మేనేజర్ రాకేష్‌లు పాల్గొన్నారు. గురువారం ఉదయం ప్రారంభమైన మొదటి మ్యాచ్‌లో మహబూబాబాద్‌జిల్లా జట్టుపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు పది వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన మహబూబాబాద్ జట్టు బ్యాటింగ్ ఎంచుకొని 19.5 ఓవర్లలో 79 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఒక్క విక్కెట్ కూడా కోల్పోకుండా జిల్లా జట్టు విజయం సాధించింది. మధ్యాహ్నం ఖమ్మం - సూర్యాపేట జట్ల మధ్య జరిగిన రెండవ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సూర్యాపేట జట్టుపై ఖమ్మం జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించింది.


మాట్లాడుతున్న జీవీకే మనోహర్‌రావు

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం- ఎ/సి, ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

11.00, 2.15, 6.00, 9.15PM

మహాలక్ష్మీ కాంప్లెక్స్- కొత్తపేట 11,15AM
స్వప్న 35 ఎంఎం ఎ/సి- ఆబిడ్స్ 11,30 AM
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి- ఉప్పల్ 11.15 AM
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి- టోలిచౌకి 11.00AM
రాఘవేంద్ర కాంప్లెక్స్- మల్కాజ్‌గిరి 11.15AM

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30 AM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.50 AM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 5.30 PM

పరమేశ్వర్ 70 ఎంఎం ఎ/సి- షాద్‌నగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి- నిర్మల్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి- మంచిర్యాల
నర్తకి 70 ఎంఎం ఎ/సి- ఖమ్మం
కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి- జనగాం
శ్రీ కృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి- సత్తుపల్లి
శివశక్తి టాకీస్ 70 ఎంఎం ఎ/సి- తాండూర్

SRI VENKATESHWARA FILMS RELEASE

విజయవంతమైన 2వ వారం



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.30 PM, 9.45 PM

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శివపార్వతి 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30

జిపిఆర్-కూకట్‌పల్లి 4.20
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.35, 10.30
M CUBE - అత్తాపూర్ 1.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15
సినీప్లానెట్ - కొంపల్లి 1.30
సినీటౌన్ - మియాపూర్ 9.15
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 4.30

ఆరాధన - తార్నాక 11.00, 2.00, 6.00, 9.00	జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
నర్తకి 70ఎంఎం- అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీనివాస 70ఎంఎం- ఉప్పల్ 2.00, 6.00, 9.00PM	జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
	విజేత - బోరబండ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటసాయి - కీసర 11.00, 2.00, 6.00, 9.00
రుక్మిణి - పటాన్‌చెరువు 11.00, 2.00, 6.00, 9.00	శారద - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00

మరియు మీ అభిమాన థియేటర్లలలో.... ASIAN ENTERPRISES

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM
పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM
సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM
సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45
రాధిక- కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల–సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00	స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00	కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15		విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15		అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన
క్వాలిటీ అస్యూరెన్స్ బృందం


క్వాలిటీ అస్యూరెన్స్ బృందంతో సమావేశమైన ఖమ్మం పెద్దాసుపత్రి యంత్రాంగం

ఖమ్మం, నమస్తేతెలంగాణ : నగరంలోని ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలను గురువారం నాణ్యతా ప్రమాణాల పరిశీలన కమిటీ (క్వాలిటీ అస్యూరెన్స్ టీం) సందర్శించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు దవాఖానాలోని పలు విభాగాలను అతి సూక్ష్మస్థాయిలో పరిశీలించారు. దాదాపు పద్దెనిమిది విభాగాల్లో తనిఖీలు నిర్వహించి నివేధికలను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా వారు దవాఖానా సూపరింటెండెంట్ డాక్టర్ టీ మదన్‌సింగ్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తాము రూపొందించిన నివేధికలను రాష్ట్ర ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ వాకాటి కరుణకు అందిస్తామన్నారు. ఆమె ద్వారా తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డికి, ఆయన వద్ద నుంచి కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి వద్దకు వెళ్తాయన్నారు. తమ నివేధికల ఆధారంగానే కేంద్ర ప్రభుత్వం నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ సర్టిఫికెట్(ఎన్‌క్యూఏసీ) ఇస్తారని వెల్లడించారు. సదరు అవార్డు వస్తే దవాఖానాలోని ఒక్కో బెడ్‌కు రూ.10వేల చొప్పున ఆర్థికసాయం అందుతుందని తెలిపారు. సూపరింటెండెంట్ డాక్టర్ మదన్‌సింగ్ మాట్లాడుతూ.. ఖమ్మం దవాఖానాను అగ్రభాగాన నిలిపేందుకు తాము సమిష్టిగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ అవార్డు గెలిస్తే, వచ్చే నిధులతో రోగులకు మరిన్ని మెరుగైన సేవలు అందిస్తామని అన్నారు.

దవాఖానాను సందర్శించిన బృందంలో డాక్టర్ జ్యోత్స్న, రాజేష్, శిరీష, రిజవాన్‌అలీ, అర్చన, అశోక్, కార్తీక్ ఉన్నారు. కార్యక్రమంలో దవాఖానా ఆర్‌ఎంవో డాక్టర్ శోభాదేవి, డాక్టర్ బీ వెంకటేశ్వర్లు, డాక్టర్ కృపాఉషశ్రీ, ఇన్‌చార్జ్ ఏవో డాక్టర్ బీ శ్రీనివాసరావు, నర్సింగ్ సూపరింటెండెంట్ సుగుణ, హెడ్ సిస్టర్స్, కార్యాలయ సిబ్బంది ఆర్‌వీఎస్ సాగర్, నయీం తదితరులు పాల్గొన్నారు.

రైల్వే లైన్ ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు



పెనుబల్లి : సత్తుపల్లి – కొత్తగూడెం వరకు ఏర్పాటు చేయనున్న రైల్వే మార్గాన్ని స్థానిక అధికారులు గురువారం పరిశీలించారు. మండలంలోని ఉప్పలచలక రెవెన్యూ అటవీ ప్రాంతం గుండా వెళ్లనున్న మార్గాన్ని సర్వే మ్యాపు ద్వారా పరిశీలించి ఆ ప్రాంతంలో వివిధ వనరులు ఏ విధంగా ఉన్నాయి, వాటి స్థితిగతులు ఏమిటీ అనే అంశాలను గుర్తించేందుకు ప్రాంతాన్ని పరిశీలించామని అధికారులు తెలిపారు. రైల్వే మార్గం మండలంలో వెళ్ళేంత వరకు విద్యుత్ మార్గం, బీటీ రోడ్లు, చెరువులు ఎంత వరకు రైల్వే మార్గం వెళ్తాయో పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకెళ్ళేందుకు పరిశీలించినట్లు తెలిపారు. పరిశీలించిన వారిలో ట్రాన్స్‌కో ఏడీఈ జీవన్‌కుమార్, నీటిపారుదల శాఖ ఏఈ ప్రవీణ్, పీఆర్ ఏఈ వాసుదేవరావు, వీఆర్ఓ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీ కార్యాలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన సీపీ


స్థలాన్ని పరిశీలిస్తున్న తఫ్సీర్ ఇక్బాల్

ఖమ్మం రూరల్, జనవరి 4 : రూరల్ ఏసీపీ నూతన కార్యాలయ నిర్మాణం కోసం స్థలాన్ని కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ అన్నారు. గురువారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించడానికి వచ్చిన సీపీ అనంతరం అవెర్ స్వచ్ఛంద సంస్థ పక్కన గల ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. నూతనంగా రూరల్ సర్కిల్ ఏర్పడిన అనంతరం కార్యాలయం లేకపోవడంతో అద్దె భవనంలో ఉంటున్నారు. పక్కా భవనం నిర్మించేందుకు గాను స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు ఏసీపీ నరేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషన్ డీసీపీ సురేష్‌కుమార్, సీఐ తిరుపతి రెడ్డి, ఎస్ఐ చిరంజీవిలు ఉన్నారు.

భూ రికార్డుల ప్రక్షాళన రైతులకు వరం

సమస్యల పరిష్కారం కోసమే ప్రక్షాళన
రికార్డులో పొరబాటు లేకుండా నమోదు చేయాలి
జనవరి నాటికి ప్రక్షళన పూర్తి చేస్తాం
జిల్లా జాయింట్ కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

కామేపల్లి, జనవరి 4 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం కామేపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రికార్డుల ప్రక్షాళన కార్యక్రమంతో వేల సమస్యలు పరిష్కారం అయ్యాయని, ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారం అయ్యాయని ఆయన అన్నారు. అనంతరం పలు రికార్డులు, రిజిష్టర్లను పరిశీలించారు. అనంతరం గిరిదావర్‌లు, వీఆర్‌వోలు, రెవెన్యూ సిబ్బందితో రికార్డుల ప్రక్షాళనపై సమీక్షించారు. భూ పట్టాదారులుగా ఉన్న తండ్రులు మరణిస్తే వారి పేరున ఉన్న భూములను వారి వారసుల పేరిట మార్చుటకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఆయన మండల రెవెన్యూ అధికారులకు సూచించారు. మండలంలోని కస్రా పహణీ, సేవత్ వారణులను పాస్ పుస్తకాలతో సరిచూసి తగు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సిబ్బందికి తగు సూచనలు చేశారు. సంబంధిత రైతుల నుంచి ఆధారనంబర్, మోబైల్ నంబర్, బ్యాంకు నంబర్లను సేకరించి రికార్డుల్లో నమోదు చేసుకోవాలని సూచించారు.


సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

భవిష్యత్‌లో వీటి ఉపయోగం ఎంతో ఉంటుందని ఈ వివరాల ద్వారానే రైతులు రుణాలను పొందడం, ఇతర పనులను చేయించుకునే వెలుసుబాటు ఉంటుందని తెలిపారు. భూ ప్రక్షాళన పనులను క్షుణంగా పరిశీలించి రైతుల సమస్యల పరిష్కారాన్ని త్వరిత గతిన పూర్తిచేయాలని కలెక్టర్ తహసీల్దార్‌ను ఆదేశించారు. రైతులు నిత్యం రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగకుండా సంబంధిత అధికారులు మీ గ్రామంలోకి వచ్చి రెవెన్యూ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం భూ ప్రక్షాళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఈ కార్యక్రమంతో ఎంతోమంది రైతుల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉన్నా రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకువస్తే గ్రామస్తులందరి సమక్షంలోనే సమస్యను పరిష్కరించి విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రికార్డుల్లో ఎటువంటి పొరబాట్లు లేకుండా వివరాలను నమోదు చేయాలని మండల అధికారులను ఆదేశించారు. జిల్లాలో జనవరి చివరి నాటికి భూ ప్రక్షాళన పూర్తి చేస్తామని తెలిపారు. కాగా మండలంలో రెవెన్యూ సిబ్బంది పనితీరు పట్ల ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, డిప్యూటీ తహసీల్దార్ కె.నరసింహారావు, గిర్దివార్‌లు వెంకన్న, యాకుబ్‌పాషా, వీఆర్‌వోలు సీహెచ్.నాగేశ్వరావు, సూర్యం, నరేష్, విజయ్‌కుమార్, లక్ష్మణ్, సుమన్, జానకిరాములు, రెవెన్యూ సిబ్బంది బాలాజీ, మోసం రవి, కన్నమాల శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి శివాలయాన్ని సందర్శించిన సినీ నటుడు కొండలరావు

కూసుమంచి, నమస్తే తెలంగాణ, జనవరి 4 : వెయ్యేళ్ల చరిత్ర కలిగిన పురాతన దేవాలయం కూసుమంచి శివాలయాన్ని సినినటుడు కొండలరావు దంపతులు సోమవారం పూజలు చేశారు. ఎన్నో సిని మాలను తీసిన సినియర్ నటుడు కొండలరావు కూసుమంచి శివాలయం చరిత్ర తెలుసుకుని, ఆయన ప్రత్యేకంగా కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కూసుమంచి శివాలయ చరిత్రను ఆలయ చైర్మన్ చెన్నా మోహన్, ఆలయ అర్చకుడు శేషగిరి సినినటుడికి కొండలరావుకు వివరించారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ కూసుమంచి శివాలయంను దర్శించుకున్నందుకు చాలా సంతృప్తిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు వీరవెల్లి నాగేశ్వరరావు హాజరయ్యారు.


శివాలయంలో పూజలు చేస్తున్న సినీనటుడు కొండలరావు

సెల్‌ఫోన్ దొంగల అరెస్ట్

రూ.6 లక్షల విలువగల మొబైల్ ఫోన్ల స్వాధీనం

ఖమ్మం క్రైం : సెల్‌ఫోన్‌ను చోరీ చేసి పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న ఇద్దరు దొంగలను గురువారం టూటౌన్ సీఐ రాజిరెడ్డి అదుపులోకి తీసుకున్నారు. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండు నెలల క్రితం ఖమ్మం మయూరి సెంటర్‌లో గల వరల్డ్‌ఫాస్ట్ కొరియర్‌కు హైదరాబాద్ నుంచి భారీ సంఖ్యలో మొబైల్ ఫోన్లు రాగా వాటిని మహబూబాబాద్‌కు చెందిన బాణోత్ రవీందర్, మహబూబాబాద్ జిల్లా కేతేపల్లికి చెందిన సంగినమోని శివరాములు దొంగిలించారు. సీపీ తఫ్సీర్‌ఇక్బాల్, ఏసీపీల ఆదేశాల మేరకు పక్కా సమాచారంతో గురువారం ఉదయం 10 గంటల సమయంలో సెల్‌ఫోన్ దొంగలను ఖమ్మం రైల్వే స్టేషన్ ప్రాంతంలో అరెస్ట్ చేసి విచారణ జరపగా అట్టి మొబైల్‌ను మహబూబాబాద్‌కు చెందిన దరావత్ మోహన్‌కు అమ్మినట్లు నేరస్తులు తెలిపారు. వీరి వద్ద నుంచి వివిధ కంపెనీలకు చెందిన మొత్తం 63సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.6లక్షల రూపాయలు ఉంటుందని పోలీసులు తెలిపారు. మొబైల్ ఫోన్లతో పాటు రూ. 1.90 లక్షల నగదును కూడా వారి వద్ద నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై టూటౌన్ సీఐ రాజిరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ దాడిలో టూటౌన్ ఎస్సైలు రామారావు, కృష్ణ, క్రైమ్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



నేటి నుంచి శత చండీ మహాయాగం

ఖమ్మం కల్చరల్, జనవరి4 : నగరంలోని మామిళ్లగూడెం గాయత్రి భవన్‌లో ఈనెల 6నుంచి 8 వరకు శ్రీరుద్రస్వాహాకార పూర్వక శత చండీ మహాయాగం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సర్వదేవభట్ల సోమశేఖర్, సోమరాజు రామకిషన్‌రావులు తెలిపారు. గురువారం గాయత్రి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు యాగం వివరాలను వెల్లడించారు. శ్రీమాధవానంద సరస్వతీ స్వామి వారి పర్యవేక్షణలో లోక కల్యాణార్థం ఈ యాగం తలపెట్టినట్లు, మూడు రోజుల పాటు పలు విశేష పూజలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యాగం బ్రోచర్ వారు ఆవిష్కరించారు. సమావేశంలో కార్పొరేటర్ ఊటుకూరి లక్ష్మీసుజాత రవికాంత్, జమలాపురం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


చండీయాగం బ్రోచర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

హోంగార్డు సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ


ఆవిష్కరించిన సీపీ తఫ్సీర్ ఇక్బాల్

ఖమ్మం క్రైం, జనవరి4 : ఖమ్మం పోలీస్ కమిషనరేట్ హోంగార్డు సంక్షేమ సంఘం 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్‌ఇక్బాల్ గురువారం తన కార్యాయలంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హోంగార్డుల సంక్షేమ సంఘం చేసిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని వారి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. హోంగార్డుల ఆఫీసర్లు మరింత సమర్థవంతంగా పని చేసేందుకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కే సురేష్‌కుమార్, ఏఆర్‌ఏసీపీలు వెంకటేశ్వర్లు, విజయబాబు, హోంగార్డు ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, సైదులు, రషీద్, రవి, రమేష్, సుధాకర్, రఫీ, గౌస్, ఖాదర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.


నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీపీ తఫ్సీర్‌ఇక్బాల్

వాణిజ్య పన్నుల శాఖ క్యాలెండర్ ఆవిష్కరణ..

ఖమ్మం కమాన్‌బజార్ : ఖమ్మంలోని వాణిజ్యపన్నుల శాఖ డివిజన్ కార్యాలయంలో తెలంగాణ వాణిజ్య పన్నుల నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం (టీఎన్‌జీవో) నూతన సంవత్సర క్యాలెండర్‌ను వాణిజ్యపన్నుల శాఖ జాయింట్ కమిషనర్ కే గీత గురువారం ఆవిష్కరించారు. టీఎన్‌జీవో ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు, ఏసీటీఓ గోపికిషోర్, కార్యదర్శి, ఏసీటీవో ఎంఏ ముజీబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు పీ శ్రీనివాస్, శ్రీకాంత్, యాకూబ్‌పాషా, ప్రవీణ్, ముస్తాక్, మహ్మద్, మమత, అరుణ, అర్చన, రజిత తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వాణిజ్యపన్నుల శాఖ జాయింట్ కమిషనర్ కే గీత

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మం కమాన్‌బజార్, జనవరి 4 : ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ వైద్యశాల సబ్‌స్టేషన్, ఎన్నెస్పీ సబ్ స్టేషన్‌లలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎన్‌పీడీసీఎల్ డీఈ రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సబ్‌స్టేషన్ల పరిధిలో ఉన్న ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణం, ఎన్నెస్పీ ప్రాంగణం, గట్టయ్యసెంటర్, సరితాక్లినిక్ సెంటర్, బాలాజీనగర్, వైరారోడ్, రాపర్తినగర్, ఆర్టీఓ ఆఫీస్ ప్రాంతం, సహకార నగర్, ద్వారక నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ అసౌకర్యాన్ని వినియోగదారులు, ప్రజలు గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

అందరూ దొంగలేనా..?

- సొంత శాఖ వారిపైనే విజిలెన్స్‌తో నిఘా..?
- సెల్‌ఫోన్ ట్యాపింగ్ అంటూ బెంబేలెత్తిస్తున్న బాస్..
- ఎవ్వరితో మాట్లాడవద్దని హుకుం జారీచేసిన అధికారి
- దస్త్రాల తిరస్కరణకు కారణాలు చెప్పేవారే కరువయ్యారు
- నగరపాలకంలో విస్తుగొలుపుతున్న పెద్ద సారు వైఖరి
- దినదినగండంగా విధులు నిర్వర్తిస్తున్న కేఎంసీ యంత్రాంగం..
- ప్రభుత్వానికి ఫిర్యాదు చేసేందుకు రెడీ అవుతున్న కార్పొరేటర్లు

ఖమ్మం, నమస్తేతెలంగాణ : కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఫ్రెండ్లీ ప్రభుత్వానికి బాటలు వేశారు. సర్కారు యంత్రాంగానికి, ప్రజానీకానికి మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉండాలన్నదే ఉద్యమనాయకుడి ప్రధాన ఉద్దేశం. ముఖ్యంగా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖల్లో ఈ తరహా సేవలను తప్పక అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. దీంతో అన్ని విభాగాలు ఆదిశగా అడుగులు వేస్తున్నాయి. కానీ..! ఖమ్మం కార్పొరేషన్‌లో మాత్రం పరిస్థితులు పూర్తి భిన్నంగా కనిపిస్తున్నవి. ఇటీవలే ఏరికోరి తెచ్చుకున్న ఓ అధికారి విచిత్ర వైఖరి ప్రతిఒక్కరికీ విస్తుగొలుపుతున్నది. ప్రజలకు జవాబుదారీతనాన్ని పక్కనబెడితే సదరు 'బాస్' సొంతశాఖ ఉద్యోగులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నరు. విశ్వసనీయంగా అందిన సమాచారం ప్రకారం రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ శాఖలో లేని విధంగా, ఎలాంటి ఆరోపణలు రాకపోయినా కిందిస్థాయి యంత్రాంగంపై ఆయన విజిలెన్స్‌తో విచారణ చేయిస్తున్నరు. చిన్నచిన్న తప్పులను ఆసరాగా చేసుకుని తన కింద పనిచేస్తున్న వారిని దొంగలుగా పరిగణిస్తున్నారని తెలిసింది. కొద్దిరోజుల కిందట కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లిన ఒక పోలీసు అధికారి, ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న మరో అధికారిణి పిలిచి లంచాలు తీసుకుంటున్నారటగా అని ప్రశ్నించటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

సెల్‌ఫోన్ ట్యాపింగ్ బెదిరింపులు..

మున్సిపల్ శాఖలో పనిచేసే అధికారులు, ఉద్యోగులు, ఇతర సిబ్బంది అనునిత్యం ప్రజలతో మమేకమై విధులు నిర్వర్తించాలి. ప్రతిరోజూ ఏదో ఒక సమస్యపై వారికి స్థానికులు ఫోన్‌లు చేయటం, సమాచారం అడిగి తెలుసుకోవటం అత్యంత సహజం. కానీ నగరపాలకసంస్థ పరిధిలోని టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ, ఇంజనీరింగ్, పారిశుధ్యం తదితర విభాగాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు కొద్దిరోజులుగా నగర ప్రజలతో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. ఇటీవలే బదిలీపై వచ్చిన పెద్దసారు కేఎంసీ ఉద్యోగుల సెల్‌ఫోన్ నెంబర్లను మార్చారు. ఈ విషయం నగరవాసులకే కాదు పాలకవర్గంలోని కార్పొరేటర్లకూ తెలియకపోవటం గమనార్హం. దీంతో స్థానికంగా తలెత్తుతున్న రోజువారీ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రతిఒక్కరూ సతమతం అవుతున్నరు. ఎవరైనా నెంబర్ తెలుసుకుని ఏదో ఒక విభాగం అధికారికి లేదా ఉద్యోగికి ఫోన్‌చేస్తే, సదరు వ్యక్తితో మాట్లాడేందుకు వారు సాహసించటం లేదు. దీనికంతటికీ వారి సెల్‌ఫోన్లు ట్యాపింగ్‌లో ఉండటమే ప్రధాన కారణమని తెలిసింది. ఈ విషయాన్ని తమ అధికారే స్వయంగా చెప్పారని ఓ సీనియర్ అధికారి వ్యాఖ్యానించారు. దొంగలు, రౌడీలు, ఉగ్రవాదులు, నిత్యం నేరాలకు పాల్పడే అసాంఘిక శక్తుల సెల్‌ఫోన్లను మాత్రమే పోలీస్ అధికారులు ట్యాపింగ్ చేస్తుంటరు. కానీ సాదా, సీదాగా ఎల్లప్పుడూ ప్రజల్లో తిరిగే మున్సిపల్ ఉద్యోగుల సెల్‌ఫోన్లను ఎందుకు ట్యాప్ చేస్తున్నారో కార్పొరేషన్ పెద్దసారుకే తెలియాలి.

ఎవ్వరితో మాట్లాడినా తప్పేనట..!

కార్పొరేషన్ పరిధిలో పాలకవర్గం ఏర్పడిన తర్వాత యాభై డివిజన్ల కార్పొరేటర్లు ప్రజాసమస్యల పరిష్కారం నిమిత్తం నిత్యం అధికారులతో సంప్రదింపులు చేస్తుంటరు. భవన నిర్మాణ అనుమతులు, ఇంటి పన్ను, ఆస్తి పన్ను విధింపు, పేరు మార్పిడి(మ్యుటేషన్), నల్లా కనెక్షన్‌లకు దరఖాస్తులు చేసుకున్న ప్రజలు సైతం సంబంధిత విభాగాల యంత్రాంగానికి ఫోన్‌లు చేసి సమాచారం అడిగి తెలుసుకుంటరు. అవసరమైతే కార్యాలయానికి వచ్చి పనిచేయమని కోరుతరు. ఇవేవీ సంఘ వ్యతిరేక కార్యకలాపాలు కావని అందరికీ తెలుసు. కానీ ఇటీవలే కేఎంసీలో అడుగు పెట్టిన 'పెద్ద'సారు తన పరిధిలోని అధికారులు, ఉద్యోగులను కార్పొరేటర్లు, ప్రజలతో మాట్లాడవద్దని హుకుం జారీచేశారట. కాదని ఎవరైనా అతిక్రమిస్తే అందరి చిట్టా విప్పుతానని, పోలీసు కేసు పెట్టి కటకటాల వెనక్కు పంపుతానని బెదిరిస్తున్నట్లు తెలిసింది. కేఎంసీకి ఆయన వచ్చి రెండు నెలలు దాటుతున్నది. ఏ ఒక్క ఫైలు ముందుకు కదలటం లేదు. నెలల తరబడి తన కార్యాలయంలోనే ఫైలు పెట్టుకుని గడువు తీరిన తర్వాత 'రిజక్ట్' అంటూ దరఖాస్తుదారులకు చావు కబురు చల్లగా చెబుతున్నరు. దరఖాస్తును ఎందుకు తిరస్కరిస్తున్నరో, ఏయే విభాగానికి ఎలాంటి పత్రాలు జతచేయాలో ప్రజలకు కనీస సమాచారం ఇవ్వటం లేదు. కార్యాలయంలో విభాగాల వారీగా సమాచారం తెలిపే బోర్డులు లేవు. కార్పొరేటర్‌లు, కార్యాలయ ఉద్యోగులు, సాధారణ ప్రజలు ఎవరైనా సరే సారుతో నేరుగా మాట్లాడకూడదు. సమస్య ఉంటే 'సెల్‌ఫోన్ వాట్సాప్'లో అప్‌లోడ్ చేస్తే 'ఎస్', 'ఓకే' అనే సమాధానాలు మాత్రమే వస్తాయి.

దినదిన గండంగా విధుల్లో ఉద్యోగులు..

'దినదిన గండం నూరేళ్ల ఆయుష్షు' అన్న సామెత చందంగా మారింది కార్పొరేషన్‌లోని ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి. మాట్లాడితే పోలీసు కేసు, జైలుకు పంపిస్తా అని ఈ అధికారి చేస్తున్న భయంకరమైన బెదిరింపులతో విధులు నిర్వర్తించాలంటేనే వారు హడలిపోతున్నరు. జిల్లాకు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఇతర ప్రధాన శాఖలకు అధికారులు వస్తుంటరు పోతుంటరు. వారెవ్వరూ తమ కింద పనిచేసే ఉద్యోగుల సర్వీస్ రిజిస్టర్‌లను గదుల్లో పెట్టుకున్న దాఖలాల్లేవు. కానీ నగరపాలకంలో పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీస్ రిజిస్టర్‌లను పెద్దసారు గదిలో భద్రపరిచారట. ఎవరైనా ఆయనతో మాట్లాడే క్రమంలో ఏమాత్రం బ్యాలెన్స్ తప్పినా ఎస్ఆర్‌పై రిమార్క్ రాస్తానని హెచ్చరిస్తున్నట్లు తెలిసింది. సీనియర్ అధికారుల నుంచి కిందిస్థాయి ఉద్యోగులందరినీ ఒక రకమైన అభద్రతా భావంలోకి నెట్టారు. ఇలాంటి తరుణంలో మనస్ఫూర్తిగా పనిచేసేందుకు ఏ ఒక్కరూ ముందుకు రావటం లేదు. డిప్యూటేషన్‌పై ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఒక అధికారి ఇటీవలే సెలవుపై వెళ్లారు. గడువు ముగిసిన తర్వాత తిరిగి ఆయన విధుల్లో చేరేందుకు ఎంతమాత్రం ఇష్టపడటం లేదని తెలిసింది. కాగా కార్పొరేషన్ పెద్దసారు అసంబద్ధ విధానాల కారణంగా నగరంలో అభివృద్ధి అటకెక్కింది. గతేడాది రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచిన ఖమ్మం రేటింగ్ కేవలం రెండు నెలల కాలంలోనే పాతాళ లోకానికి పడిపోయింది. ఈనేపథ్యంలో సదరు అధికారిపై ప్రభుత్వానికి, తెలంగాణ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు ఫిర్యాదు చేసేందుకు నగర కార్పొరేటర్లు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

పాలేరు రైతులకు శుభవార్త

రూరల్ మండలంలో ఏర్పాటు కానున్న నూతన అగ్రి మార్కెట్
స్థల పరిశీలన చేసి ప్రతిపాదనలు పంపిన మార్కెటింగ్‌శాఖ
అన్నదాతల ఇబ్బందులక్ చెక్, వ్యాపారులలతో పోటీతత్వం

ఖమ్మం వ్యవసాయం : పుష్కలమైన నీటి వనరులు, చాలినంత కరెంట్, అవసరమైన ప్రభుత్వ ప్రోత్సాహాలు అన్ని సంపాందించుకున్న పాలేరు రైతాంగానికి మరి కొద్ది రోజుల్లో మరో తీపికబురు అధికారికంగా వెలువడే అవకాశం ఉంది. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు పొందేందుకు గాను, సమీప ప్రాంతంలోనే వ్యవసాయ మార్కెట్ అందుబాటులోకి తీసుకవచ్చేందుకు గాను ఆ ప్రాంత ఎమ్మెల్యే, రాష్ట్ర రోడ్లు భవనాలు, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేస్తున్నారు. పాలేరు నియోజక వర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత ఆయన వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను, పథకాలను ప్ర వేశపెట్టి అమలు చేస్తున్న సంగతి విధితమే. ఉమ్మడి రాష్ట్రంలో మరో పాలమూరుగా పేరు తెచ్చుకున్న పాలేరు నియోజకవర్గాన్ని అనతి కాలంలోనే పచ్చ పాలేరుగా మార్చిన మంత్రి తుమ్మల అన్నదాతల పాలిట అపద్బాంధవునిగా నిలిచాడు. బీడు భూములు, నెర్రలు బారిన పంట పొలాలతో నిత్యం దర్శనమిచ్చే పాలేరు ప్రాంతం నేడు మరో కోనసీమ ప్రాంతంగా మారటంతో ఆప్రాంత రైతుల ముఖాల్లో ఒక్కసారిగా అనందం వెల్లివిరుస్తుంది. పాలేరు చెరువు నుంచి ప్రత్యేక పైపులను ఏర్పాటు చేసి భక్తరామదాసు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సాగునీటిని అందించడం జరిగింది. అదేవిధంగా ఉద్యానపంటల విస్తీర్ణం పెంచేందు కు గాను కూసుమంచి మండలం చేగొ మ్మ గ్రామంలో మోడల్ ఉద్యానవన నర్సరీని ఏర్పాటు చేయడం జరిగింది. మత్స్య పరిశ్రమ మీద ఆధారపడిన కార్మికుల ప్రయోజనార్థం పాలేరు చెరువులో క్రేజ్ కల్చరల్ ఫిష్ సాగును విస్తరింపచేయడం జరిగింది. ఇలా వ్యవసాయ అనుబంధ రంగాలను బలోపేతం చేస్తూనే పండించిన పంటలకు సమీపంలోనే వ్యవసాయ మార్కెట్ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు గాను ఆయన ప్రణాళికను రూపొందించారు. అందులో భాగంగానే ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామ పరిధిలో నూతన వ్యవసాయ మార్కెట్ నిర్మాణం చేయించే దిశగా చర్యలు చేపట్టారు. గత కొద్ది రోజుల క్రితమే జిల్లా మార్కెటింగ్ శాఖ రెవెన్యూ అధికారులు సైతం స్థల పరిశీలన పూర్తి చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది.

వెయ్యి కుటుంబాలకు ఉపాధి.. : నూతన వ్యవసాయ మార్కెట్ నిర్మాణం పూర్తి జరిగితే దాదాపు వెయ్యి కుటుంబాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించే అవకాశముంది. ప్రస్తుతం జిల్లాలో ఖ మ్మం మార్కెట్‌తో పాటు నేలకొండపల్లి, మధిర, కల్లూ రు, వైరా, ఏన్కూర్, సత్తుపల్లిలో వ్యవసాయ మార్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఖమ్మం వ్యవసాయ మార్కె ట్ మాత్రం సెలక్షన్ గ్రేడ్ మార్కెట్‌గా ఉంది. ఈ మార్కెట్‌లో దాదాపు 5వేల మంది వరకు కార్మికులు పనిచేస్తున్నారు. నూతనంగా ఏర్పాటయ్యే వ్యవసాయ మార్కెట్‌లో దాదాపు వెయ్యి మంది కార్మికులకు ఉపాధి దొరికే అవకాశముంది. దాదాపు 400 మంది హమాలీలు, 80-100 మంది వరకు ట్రాలీ కార్మికులు, మిగిలిన వా రిలో రెల్లుడు, స్వీపర్లు ఉపాధి పొందనున్నారు. వీరితో పాటు దాదాపు వందమంది కమీషన్ వ్యాపారులు మరో 50 మంది వరకు ఖరీదుదారులకు వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశం ఉంది. ప్రస్తుతం ఖమ్మం మా ర్కెట్‌కు ఎక్కువ మొత్తంలో సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల నుంచి ఎక్కువ మొత్తంలో రైతులు పంట ను తీసుకొస్తున్నందున వారిలో కొంతమంది రైతులు ఈ నూతన మార్కెట్‌కు పంటను తీసుకవచ్చే అవకాశం ఉంది.

అన్నదాతలకు తొలగనున్న అడ్డంకులు..

ప్రతి సంవత్సరం సీజన్‌లో నగర వ్యవసాయ మార్కెట్‌కు పంటలు ఎక్కువ మొత్తంలో రావడం, తద్వారా మార్కెట్ పోటెత్తడంతో అటు పంటను తీసుకొచ్చిన రైతులు, ఇటు మార్కెట్ సమీపంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సుదూరప్రాంతాల నుంచి పంటను తీసుకొచ్చిన రైతులు సకాలంలో క్రయవిక్రయాలు పూర్తి కాకపోవడంతో మార్కెట్‌లోని వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అంతేకాకుండా స్థానిక మార్కెట్‌లోని వ్యాపారులు ఆయా సమయాల్లో సిండికేట్ కావడంతో రైతులు అనుకున్న మేర మద్దతు ధరను పొందలేకపోతున్నారు. ఈ పరిస్థితిని అధ్యయనం చేసిన రాష్ట్ర ప్రభుత్వం పాలేరులో మరో మార్కెట్ నిర్మాణం చేపట్టే యోచనలో ఉన్నట్లు సమాచారం. గత కొద్ది రోజుల క్రితం మద్దులపల్లి ప్రాంతంలో సుమారు 13 ఎకరాలను గుర్తించిన అధికారులు మరికొంత భూమిని సేకరించే యోచన చేస్తున్నారు. ఏదిఏమైనా విరివిగా మార్కెట్ల నిర్మాణం జరిగితే వ్యాపారులలో పోటీతత్వం రావడం, తద్వారా రైతులకు మంచి ధర వచ్చే అవకాశముంది.

నేర రహిత సమాజ స్థాపనకే

నిఘా నేత్రాల ఏర్పాటు

రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్‌ను
ప్రారంభించిన ఎస్‌పీ తప్సిర్ ఇక్బాల్



మాట్లాడుతున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్

ఖమ్మం రూరల్, జనవరి 4 : నేర రహిత సమాజ స్థాపనలో భాగంగానే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ అన్నారు. గురువారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూరల్ మండలంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రానైట్ అసోసియేషన్, కేబుల్ ఆపరేటర్లు, చైనా మిర్చి యాజమాన్యానికి సీపీ కృతజ్ఞతలు తెలిపారు. రూరల్ మండలంలో పలు సెంటర్లలో 32 కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌ను ఆదర్శంగా నిలిపేందుకు హైద్రాబాద్ తరహాలో ఆధునిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు సీపీ తెలిపారు. రానున్న రోజుల్లో నేరం చేయాలంటే నేరస్తుల్లో భయం కలిగేలా పోలీస్ వ్యవస్థను టెక్నాలజీతో ఆధునికరిస్తున్నామన్నారు. ఇప్పటికే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నట్లు తెలిపారు. ఒక్క సీసీ కెమెరా వంద పోలీసులతో సమానం అని ఆయన అన్నారు. నగరంలోని అన్ని గేటెడ కమ్యూనిటి ఇళ్లలో, విద్యా సంస్థలు, అపార్ట్‌మెంట్స్, షాపింగ్‌మాల్స్, సినిమా థియేటర్లు, ప్రైవేట్ వైద్యశాలలు, వాణిజ్య, వ్యాపార, ఆర్థికలావాదేవిలు నిర్వహించే సముదాయాల్లో తప్పనిసరిగా సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రూరల్ సబ్ డివిజన్ పరిధి వ్యాప్తంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, నిఘా వ్యవస్థను పటిష్టం చేస్తామని రూరల్ ఏసీపీ నరేష్‌రెడ్డి తెలిపారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రానైట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సాధు రమేష్‌రెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లూరి మధుసూదన్‌రావు, వేముల రవి, కేబుల్ ఆపరేటర్ నాగిరెడ్డిలకు సీపీ, అడిషన్ డీఎస్‌పీ, ఏసీపీ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎస్‌పీ సురేష్‌కుమార్, సీఐ తిరుపతిరెడ్డి, ఎస్‌ఐలు చిరంజీవి, తోట వెంకటేశ్వర్లు, సర్వయ్య, రఘు, భానుప్రకాష్, ఎంపీపీ మేళ్లచేర్వు లలిత, జడ్పీటీసీ దరావత్ భారతి, కార్పొరేటర్ దరావత్ రామ్మూర్తినాయక్, మండల ప్రజాప్రతినిధులు, పలువురు ఉన్నారు.

ఏసీబీ వలలో...

రూ. 2వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన
ఖమ్మం సర్కిల్ -2 అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఏసుపాదం

ఖమ్మం క్రైం : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి భారీగా వేతనాలను పెంచారు. అయినా కొందరు అవినీతి అధికారులు ఏ పనిచేయాలన్నా చేయి తడిపితే గాని పనికాదంటూ మొండికేస్తున్నారు. గురువారం ఖమ్మం సర్కిల్-2 అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ అంబటి ఏసుపాదం తన వద్దకు ట్రావెల్స్ రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన బాణోత్ శ్రీనివాస్ అనే వ్యక్తి నుంచి కొంత లంచం డిమాండ్ చేశాడు. బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించగా రంగంలో దిగిన అధికారులు ఏసుపాదం తన కార్యాలయంలో రూ.2వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం హైదరాబాద్‌లోని ఏసీబీ కోర్టుకు తరలించారు. ఈ దాడుల్లో వరంగల్ ఏసీబీ డీఎస్పీ బీవీ సత్య నారాయణ, ఖమ్మం ఏసీబీ సీఐలు రమణమూర్తి, పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.



పట్టుబడిన అధికారిని ప్రశ్నిస్తున్న ఏసీబీ అధికారులు, వృత్తంలో లంచం తీసుకుంటు పట్టుబడిన ఏసుపాదం

పాలేరు
ntnews.com ntkhammam.com

చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలి

తిరుమలాయపాలెం, జనవరి 4: చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహణ పెంచుకోవాలని జిల్లా లీగల్ అదారటీ సెక్రటరీ జడ్జీ వినోద్‌కుమార్ అన్నారు. మండలంలోని తెట్టెలపాడులో గురువారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్యతిధిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజలు తమ హక్కులను పొందాలన్న అన్యాయాలు అక్రమాలకు గురికాకుండా ఉండాలన్న చట్టాల గురించి తెలిసి ఉండాలన్నారు. ప్రజలకు చట్టాల పట్ల అవగాహణ కల్పించేందుకు జిల్లా నాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు చట్టాల గురించి తెలియక పోవడానికి సామాజిక ఆర్థిక అసమానతలే కారణమని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రకారం చట్టాలు అందరికి సమానమేనని తెలిపారు. ఏడాదికి రూ.లక్ష లోపు ఆదాయం కల్గిన వారు, ఎస్సీ ఎస్టీలు, వికలాంగులు, వృద్దులు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవ పొందవచ్చన్నారు. శాశ్వత, సత్వర న్యాయం పొందడానికి





మాట్లాడుతున్న జిల్లా లీగల్ అథారటీ సెక్రటరీ జడ్జీ వినోద్‌కుమార్, హాజరైన ప్రజలు

లోక్‌ఆదాలత్‌ల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. వివిధ ప్రభుత్వ పథకాలు దక్కని అర్హులు, అన్యాయాలకు అక్రమాలకు గురైనవారు ఉచిత న్యాయ సేవా ద్వారా ప్రయోజనం పొందవచ్చునని చెప్పారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, బాలకార్మికులు, వినియోగదారుల చట్టాల గురించి ఆయన ప్రజలకు అవగాహణ కల్పించారు. ఈ సంధర్భంగా ఖమ్మం న్యాయవాది సంజీవ్‌కుమార్ అందించిన దుప్పట్లను వృద్దులకు పంపిణి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగయ్య, ఎస్ఎంసీ చైర్మన్ ఎల్లే ఉప్పలయ్య, ఎంపీడీవో వెంకటపతిరాజు,ఎస్ఐ సర్వయ్య, హెచ్ఎం కోటేశ్వరమ్మ, గ్రామపెద్దలు పుసులూరి రమేష్‌బాబు, చిర్రా కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన జానపద కళాకారులు

ముదిగొండ: జానపద కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇన్స్యూరెన్సు కార్డులు పంపిణీ చేయటం పట్ల జానపద కళాకారుల సంఘం జిల్లా అద్యక్షుడు పమ్మి రవి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జానపద కళాకారులు పలు కార్యక్రమాలకు వెళ్తున్న సందర్భాల్లో పలు ప్రమాదాలు జరిగి నష్టపోయిన సందర్భాలున్నాయన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో సమస్యను శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, ప్రభుత్వ సలహాదారు రమణాచారి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన వివరించారు. దీంతో ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి కళాకారులందరికీ ఇన్సూరెన్సు కార్డులు అందించారన్నారు. తమను ఆదుకున్న కేసీఆర్‌కు ఎప్పుడు రుణపడి ఉంటామన్నారు.

దాతృత్వం ఒక మంచి గుణం: ఎంపీపీ



విద్యార్థులకు ప్లేట్లు అందజేస్తున్న ఎంపీపీ

ముదిగొండ: దాతృత్వం ఒక మంచి గుణమని ప్రతిఒక్కరికి దాతృత్వ ఆలోచన ఉండాలని ఎంపీపీ పసుపులేటి లక్ష్మి అన్నారు. మండలంలోని సువర్ణాపురం పాఠశాలలో విశ్రాంత ఉద్యోగి పరిశ పుల్లయ్య తన మనుమరాలి పుట్టిన రోజు సందర్భంగా గురువారం బీరువా, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయటానికి ప్లేట్లు వితరణ చేసారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో బీద విద్యార్థులు చదువు కుంటున్నారని వారి కోసం పలువురు దాతలు ముందుకు వచ్చి ఆదుకుంటున్నారన్నారు. పాఠశాలలోని విద్యార్థులందరికీ ప్లేట్లు, బీరువాను హెచ్ఎంకు అం దించారు. కార్యక్రమంలో సర్పంచ్ తోట మౌనిక, విద్యాకమిటీ చైర్మన్ మొర్రిమేకల లింగయ్య, హెచ్ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు విజయలక్ష్మి పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రీడా సామగ్రి వితరణ

ఖమ్మం రూరల్: మండలంలోని తెల్దారుపల్లి, తల్లంపాడు హైస్కూల్ విద్యార్థులకు గురువారం లయన్స్‌క్లబ్ అఫ్ ఖమ్మం వారు క్రీడా సామగ్రి అందజేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కొంకిమళ్ల విశ్వేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడలు రాణించాలన్నారు.దేహదారుఢ్యానికి క్రీడలు తొడ్పతాయన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో కూడ రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శేషగిరి, హెచ్ఎంలు కొత్తపల్లి వెంకటరెడ్డి, ప్రసాద్, లయన్స క్లబ్ అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, గోపాల్, లక్ష్మినరసింహరావు, తమ్మినేని కమలమ్మ, ఉప సర్పంచి జాలారు సంగయ్య, సిద్ధినేని కోటయ్య తదితరులు ఉన్నారు.

డ్రమ్‌సీడర్ ద్వారా నాటిన వరి విత్తనాలు

ఖమ్మం రూరల్: ఆధునిక వ్యవసాయంలో భాగంగా రైతులకు డ్రమ్ సీడర్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు రూరల్ ఏవో నాగేశ్వరారావు తెలిపారు. గురువారం మండలంలోని ఏదులాపురంలో రైతు యర్ర ప్రభాకర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఈ నూతన విధానంతో వరి విత్తనాలు నాటారు. ఈ విధానం వలన కేవలం 15కేజీల వరి విత్తనాలతో నాటే అవకాశం ఉంటుందన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పొందే అవకాశం ఉన్న ఈ విధానాన్ని రైతులు అలవరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

కమిషనర్ వ్యాపారిపై రైతుల ఆగ్రహం

ఖమ్మం రూరల్: అరుగాలం శ్రమించి పండించిన పంటను తీసుకవచ్చి మార్కేట్లో విక్రయించి రైతులు తమ డబ్బులను వ్యాపారి వద్ద ఉంచి నమ్మి మోసపోయిన రైతన్నలు అగ్రహం వ్యక్తం చేశారు. మండలలోని నాయుడుపేట గ్రామానికి చెందిన లింగాల జానయ్య గత కొన్ని సంవత్సరాలుగా ఖమ్మం వ్యవసాయ మార్కేట్లో కమిషన్ వ్యాపారం చేస్తున్నాడు. ఈక్రమంలో రైతులు నమ్మి వారి డబ్బులను చాల మంది దాచుకున్నారు. గురువారం ఒక్కసారిగా సదురు వ్యాపారి కోటికి పైగా ఐపీ దాఖాలు చేశాడని వార్త వ్యాపిండచంతో రైతులు ఇంటి మీదకు వచ్చి కిటికిలు పగలగోట్టి, అగ్రహం వ్యక్తం చేశారు. కాగా నాయుడుపేటలో గల తన మూడు ఇండ్లను అమ్ముకుని, పరారిలో ఉన్నాడని తెలిసింది.

7న గంగాదేవి చెరువు ఆయకట్టుకు నీరు విడుదల



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నా నాగన్న

కూసుమంచి, నమస్తే తెలంగాణ: కూసుమంచిలోని గంగాదేవి చెరువు ఆయకట్టు పంటలకు యాసంగి నీటిని ఈనెల 7న విడుదల చేస్తున్నట్లు గంగాదేవి చెరువు నీటి సంఘం అధ్యక్షుడు చెన్నా నాగన్న, నర్సింహులగూడెం ఎత్తిపోతల పథకం చైర్మన్ తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఆయకట్టు రైతులు, నీటి సంఘం కమిటీల సమావేశంలో వారు మాట్లాడుతూ నర్సింహులగూడెం ఫేజ్-2 ఎత్తిపోతల పథకం ద్వారా కూసుమంచి గంగాదేవి చెరువుకు యాసంగి పంటల సాగు కోసం నీటిని విడుదల చేయడంతో చెరువు నిండి జలకళలాడుతుందన్నారు. వర్షాకాల సీజన్‌లో ఎత్తిపోతల పథకం ద్వారా నీరు వచ్చి చేరడంతో పంటలు సాగు చేయడం జరిగిందని, దిగుబడి బాగా వచ్చిందన్నారు. నీటిని సమయానుకూలంగా విడుదల చేస్తామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ బారీ శ్రీను, రైతులు బారీ వీరభద్రం, గుండా మోహన్‌రెడ్డి, ఎండీ.ఆజీజ్, అర్వపల్లి జనార్ధన్, విష్ణు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

నేలకొండపల్లి, జనవరి 4: కేంద్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలుచేసి, సీపీఎం విధానాన్ని వెంటనే రద్దు చేయాలని మండల సీపీఎస్ ఉపాధ్యాయుల సంఘం నాయకులు కోరారు. నేలకొండపల్లిలోని మండల వనరుల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పుసులూరి ఉపేందర్ మాట్లాడారు. ఈసందర్భంగా ఈనెల 27న టీఎస్ సీపీఎస్ఈయూ ఆధ్వర్యంలో గజ్వేల్‌లో జరుగనున్న అయుత ధర్మ దీక్షను విజయవంత చేయాలని కోరుతూ పోస్టర్‌ను ఎంఈవో పురుషోత్తమరావు ఆవిష్కరించారు. ఈకార్యక్రమాన్ని సీపీఎస్ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల పీఆర్టీయూ అధ్యక్షుడు రత్నకుమార్, ఏపీటీఎఫ్ నాయకులు జగన్నాధం, సీపీఎస్ ప్రధానకార్యదర్శి మరికంటి గోవిందరావు, నాయకులు సురేష్, శ్రావణ్, రమేష్, కవిత, ఉష, నాగేశ్వరరావు, గంగాభవాని, సునిత, గాంధి తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ మోటార్లకు ఆటో స్టార్టర్లు తొలగించాలి



మాట్లాడుతున్న విస్తరణ అధికారి జాన్‌బాబా

కూసుమంచి, నమస్తే తెలంగాణ, జనవరి 4: తెలంగాణ ప్రభుత్వం 24గంటల విద్యుత్‌ను అందిస్తున్న సందర్భంలో రైతులందరూ తమ వ్యవసాయ మోటర్లకు ఉన్న ఆటో స్టాటర్లను తొలగించాలని కూసుమంచి వ్యవసాయ విస్తరణ అధికారి ఎండీ.జానిబాబా, టీ.రవితేజలు కోరారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో రైతులకు ఏర్పాటు చేసిన అవగాహణ సదస్సులో వారు మాట్లాడుతూ ఈనెల 1 నుంచి ప్రభుత్వం 24గంటల విద్యుత్‌ను ఇస్తున్న క్రమంలో వ్యవసాయ మోటర్లకు స్టాటర్లు అవసరం లేదని, తద్వారా మోటర్లు, ట్రాన్స్‌పార్మర్లు కాలిపోయే అవకాశం ఉందన్నారు. అనంతరం వ్యవసాయ భూమలు వద్దకు వెళ్లి వ్యవసాయ మోటర్ల వద్ద ఉన్న ఆటోమెటిక్ స్టాటర్లను తొలగించారు. కార్యక్రమంలో సర్పంచ్ బారీ వెంకటమ్మ, ఎంపీటీసీ బారీ శ్రీనివాస్, రైతు సమితి జిల్లా సభ్యులు వీరవెల్లి నాగేశ్వరరావు, టీఆర్ఎస్ నాయకులు మాదాసుఉపేందర్, బారీ వీరభద్రం, యూత్ అధ్యక్షుడు అర్వపల్లి జనార్ధన్, రైతులు పాల్గొన్నారు.

జక్కేపల్లి ఎంపీటీసీ ఏకగ్రీవానికి టీఆర్ఎస్ ప్రయత్నాలు

కూసుమంచి, నమస్తే తెలంగాణ: జక్కేపల్లి ఎంపీటీసీ ఉప ఎన్నికకు నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు పోటీలో ఉండాలా..? వద్దా..? అనే విషయంపై తర్జన భర్జన పడుతున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సొంత నియోజకవర్గం కావడం అభివృద్ధి పనులు చేస్తున్న సందర్భంలో నామినేషన్ దాఖలు చేసిన పార్టీలు, అభ్యర్థులు బరిలో ఉండాలా..? ఉండోద్దా అనే విషయంపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. పూర్తి వివరాల్లోక వెళ్తే కూసుమంచి మండలంలోని జక్కేపల్లి ఎంపీటీసీ ఉప ఎన్నిక నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. ఎంపీటీసీ ఆజ్మీర బుజ్జి మృతి చెందగా అనివార్యమైన ఉప ఎన్నికకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. డిసెంబర్ 27 నుంచి జనవరి 2 వరకు నామినేషన్లు దాఖలు చేసారు. టీడీపీ అభ్యర్థిగా గోరిలపాడుతండాకుచెందిన బానోతు సక్కి, కాం గ్రెస్ అభ్యర్థిగా గంగబండతండాకు చెందిన బోడ ఉపేంద్రమ్మ, టీఆర్ఎస్ అభ్యర్థిగా గంగబండతండాకు చెందిన వీరభద్రమ్మ, సీపీఎం అభ్యర్థిగా మల్లేపల్లి గ్రామానికి చెందిన బానోతు భారతి నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థులందరూ ఆయా పార్టీలకు సంబంధించిన బీఫామ్‌లను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. దీంతో ప్రస్తుతం ఆ నలుగురు నామినేషన్లు దాఖలు చేయగా అంగీకరించినట్లు ఎన్నికల అధికారి ధన్‌రాజ్ తెలిపారు.

రేపు ఉపసంహరణ

జక్కేపల్లి ఎంపీటీసీ ఉప ఎన్నికకు చతుర్ముఖ పోటీ నెలకొంది. నాలుగు ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసారు. ఈనెల 6న మధ్యాహ్నం 3గంటల వరకు ఉపసంహరణ కార్యక్రమం ఉండగా, ఎంత మంది బరిలో ఉంటారనే విషయంపై చర్చ జరుగుతోంది. అయితే ప్రధానంగా జక్కేపల్లి ఎంపీటీసీ ఎన్నిక నాలుగు పార్టీలు ఛాలెంజ్‌గా తీసుకోగా టీఆర్ఎస్ పార్టీ వైపు ఎక్కువమంది మొగ్గు చూపుతున్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రజా రంజక పాలన, అభివృద్ధి బావుట, పథకాల అమలులో పారదర్శకత, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆభివృద్ధి మంత్రం జక్కేపల్లి ఎంపీటీసీ ఎన్నికకు కీలక రోల్ కానున్నాయి.

విజయం టీఆర్ఎస్‌దే

జక్కేపల్లి ఉప ఎన్నిక విషయంలో అభ్యర్థులు బరిలో నిలిస్తే టీఆర్ఎస్ పార్టీ విజయం నల్లేరు మీద నడకే. అభివృద్ధి పథంలో నడుస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మద్దతు తెలిపేందుకు ప్రజలు మక్కువ చూపుతున్నారు. జక్కేపల్లి ఎంపీటీసీ ఉప ఎన్నిక విషయంలో జక్కేపల్లి, మల్లేపల్లి ప్రజలు ఎంపీటీసీ ఎన్నిక విషయంలో సంపూర్ణ మద్దతు తెలిపే అవకాశం ఉన్నట్లు కొందమంది ఎంపీటీసీ ఎన్నికల్లో కచ్చితంగా టీఆర్ఎస్ పార్టీ జయకేతనం ఎగరవేయడం ఖాయం.

పశుసంవర్ధక శాఖ జేవీవో చంద్రశేఖర్ మృతి



చంద్రశేఖర్ భౌతికాయం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

నేలకొండపల్లి, జనవరి 4: పశుసంవర్ధకశాఖలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్‌గా పనిచేస్తున్న, నేలకొండపల్లికి చెందిన గొడుగు చంద్రశేఖర్(45) అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున హైదరాబాద్‌లో చనిపోయాడు. టీఆర్ఎస్ పార్టీ నాయకురాలు, నేలకొండపల్లి-3 ఎంపీటీసీ శీలం వెంకటలక్ష్మీ అల్లుడైన చంద్రశేఖర్ భౌతికకాయాన్ని గురువారం సాయంత్రం పలువురు ప్రముఖులు సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. గతంతో నేలకొండపల్లిలో పనిచేసిన చంద్రశేఖర్ ప్రస్తుతం ముదిగొండ మండలం మాధాపురంలో పశుసంవర్ధక శాఖలో జేవీవోగా విధులు నిర్వర్తిస్తున్నాడు. పశుసంవర్ధక శాఖ తరపున రూ.20 వేలను మృతుడు చంద్రశేఖర్ కుటుంబానికి దహన సంస్కరాలు నిమిత్తం అందజేశారు. భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో ఖమ్మం విజయ డెయిరీ చైర్మన్ సామినేని హరిప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉన్నం బ్రహ్మయ్య, గాయత్రి గ్రానైట్ గ్రూప్స్ అధినేత వద్దిరాజు రవిచంద్ర, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెన్నపూసల సీతరాములు, కార్యదర్శి కోటి సైదారెడ్డి, ఎంపీపీ నందిగామ కవితారాణి, మండల మహిళా అధ్యక్షురాలు చెరువు స్వర్ణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు మైసా శంకర్, సర్పంచ్‌లు వంగవేటి నాగేశ్వరరావు, గుగులోత్ వీరమ్మ, ఎంపీటీసీ చిలకల సీతరామమ్మ, మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు, పశుసంవర్ధకశాఖ ఏడీ బోడేపూడి శ్రీనివాసరావు, ముదిగొండ మండల పశువైద్యాధికారి డాక్టర్ అనంతు హరిష్, మండల పశువైద్యాధికారి డాక్టర్ సంజయ్‌రెడ్డి, ప.సం.శా పారా స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు టి.వెంకటేశ్వర్లు, యూనియన్ నాయకులు పుల్లయ్య, మంగయ్య, సత్యనారాయణ, శేషగిరిరావు, కృష్ణ, స్వరూప, సౌజన్య, ఈశ్వరి, విజయరాణి, శిల్ప, సువర్చలా, నాయకులు కైలాసపు వెంకటేశ్వర్లు, మామిడి వెంకటేశ్వర్లు, జెర్రిపోతుల సత్యనారాయణ, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, ఏటుకూరి రామారావు, రావెళ్ల సుదర్శన్‌రావు ఉన్నారు.

బడీడు పిల్లలు పాఠశాలకు వచ్చేలా ఎస్ఎంసీలు కృషి చేయాలి

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 4: పాఠశాల విద్య పటిష్టతలో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ)ల ప్రాముఖ్యత ఎంతో ఉందని, బడీడు పిల్లలందరూ పాఠశాలకు వచ్చేలా ఎస్ఎంసీ సభ్యులు కృషి చేసేలా ప్రయత్నించాలని డీఈఓ డీ వాసంతి సూచించారు. గురువారం నగరంలోని డైట్‌లో నిర్వహించిన కాంప్లెంక్స్ ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న విషయాన్ని క్షేత్ర స్థాయికి తీసుకువెళ్ళేలా ఎస్ఎంసీ సభ్యులు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. పిల్లల హక్కుల గురించి వివరించారు. మన బడి- మన యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అభివృద్ధికి సహాకరిస్తున్న ఎస్ఎంసీని మండల స్థాయిలో సత్కరించాలని సూచించారు. కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డి సత్యనారాయణ, డీసీపీఓ విష్ణువందన, సెక్టోరల్ ఆఫీసర్ ఎస్ అజిత, రిసోర్స్ పర్సన్స్ డీ పుల్లయ్య, కే మార్కు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ వాసంతి

వాసవీక్లబ్ రీజియన్ చైర్మన్ల నియామకం

మయూరిసెంటర్, జనవరి 4: వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ 106 ఏ(ఖమ్మం జిల్లా)కు 2018 రీజియన్ చైర్మన్లుగా గుమ్మడివెల్లి శ్రీనివాస్, మంకాల మల్లేశ్వర్‌లు నియమితులయ్యారు. 2017సంవత్సరంలో జోన్ చైర్మన్లుగా అత్యున్నత సేవలు అందజేసినందుకు గాను వీరికి రీజియన్ చైర్మన్లుగా పదోన్నతి కల్పించారు. గురువారం ఖమ్మం జిల్లా కార్యాలయంలో వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు తాడిపర్తి వెంకట్రావు, జిల్లా గవర్నర్ చీదిరాల లింగయ్య వీరిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. వీరి ఎంపిక పట్ల ఇంటర్నేషన్ ఆఫీసర్లు గెల్లా కృష్ణవేణి, మాడిశెట్టి మదన్‌మోహన్, గెల్లా జగన్‌మోహన్‌రావు, జిల్లా క్యాబినెట్ కార్యదర్శి జగన్నాథం, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్లు గోళ్ల రాధాకృష్ణమూర్తి, మాశెట్టి వరప్రసాద్, హరినాథ్, శేఖర్, శ్రీనివాస్, మల్లికార్జున్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఈఎల్‌టీఏ అధ్యక్షురాలు శిరీషకు రాష్ట్రస్థాయి అవార్డు

కల్లూరు, జనవరి 4: సావిత్రిభాయి పూలే 187వ జయంతి సందర్భంగా స్త్రీ సాధికారిత కోసం కృషి చేసిన రాష్ట్రవ్యాప్తంగా 187 మందిని రాష్ట్రస్థాయి అవార్డుతో సత్కరించారు. హన్మకొండలోని అంబేద్కర్ నగర్‌లో జరిగిన కార్యక్రమంలో మండలానికి చెందిన ఉపాధ్యాయురాలు, ఖమ్మం జిల్లా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈఎల్‌టీఏ) అధ్యక్షురాలు దిగుమర్తి శిరీషను అవార్డుతో ఘనంగా సత్కరించారు. అవార్డు సాధించిన శిరీషను కల్లూరు బాలికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు అభినందించారు.



శిరీషను అభినందిస్తున్న నిర్వహకులు

క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఎస్‌బీఐటీ విద్యార్థుల ఎంపిక

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 4: నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలకు చెందిన విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చింతనిప్పు లాలయ్య తెలిపారు. కోడ్ ల్యాబ్స్ సంస్థ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో కళాశాల నుంచి 47 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారన్నారు. రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూలలో దశల వారీగా అర్హత సాధించి ట్రైనీ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌లుగా ఎంపికయ్యారన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను డైరక్టర్స్ ఎస్‌వీ సూర్యనారాయణ, ప్రొఫెసర్ కొండపల్లి రామారావు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పన్నాల కృష్ణమూర్తి, టీపీఓ శ్రీనివాస్ తదితరులు అభినందించారు.



ప్లేస్‌మెంట్స్‌కు ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

7నుంచి బయ్యారంలో మూడు జిల్లాల క్రికెట్ టోర్నీ

బయ్యారం, జనవరి 4: మానుకోట, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు చెందిన క్రికెట్ టోర్నిని ఈ నెల 7వ తేది నుంచి బయ్యారంలోని సంతరోడ్‌లోగల క్రీడా స్థలంలో నిర్వహించనున్నట్లు నిర్వహుకులు నగేష్, వేణు, నాగరాజు, నాగేందర్‌లు తెలిపారు. ఈక్రీడలను స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభిస్తారని, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. విజేతలకు మొదటి బహుమతి 15, 116, ద్వితీయ బహుమతి 7,516 ఇస్తామన్నారు. వివరాల కోసం 8891132727, 8297212908 నెంబర్లను సంప్రదించాలని నాగేందర్ కోరారు.

నేటి నుంచి మూడు జిల్లాల స్థాయి ఫొటోగ్రాఫర్స్ క్రికెట్ పోటీలు

మరిపెడ, నమస్తే తెలంగాణ, జనవరి 4: ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల స్థాయి ఫొటోగ్రాఫర్స్ క్రికెట్ పోటీలను శుక్రవారం నుంచి 10వ తేదీ వరకు మరిపెడ బంగ్లాలోని ఇండెన్ గ్యాస్ గోదాం ఎదురుగా ఉన్న ఔట్ ప్లేగ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్నట్లు పోటీల నిర్వాహకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటో గ్రాఫర్స్ కార్యవర్గ సభ్యులు ఎస్‌కే ఫకృద్దీన్, మరిపెడ బాధ్యులు భద్రునాయక్ తెలిపారు. గురువారం స్థానిక ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనంలో వారు విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం ప్రారంభమయ్యే పోటీలను డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదె లింగమూర్తి ప్రారంభిస్తారన్నారు. ఈపోటీల కోసం ఇప్పటికే ఈ మూడు జిల్లాల నుంచి 20కి పైగా జట్లు ఎంట్రీ నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ. 10వేల 116, ద్వితీయ బహుమతి రూ.5, 116 నగదు పారితోషికంతో పాటు మెమోంట్లను అందచేస్తున్నట్లు చెప్పారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన బ్యాట్స్‌మెన్, బౌలర్లకు వ్యక్తిగత బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. సమావేశంలో స్థానిక ఫొటో గ్రాఫర్స్ జాటోతు నరేశ్, నర్సయ్య, లింగన్న, అభి, అజ్మీరా నరేశ్, చంటి, రఘు, దశరథ, ఎల్‌వీ రమణ, గుగులోతు రవి తదితరులు ఉన్నారు.

తీర్థాల జాతర వేలం పాట ఖరారు



వేలం పాట నిర్వహిస్తున్న ఎండోమెంట్ సభ్యులు

ఖమ్మం రూరల్, జనవరి 4: మహ శివరాత్రికి రూరల్ మండలం తీర్థాలలో శ్రీ సంఘమేశ్వర స్వామికి నిర్వహించనున్న జాతరకు గురువారం ఆలయ అధికారులు వేలం పాట ఖరారు చేశారు. కొబ్బరికాయలు-3.12లక్షలు, లడ్డు ప్రసాదం-1.98లక్షలు, కొబ్బరిచిప్పలు- 1.08లక్షలు, మరమరాలు-72వేలు, జేయింట్ వీల్-71వేలు, ఖాళీ స్థలాలు-20వేలు, మొత్తం వేలం పాట ద్వారా ఆలయానికి రూ. 9.67లక్షలు వచ్చినట్లు ఆలయ చైర్మన్ కొప్పుల చంద్రశేఖర్ తెలిపారు. గత సంవత్సరం కంటే రూ.40వేలు అదనంగా వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పీ.ప్రసాద్, సర్పంచ్ వడ్డే కస్తూరమ్మ, స్థానికులు వడ్డే రామయ్య, వేలందారులు ఉన్నారు.

సినిమాలు

ఖమ్మం

వినోద	ఎంసీఏ
ఆదిత్య	ఒక్క క్షణం
శ్రీనివాస	హలో
నర్తకి	ఖాకీ
శ్రీతిరుమల	టైగర్ జిందా హై
శ్రీసుందర్‌మ్యాక్స్	ప్రాజెక్ట్-జడ్
కిన్నెరసాని	2 కంట్రీస్
సాయిరాం	...

మధిర

వాసవి	---
లక్ష్మీశ్రీనివాస	హలో
శాంతి	ఎంసీఏ

సత్తుపల్లి

శ్రీసాయిబాలాజీ	ఎంసీఏ
శ్రీబాలాజీ	హలో
శ్రీనివాస	ఒక్క క్షణం



గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : అనుకున్న పనులు సమయానికి పూర్తి కాకపోవటం లేదా అనుకోని అడ్డంకులు రావటం వలన మానసికంగా చికాకుకు, కలతకు లోనవుతారు. మీ స్నేహితుల కారణంగా సమస్య కొంత తగ్గుతుంది. మీ పిల్లల ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. ఆర్థిక సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

వృషభం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఇతరుల విషయాలలో జోక్యం చేసుకుని అవమానం పాలవకండి.

మిథునం మీ మనసు, ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనాలోచిత నిర్ణయాల కారణంగా ఆత్మీయులతో వివాదాలు ఏర్పడటం కానీ, వారి కోపానికి గురవటం కానీ జరగవచ్చు. ఉద్యోగం , పని విషయంలో నిర్లక్ష్యం చేయకండి. మీ బంధువులలో ఒకరి నుంచి అనుకోని సాయాన్ని పొందుతారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఆర్థిక విషయాలు పెద్దగా అనుకూలించవు.

కర్కాటకం : ఇతరులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది. మీ మాటతీరు కానీ, వ్యవహార శైలికానీ ఎదుటివారిని ఇబ్బంది పెట్టే అవకాశముంది. వివాదాల్లో తలదూర్చకండి, దాని కారణంగా మీ ఆత్మీయులు దూరమయ్యే అవకాశముంటుంది. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది.

సింహం : మీ స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారు. మీ జీవితభాగస్వామి మీకు అనుకోని బహుమతి అందించే అవకాశమున్నది. ఉద్యోగ విషయంలో సామాన్యదినం. ఎక్కువసేపు ఇంటిలో ఉండాలని, కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు.

కన్య : ఈ రోజు ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. ఖర్చులు పెరిగే అవకాశముంటుంది. మీ కుటుంబ సభ్యుల కొరకు లేదా విలువైన వస్తువులు కొనుగోలు చేయటం కొరకు ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తారు. మాట విషయంలో జాగ్రత్త అవసరం. మీ మాట కారణంగా ఇబ్బందులు వచ్చే అవకాశముంటుంది.

తుల : ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. అనుకోని విధంగా డబ్బురావటం కానీ, లేదా మిత్రులు, బంధువుల ద్వారా ఆర్థిక సహాయం అందటం కానీ జరుగుతుంది. మీరు తలపెట్టిన పనులు సులువుగా పూర్తి చేయగలుగుతారు. ఉద్యోగంలో కానీ వ్యాపారంలో కానీ అనుకోని శుభపరిణామాలుంటాయి.

వృశ్చికం : మీ వ్యాపార లేదా ఉద్యోగ సంబంధ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. అలాగే విదేశీయానం గురించి కానీ, ఉద్యోగంలో మార్పు గురించి కానీ మీరు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్థి సంబంధ వ్యవహారాలకు, పై అధికారులను కలవటానికి అనుకూల దినం. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

ధనుస్సు : దూరప్రదేశం నుంచి వచ్చిన మిత్రులను కానీ, చిన్ననాటి మిత్రులను కానీ కలుసుకుంటారు. అలాగే విదేశీయానానికి సంబంధించి ఒక ముఖ్యసమాచారాన్ని అందుకుంటారు. పని ఒత్తిడి కారణంగా అలసటకు గరవుతారు. అనుకోని ఖర్చులు అవుతాయి. ఆధ్యాత్మిక క్షేత్రదర్శనం చేసుకుంటారు.

మకరం : చేపట్టిన పనుల్లో అనుకోని ఆటంకాలు ఎదురవుతాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. మానసికంగా ఒత్తిడికి లోనవుతారు. మాట విషయంలో జాగ్రత్త అవసరం. అపార్థాల కారణంగా బంధువులతో వివాదాలు ఏర్పడతాయి. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మీ పిల్లల గురించి శుభవార్త వింటారు.

కుంభం : ఈ రోజు మీ వృత్తికి సంబంధించిన ఒప్పందాలు పూర్తి చేస్తారు. కొత్త ప్రాజెక్టులు కాంటాక్టులు పూర్తి చేస్తారు. మీ వ్యాపార భాగస్వామితో వ్యవహారం చేసేటప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర అపోహలకు తావివ్వకండి. మీ జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలో అనుకూల ఫలితాలు ఏర్పడతాయి.

మీనం : ఈ రోజు మీరు చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. ఆవేశానికి, అత్యుత్సాహానికి పోకుండా పనులు పూర్తి చేయండి. మీ పై అధికారులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్త అవసరం. మీ ఆరోగ్యం మెరుగుపడుతుంది. బ్యాంకు లేదా వ్యక్తుల నుంచి రావలసిన ఆర్థిక సహాయం అందుతుంది.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

రైతులను ఆదుకోవడమే సీఎం కేసీఆర్ ధ్యేయం

ఎమ్మెల్యే మదన్‌లాల్





వైరా ప్రాజెక్టు ఎస్కేప్ కెనాల్‌లో నీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మదన్‌లాల్

ఏన్కూరు, జనవరి 4 : రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతో 24గంటల ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ అన్నారు. ఎన్ఎస్‌పీ సాగర్ కాలువ నుంచి వైరా రిజర్వాయర్‌కు వెళ్లే ఎస్కేప్ లాకులను తిమ్మారావుపేట సమీపంలో గురువారం ఆయన పరిశీలించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సాగర్ జలాలను కూడా వైరా రిజర్వాయర్‌లో నింపడం జరుగుతుందని, రైతులు సాగునీటిని సైతం పొదుపుగా వాడుకోవాలన్నారు. వైరా రిజర్వాయర్‌లో పుష్కలంగా నీరునిల్వ ఉండటం వల్ల చుట్టుపక్కల గ్రామాలకు భూగర్భజలాలు పెరిగి తాగునీటికి కూడా ఇబ్బందులు లేకుండా ఉంటుందని, ఈ ప్రాంత ప్రజలకు ఆర్థికంగా నెలదొక్కుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తున్నానన్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు భరోసా కల్పించేందుకే 24గంటల విద్యుత్ సరఫరా అనేది కొనసాగించడం జరిగిందని, రాత్రిపూట విద్యుత్ వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా సీఎం కేసీఆర్ నిర్ణయంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన రైతన్నలకు ఇదో గొప్ప వరంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఆర్ఎస్ నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు(బుజ్జి), జిల్లా రైతు సమన్వయసమితి నాయకుడు గుత్తా వెంకటేశ్వరరావు, టీఆర్ఎస్ నాయకులు వనమా విశ్వేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, ఏన్కూరు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్లు భూక్యా సక్రు నాయక్, ధరావత్ నర్సింహారావు, తన్నీరు నాగేశ్వరరావు, యండ్రాతి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కోటి ఎకరాలకు సాగునీటి కోసం...
కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది?
ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్న



ఖమ్మం సిటీ, జనవరి 4 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రాజెక్టులను నిర్మించి కోటి ఎకరాలకు నీరందించే విషయంలో నిధుల కోసం కేంద్రాన్ని సంప్రదించిన విషయంపై కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్లమెంట్‌లో లిఖితపూర్వక ప్రశ్నను అడిగారు. అందుకు సంబంధితశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘువాల్ సమాధానమిస్తూ 2018-18 ఆర్థిక సంవత్సరానికి గానూ తెలంగాణ రాష్ట్రంలో 11 ప్రాజెక్టులను ఏర్పాటుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చిందన్నారు. ప్రధాన మంత్రి కృషి సంచయ్ యోజన ద్వారా వేగవంతమైన నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా తెలంగాణలో 6ప్రాజెక్టులు 2016-17నాటికి అర్హత సాధించాయన్నారు. ఇప్పటివరకు ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం రూ. 547.625 కోట్లను విడుదల చేసిందని స్పష్టంచేశారు. 2017-18కి గానూ తెలంగాణ ప్రభుత్వం రెండు ప్రాజెక్టులు రాజీవ్ భీమా లిఫ్ట్ ఇరిగేషన్ పథకంతో పాటు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు-2వ దశ కోసం కేంద్ర సహాయానికి ప్రతిపాదనలు సమర్పించిందన్నారు. రాజీవ్ భీమా ప్రాజెక్టుకు సంబంధించి క్లియరెన్స్‌ను పొందకపోవడం వలన దానికి నిధులు విడుదల చేయలేదన్నారు. అయితే పథకం మార్గదర్శకాల ప్రకారం ఎస్ఆర్‌పీఎస్ అండ్ ప్రాజెక్టు-2 నిర్మాణానికి రూ. 13.242కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.

భద్రాచలం సబ్‌కలెక్టర్‌గా పమేలా సత్పతి

రామున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు

ఏజెన్సీని మరింత తీర్చిదిద్దుతా: సత్పతి

భద్రాచలం, నమస్తే తెలంగాణ :భద్రాచలం నూతన సబ్ కలెక్టర్‌గా నియమితులైన పమేలా సత్పతి గురువారం భద్రాచలం చేరుకున్నారు. ఆర్డీవోగా పనిచేసిన శివనారాయణరెడ్డి నుంచి సబ్ కలెక్టర్‌గా ఆమె బాధ్యతలు స్వీకరించారు. సీటీసీ మీద ఆమె సంతకం చేశారు. డివిజన్‌లోని తహసీల్దార్లు నూతన సబ్ కలెక్టర్‌ను గౌరవపూర్వకంగా కలుసుకొని స్వాగతించారు. ఆర్డీవోగా పనిచేసిన శివనారాయణ రెడ్డి భద్రాచలం రెవెన్యూ డివిజన్ స్వరూపం సబ్ కలెక్టర్‌కు వివరించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బందితో సమావేశమయ్యారు. పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, సమయవేళలు పాటించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్‌ను కలిసిన పాత్రికేయులతో కాసేపు ముచ్చటించారు. తమది ఒడిశా రాష్ట్రమని వివరించారు. 2014లో ఐఏఎస్‌కు సెలెక్ట్ అయ్యానని వివరంచారు. త్వరలోనే భద్రాచలం రెవెన్యూ డివిజన్‌లోని అన్ని మండలాల్లోనూ పర్యటించి ఈ ప్రాంతంపై అవగాహన పెంపొందించుకుంటానని వెల్లడించారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ ప్రాంత అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు.

భద్రాద్రి రామున్ని దర్శించుకున్న సబ్ కలెక్టర్

నూతన సబ్‌కలెక్టర్‌గా నియమితులైన పమేలా సత్పతి గురువారం మధ్యాహ్నం భద్రాచలం చేరుకున్న వెంటనే తొలుత శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఈ సందర్భంగా ఆమెకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో ప్రత్యేకపూజలు చేశారు. లక్ష్మీతాయారు అమ్మవారిని, అభయాంజనేయ స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రామాలయ విశిష్టతను ఆలయ ప్రధాన అర్చకుడు పొడిచేటి జగన్నాథాచార్యులు సబ్ కలెక్టర్‌కు వివరించారు. ఆర్డీఓ శివనారాయణ రెడ్డి, భద్రాచలం తహసీల్దార్ పీవీ రామకృష్ణ, ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



రాముని సన్నిధిలో సబ్ కలెక్టర్ పమేలా సత్పతి

నేడు భగీరథ వైస్ చైర్మన్, సీఎం సెక్రటరీ పర్యటన

ఖమ్మం సిటీ, జనవరి 4 : మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఎమ్మెల్యే వీ ప్రశాంత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి స్మితాసబర్వాల్ శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో పర్యటించనున్నారు. ఉదయం 7గంటలకు హైదరాబాద్‌లో హెలీకాప్టర్‌లో బయలుదేరి 7.15గంటలకు మణుగూరుకు చేరుకుంటారు. 8.15గంటల వరకు మణుగూరు గెస్ట్‌హౌస్‌లో బ్రేక్‌ఫాస్ట్‌ను పూర్తిచేసుకుని 8.30గంటలకు రతన్‌గుట్ట వద్ద ఇంటేక్‌వెల్ 40ఎంఎల్‌డీ డబ్ల్యూటీపీని పరిశీలిస్తారు. ఆ తర్వాత రథంగుట్ట పనులపై అధికారులతో సమీక్షిస్తారు. ఆ తర్వాత అక్కడ హెలీకాప్టర్‌లో మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ గురుకులం చేరుకుంటారు. అనంతరం మాదిరిపురం వద్ద 170 ఎంఎల్‌డీ డబ్లూటీపీ పనులను పరిశీలించి గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. భోజన అనంతరం కరీనంగర్ ఎల్ఎండీ కాలనీకి చేరుకుని పనుల పరిశీలన తర్వాత హైదరాబాద్ వెళ్తారు.